"స్వధర్మే నిధనం శ్రేయః"

తైత్తిరీయ స్మార్తబ్రాహ్మణ

నిత్యకర్మాష్టకము

సస్వరాంధ్ర ప్రయోగము

౪-వ ముద్రణము



స్వధర్మ ప్రకాశినీ ప్రచురణ - సంఖ్య ౮.

శ్రీ కనుపర్తి మార్కండేయశర్మ పండితవర్యుచే

గ్రథితము

"స్వధర్మే నిధనం శ్రేయః"

తైత్తిరీయ స్మార్తబ్రాహ్మణ

నిత్యకర్మాష్టకము

సస్వరాంధ్ర ప్రయోగము

౪-వ ముద్రణము

స్వధర్మ ప్రకాశినీ ప్రచురణ - సంఖ్య ౮.

శ్రీ కనుపర్తి మార్కండేయశర్మ పండితవర్యుచే

గ్రథితమై

బోడపాటి సీతారామాంజనేయశర్మచే

ప్రకటితమైనది

2-2-1136/1, న్యూ నల్లకుంట, హైదరాబాదు 44.

కల్యాది ౫౦౭౭, నల, వైశాఖ శు ౧ శుక్రవారము

ది 30-4-1976.

మూల్యము రు. 12-75.

పోస్టేజి అదనము.

8. శ్రీ V. L. పుణ్యేశ్వరరావుగారు, Head Master మేదరమెట్ల,
అద్దంకి తాలూకా.

9. శ్రీ పిలంరాజు లక్ష్మీనారాయణగారు, L.I.C. Dept., ఒంగోలు

10. శ్రీ M. బాలసుబ్రహ్మణ్యంగారు, Govt. Advocate, ఒంగోలు.

11. శ్రీ జంపని వెంకటసుబ్బారావుగారు,
Municipal High School ఒంగోలు.

12. శ్రీ నేలభొట్ల సదాశివశర్మగారు, ఒంగోలు.

13. శ్రీ చిలకపాటి నరసింహారావుగారు, ఒంగోలు.

14. శ్రీ శనగవరపు సూరయ్యశాస్త్రిగారు ఒంగోలు.

15. శ్రీ ఉప్పుగుండూరి కోటేశ్వరరావుగారు, ఒంగోలు.

16. సౌ. భా. బొప్పళపాటి వెంకటరాజ్యలక్ష్మమ్మగారు,
గుడివాడ, కృష్ణా జిల్లా.

విషయానుక్రమణిక

ఛాయాచిత్రములు

ఉపోద్ఘాతము

శరాష్టక ప్రకరణ సూచిక

శ్రీ రస్తు

తైత్తిరీయ స్మార్త బ్రాహ్మణ

నిత్యకర్మాష్టకము

ప్రవేశిక.

మిత్రులందఱు వినుఁడు !!!

కశ్యపాది మహర్షి వంశజులమగు మనము నేఁటికి చాల వఱకు చిత్తైకాగ్రతయు శరీర దార్ఢ్యమును లేనివారమగుటచేత ఇప్పటి యీదురవస్థకు దిగితిమను విషయము మన మెఱుంగ నిది కాదు.

ఈ యధోగతికి కాలకర్మదోషము కారణము. అట్లని పౌరుష మప్రయోజక మనవలనుగాదు. "కృషితో నాస్తి దుర్భిక్ష"మ్మని లేదా? సాధనసంపత్తి నెఱింగి శాస్త్రీయంబగు ప్రయత్నమునఁ జరింతుమేని మన కసాధ్యములేదు.

మన పెద్దలగు ఋషుల కాలమునాఁటి బుద్ధిపాటవమును, శరీర దార్ఢ్యమును మన పురుషకార లోపంబునం జేసి నానాఁటఁ తగ్గివచ్చుచున్నవి. ఈ లోపము వారించుకొనఁ బూనికతో పాటుపడవలయును.

అన్నిటికిని చిత్తైకాగ్రత ముఖ్యము కనుక —

౧. ఆహార విహారముల నియమము

౨. ప్రాణాయామాభ్యాసంబును

3. సంస్కృత భాషాధ్యయనంబును

౪. వేదార్థావగతియును నిర్వర్తింప వలయును.

పిదప తత్పూర్వకంబుగ స్వస్వధర్మానుష్ఠానంబున యథావకాశంబుగ నిత్యము ప్రవర్తించవలయును. అపుడు మనము బాగుపడుదుము.

స్వధర్మానుష్ఠానమనఁగా, స్వస్వవర్ణాశ్రమాచార విహిత నిత్యకర్మాచరణము. ఇందువలన చిత్తమాలిన్యము తొలఁగును. చిత్తము సంస్కరింపఁబడును. వేదాంతోక్తమగు సాధన చతుష్టయము చేకూఱును. అపుడుగాని బ్రహ్మజిజ్ఞాసాధికారము కలుగదు. మన పెద్దలీ సంస్కారములను రలగా నన్నిరి. వానినీ ప్రవేశికాంతమున వివరించితిమి.

క్రొత్త వస్త్రమునకు రంగువేయవలయు నన్నచో దాని పూర్వపు మలిన వర్ణము పోవునట్లు దానిని (తెలుపు) చలవ చేయించుటయు, మనము వేయబోవు రంగు చక్కఁగ నాకర్షించి చిరస్థాయిగా నుండునట్లు చేయుటకయి, కరక్కాయ నీరు లోనగువానిలో నానఁబెట్టుటయు. సంస్కారము (బాగు చేఁత)లగు. అట్లే మన చిత్తమునందు పరబ్రహ్మ సాక్షాత్కారము కలుగఁజేయవలెనన్నచో, చిత్తము నందుండు నిప్పటి వాసనామాలిన్యమును బోనడచుటయు, ఆత్మతత్త్వ విషయకమగు గ్రహణధారణా శక్తులఁ బుట్టించుటయు, సంస్కారములగును. ఇవి ప్రతి సంస్కారమునకును ప్రధానాంగములగు ౧. ప్రాణాయామముల ద్వారా కలిగిన చిత్తైకాగ్రతవలనను ౨. పిదప మంత్రార్థానుభావన ద్వారా కలిగిన చిత్తశక్తి వలనను కలుగును. అట్లగుటంజేసి ప్రాణాయామ పురస్సరంబుగను, మంత్రార్థ పరిజ్ఞాన పురస్సరముగను చిత్తైకాగ్రతతో నాచరించని సంస్కారము ఫలవంతము కానేరదు.

కావున ప్రతి మనుజుఁడును (౧.) స్వదేహసంస్కారమును జేసికొనినచో దాను కృతార్థుఁడగుటయేగాక సత్సంతానమును బడసి, (౨.) స్వగేహ సంస్కర్త యగును. తత్సహాయ సంపన్నుఁడయి (3) స్వదేశ సంస్కారంబున కధికారియగును.

పిపీలికాది మార్గంబున నెక్కుట నిశ్చితము. నిరపాయము విహంగమ మార్గము సాపాయంబు. మన మనోవాక్క్రియల నొక్కటిజేసి యధీతి, బోధా, ఽ చరణ, ప్రచారణంబుల ప్రవర్తింప నెప్పటికి సమర్థుల మగుదుమో అప్పుడే మనము కృతార్థులము.

భూమిక.

శ్లో॥ మంగళాయ మహానస్తు చిదానంద సరస్వతీః ।
వేదపంథా శ్చిరంయేన పున ర్నిష్కంటకీకృతః ॥

శ్లో॥ నాన్యో విముక్తయే పంథా ముక్త్వాఽఽశ్రవిధిం స్వకమ్,
తస్మాత్తదేవ కుర్వీత తుష్టయే పరమాత్మనః ॥
మను: ౮-౮.

శ్లో॥ వేదోదితం స్వకం కర్మ నిత్యం కుర్యా దతంద్రితః ।
తద్ధి కుర్వన్ యథాశక్తి ప్రాప్నోతి పరమాంగతిమ్॥
వ్యాసః.

చరాచరాత్మక మగు నీ ప్రపంచపుఁ గట్టుఁబాటు తలఁపునకుఁ బాలుపడ నాశ్చర్యము చెందుచు దరిలేని చింతవాంబుధిని మునుంగని సచేతనమగు ప్రాణి యుండదు. ఇట్టి ప్రపంచమునకు నిర్మాత యొకఁడు కలఁడో లేఁడో, ఆద్యంతము లుండెనో. లేవో, నిర్మించిన ప్రయోజన మేమో, నిరవధికములుగఁ దోఁచు నీదేశకాలముల స్థితి యెట్టిదో; అసంఖ్యాభేదము లీ ప్రాణికోటుల కేల కలుగవలయునో, వీని పూర్వోత్తర స్థితు లెట్టివో; ఇట్లెన్నెన్నో విధముల దుస్సమాధేయములగు సందేహ పరంపరలకుఁ బాలగునప్పు డేదియుఁ దేల్చుకొనఁ జాలక తుదకు విసివివేసారుట తక్క మనబోంట్ల కెఱుఁగఁదగునది కన్పట్టదు. కాని, మహాయోగ సమాధియం దాయుష్కాలమెల్లఁ గడుపుచు దివ్యజ్ఞానమును దివ్యదృష్టిని, నద్భుతమగు తపశ్శక్తిని గాంచిన మన తొల్లింటిమహర్షు లీ విషయములఁ గరతలామలకముల రీతిని గన్గొని తపోబోధమున ధర్మపారావారములగు వేదముల నెఱింగి వానిని. మఱియు నుపనిషదాది రూపమునఁ బ్రవర్తింపఁ జేసి, తమ విజ్ఞానమును జర్మచక్షుష్కులము నల్పజ్ఞానులము నగు నీమన కొఱకు లోకమున వెలయఁజేసి యున్నారు. ఈ విషయము నిరుక్తమందిట్లు చెప్పఁబడియున్నది:-

"సాక్షాత్కృత ధర్మాణ ఋషయో బభూవుః తేఽవరే
భ్యోఽ సాక్షాత్కృత ధర్మభ్య ఉపదేశేన మంత్రాన్ సం
ప్రాదుః, ఉపదేశాయ గ్లాయంతోఽ వరే బిల్మగ్రహణా
యేమం గ్రంథం సమామ్నాసిషుర్వేదంచ వేదాంగాని చ"
౧౬-౫ ॥

ఇట్టి మహర్షుల దివ్యబోధములందు దోసంగులు కలుగవచ్చునని జ్ఞానముగల మానవుండెవ్వండు నుడువ నేరండు; కావుననే మన యార్యులు ప్రత్యక్షాను మానములతో పాటు ఆగమమును గూడ ముఖ్యప్రమాణముగాఁ గైకొని యున్నారు. అనేక సహస్రవర్షములకుఁ బూర్వమే తదేక చింతతో నిట్టి మహావిషయములఁ గన్గొనినవారు మన తొల్లింటి మహర్షులు తక్క మఱి ప్రపంచమున నెందును నెవ్వరును లేరు. నేఁటి కాలమున నాఁటి మన మహర్షుల దివ్యవాక్కులను ఖండఖండములవారును జదివి తత్త్వము నెఱిఁగికొనుచు గుండియలపైఁ జేతులు వైచికొనుచున్నారు. ఎన్నఁటికిని నెవ్వరికిని నిట్టి మహాసందేహములఁ దీర్ప మన మహర్షుల దివ్యబోధములే చాలినవిగాని వేఱెవ్వియును గావు. కాని నేఁటి కాలమున మనలోనే కొందఱు "పొరుగింటి పుల్లగూర రుచి" యను చందంబున నిట్టి మహర్షి బోధములను గంటనైనఁ గాంచక కంటగించుచు విమతులగుచున్నారు. అరయఁగా నిందులకు ప్రధానకారణము పరంపరగా వచ్చు వేదవిద్యాభ్యాసము (కడుపు కక్కుఱితి మెండగుటచే) అడుగంటుటయుఁ, దపశ్శక్తులు చచ్చుటయు, నాధ్యాత్మికచింత సన్నగిలుటయు, సంస్కృతభాషా పరిచయ మతివిరళమగుటయు సంభవించుటచే నాయామహర్షుల దివ్య బోధములను, మహా మహిమములను నెఱుఁగనేరమియ యని చెప్పనగు, మఱియు :—

శ్లో॥ కేచి దజ్ఞానతో నష్టాః కేచి న్నష్టాః ప్రమాదతః ।
కేచిత్ జ్ఞానావలేపేన కేచి న్నష్టై ర్వినాశితాః ॥

తెలియక చెడువారు కొందఱు; తెలిసి ప్రమాదముచేఁ జెడువారు మఱికొందఱు; తెలియక తెలిసితిమని గర్వించి చెడువారింకఁ గొందఱు; ఇట్లు చెడినవారిచేఁ జెఱుపఁబడువారు మఱియుఁ గొందఱు.

కావున నెంతకాలమునుండియో చెక్కుచెదరక దృఢముగా నిల్చియున్న యార్యాచార ధర్మనిర్మాణములు పట్టుదప్పి కాఁపుదల లేక రూపు చెడి పడిపోవుచున్నవి. సాత్త్విక స్ఫూర్తులొలుకు నార్యసంతానము యొక్క వర్చస్సు మాసిపోవుచున్నది. మహదైశ్వర్య సంపన్నుల యింటఁ బుట్టి కాలకర్మవశమున వైభవమెల్లఁ గోల్పోయి దరిద్రుఁడయిన మానవుఁడు తన తల్లిదండ్రుల నాఁటి వైభవమును జెప్పుకొని పలవించు చందమున, మన మిప్పుడు తొల్లింటి మహర్షుల సిరిగతులఁ జెప్పుకొని చింతిలవలసిన వారమయితిమి. కడుపునకైనను కడగండ్లు మెండైనవి. కొలఁది కాలము క్రిందట దనుకను "మన వేదశాస్త్రము లిట్లు విధించుచున్నవి. కావున సంధ్యావార్చవలయును. యజ్ఞోపవీతము తాల్పవలయును" అని విజ్ఞులు బోధించుచున్న నజ్ఞులు తత్తద్ధర్మములందు గౌరవము గల్గి నమ్మి యాచరణము సేయుచుండెడి వారు. కాని యాకాలము కడచిపోయినది. నేఁటి కాలమునఁ గారణము చెప్పకుండ మతసంబంధమగు విధికిలోఁగుమనిన లోఁగు వారు లేరనియే చెప్పవచ్చును. (యుక్తమే.) ఆవిధులు సద్హేతుకములో కావో యను సందియమున కెడముకలిగియుండునెడ హేతువాదమునకు దిగవలసియే యుండును. కాని మత నిబంధనము లట్టివి కావు. సద్హేతుకములు. మహర్షుల దివ్యబోధనుచే నిబంధింపఁబడినవి. భరతవర్షమునకు సర్వప్రపంచమునకు వన్నెవాసి చేకూర్చినవి. ఇట్టివానియెడఁ బ్రత్యయము బోనాడఁ దగునా? అయ్యో! మన యజ్ఞానము మహనీయములగు మతాచారములయెడ వైమనస్యముఁ గూర్చుచున్నది. పైత్యవికారముఁ జెందినవానికిఁ దామర పూవుపచ్చగఁ బొడకట్టునుకదా! ఇట్టి ధర్మవిప్లవమున మనకు ముఖ్యకర్తవ్యమేమి? సార్వత్రికముగా నల్లుకొనుచున్న యీ యజ్ఞానాంధకారముఁ దొలఁగించు దీపిక యేది? ప్రధానముగా నిది యొక్కటియే కానిపించుచున్నయది. సంస్కృత భాషలో నిగూఢములై పండితులకే వేద్యములైయున్న మన మతాచార గ్రంథములను దేటతెల్లఁగ దేశభాషలోనికిఁ బరివర్తించి, యాయా విషయముల మహనీయత యెల్లజనుల

కనాయాసమున నెఱుక పడునట్లు చేయవలయును. దీనిచేఁ దత్త్వము బోధపడుచుండు కొలఁదిని విశ్వాసము హెచ్చఁగలదు. దీనికి నిదర్శనముగ నిప్పుడిప్పుడు కొందఱాంగ్లేయభాషైక ప్రవీణులగు మనవారాభాషలోనికిఁ బరివర్తింపఁబడిన మన ప్రాచీన గ్రంథార్థముల నెఱిఁగి యార్యమతాభిమానులై స్వమత పునరుద్ధారణమునకై గమకించుచున్నారు. ఈఘనకార్య మొక్కపెట్టున సాధింప మన తరమగునా ? యని మనము సందేహింపఁ బనిలేదు.

శ్లో॥ అనుగంతుం సతాం వర్త్మ కృత్స్నంయది న శక్యతే,
స్వల్ప మప్యనుగంతవ్యం మార్గస్థో నావసీదతి॥

మహనీయుల త్రోవను వెన్నాడుటకు సంపూర్ణముగా శక్యము కాకున్నను వీలైనంతవరకైన ననుసరింపవలెను. త్రోవనున్నవాఁడు పడిపోఁడు.

శ్లో॥ యో య మర్థం ప్రార్థయతే యదర్థం ఘటతేఽపిచ।
అవశ్యం త దవాప్నోతి న చే చ్ఛ్రాంతో నివర్తతే॥

ఏ విషయము నెవఁడు కోరునో, దేనికై యత్నించునో దానిని వాఁడు తప్పక కాఁచఁగలఁడు; కాని విసువుచెంది విడనాడక యత్నిఁచుచునే యుండవలయును.

విశేష విషయము లెట్లున్నను వైదిక ధర్మానుపాలనమునకు నిత్యకర్మాచరణ మత్యంతావశ్యకము. ఈ నిత్యకర్మల స్వరూపాదికమును గూర్చి శక్తికొలఁది వలయు విశేషాంశములఁగూర్చి బ్రాహ్మణ మాత్రులందఱకు నయితముఁ దేటగ విషయబోధము కల్గునట్లు సులువయిన ఆంధ్రప్రయోగము రచియించి దీనిని ముద్రించితిమి. ఇంకను

నీ వైదిక ధర్మమునకు సుస్థితి చేకూర్చుటకై బహుగ్రంథములు మన మాతృభాషలోనికిఁ దీసికొని రావలసియున్నవి. లోకాదరణము లేనిచో నిట్టి ఘనకార్యములు నిర్విఘ్నముగా నెరవేర్చ నెంతవానికిని శక్యముకాదుగదా ?

బృందావనం
కీల్‌పాకు
మదరాసు

శ్రీ. దై. కోటీశ్వరశర్మశాస్త్రి
కనుపర్తి మార్కండేయశర్మ
సనాతనధర్మ పరాయణులు

—: ఉపోద్ఘాత ప్రకరణము :—

౧. గ్రంథనామము

పరాశరమాధవీయాది గ్రంథములయందు నిత్యకర్మలు ఆఱని నిర్వచించి యుండగా నీ గ్రంథమునకు 'నిత్యకర్మాష్టక' మని పేరిడుట యసంగతమని చదువరులకు తోఁచవచ్చునుగాని, యా సంశయము ఈ క్రింది వచనములఁ జూచిన తీరఁగలదు.

శ్లో॥ [1]సన్ధ్యా, [2]స్నానం, [3]జపో, [4]హోమో, [5]దేవతానాంచ పూజనం॥
[6]ఆతిథ్యం, [7]వైశ్వదేవం చ, షట్కర్మాణి దినే దినే॥
(పరాశరస్మృతి, ౧-౩౯)

తా॥ ౧. సంధ్య ౨. స్నానము ౩. జపము ౪ హోమము ౫. దేవతార్చనము, ౬ అతిథ్యము ౭ వైశ్వదేవము అను నీ యాఱును ప్రతి దినమును చేయఁదగినవి అనఁగా నివి నిత్యకర్మలని భావము.

వ్యాఖ్యా. "సన్ధ్యాస్నాన" మిత్యస్మిన్మూలవచనే స్నానాదీ న్యాతిథ్యాన్తాని కర్మాణి నిరూపితాని; నచాత్ర సప్తత్వప్రతిభానాత్ షట్కత్వం విరుద్ధమితి శఙ్కనీయం। సమార్గన్యాయేనోద్దేశ్య గతాయా స్సంఖ్యాయా అవి వక్షితత్వాత్॥ బ్రహ్మయజ్ఞశ్చ.

తా॥ ఈ శ్లోక వ్యాఖ్యయందు — "సన్ధ్యాస్నానం" ఇత్యాది మూల వచనమునందు 'స్నానము మొదలుకొని ఆతిథ్యాన్తము వరకు గలవి నిత్యకర్మలు' అని నిరూపింపఁబడినవి. ఇందు లెక్కకు ఏడు కనఁబడుచుండఁగా ఆఱు అని కణ్ఠోక్తిగా చెప్పుట విరుద్ధమని శంకింపఁజనదు. ఇచట

సమాహ్తార్థ న్యాయంబున నుద్దేశ్యగతంబగు సంఖ్య యవివక్షితంబు కనుక నిత్యకర్మలు ఏడు; మరియు వీనికి తోడు ౭ బ్రహ్మయజ్ఞమును నిత్య కర్మమే.

ప్రాతర్హోమాన న్తర భావీని, బ్రహ్మయజ్ఞాన్తాని మూల వచనానుక్తా న్యాహ్నిక క్రమప్రా ప్తత్వాత్తాన్యుచ్యన్తే॥

తా॥ "ప్రాతర్హోమమునకు తరువాతనగు బ్రహ్మయజ్ఞాన్తంబులగు కర్మలు మూలవచనంబునఁ జెప్పియుండలేదు. అయినను ఆహ్నిక క్రమ ప్రాప్తంబులగుటంబట్టి యవియుంజెప్పెదము" అనియుండుటం బట్టియు నాచారముం బట్టియు ౭- వది బ్రహ్మయజ్ఞముగా గైకొనిన నిత్యకర్మాష్టకము సిద్ధించును.

౨. వేదములు

ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము అని వేదములు నాలుగు.

౧. ఋగ్వేదము :— ౮ అష్టకములు, ౬౪ అధ్యాయములు ౨౦౦౬ వర్గలు; మఱొకవిధమగు విభాగమును గలదు. ౧౦ మండలములు, ౧౦౦౭ సూక్తములును గలవు. దీనికి ఐతరేయ బ్రాహ్మణ మనియు, శాంఖ్యాయన బ్రాహ్మణమనియు రెండు బ్రాహ్మణములు గలవు. ఆశ్వలాయన శాంఖ్యాయన సూత్రము లీ వేదమునకు సంబంధించినవి.

౨. యజుర్వేదము :— ఇది కృష్ణయజుర్వేదమనియు, శుక్ల యజుర్వేదమనియు ద్వివిధము.

(౧) కృష్ణయజుర్వేదమునకే తైత్తిరీయశాఖయనియు నామాంతరము గలదు.

ఈ వేదము, సంహిత, బ్రాహ్మణము, ఆరణ్యకములని మూఁడు విధములుగ విభజింపఁబడియున్నది ఇందులో -

సంహిత	౪౪	ప్రశ్నలు
బ్రాహ్మణము	౨౫	ప్రశ్నలు
ఆరణ్యకము	౧౦	ప్రశ్నలు
మొత్తము	౭౯	ప్రశ్నలు

ఆపస్తంబ, బోధాయన, సత్యాషాఢ, హిరణ్యకేశీయ, భారద్వాజ, వైఖానస కల్పసూత్రము లీ వేదమునకు సంబంధించినవి.

(౨) శుక్లయజుర్వేదము :— ఇందు మాధ్యందినశాఖ యనియు, కణ్వశాఖయనియు రెండు శాఖలు గలవు ఈ మాధ్యందిన శాఖకే వాజసనేయ సంహితయనియు పేరు. ఈ శాఖాద్వయము కొంచెమించు మెంచుగ నంతయు సమానమే. ఈ వేదము ౪౦ అధ్యాయములుగ విభజింపఁబడియున్నది. ఈవేదమునకు శతపథబ్రాహ్మణ మను పేరుగల ఒక బ్రాహ్మణము కలదు. పారస్కర, కాత్యాయనాది కల్ప సూత్రము లీవేదమునకు చేరినవి.

3. సామవేదము :—ఈవేదసంహిత పూర్వార్చికము, ఉత్తరార్చికమని ద్వివిధముగ విభజింపఁబడినది. అందు పూర్వార్చికము ౬ ప్రపాఠకములుగను, ఉత్తరార్చికము ౯ ప్రపాఠకములుగను విభజింపఁబడినది.

ఈ వేదమునకు తాండ్యబ్రాహ్మణ, షడ్వింశ బ్రాహ్మణ. సామవిధాన బ్రాహ్మణ, వంశబ్రాహ్మణ, ఆర్షేయబ్రాహ్మణ, దేవతాధ్యాయ బ్రాహ్మణ, సంహితోపనిషత్ బ్రాహ్మణాద్యష్టవిధ బ్రాహ్మణములు గలవు. గోభిల, లాట్యాయన, ద్రాహ్యాయణాది సూత్రములు దీనికిచేరినవి.

౪. అథర్వవేదము :— ఈ సంహిత ౨౦ కాండములుగను, ప్రతికాండయు కొన్ని అనువాకములుగను, విభజింపఁబడినది. ఇందులకు గోపథ, బ్రాహ్మణ మనుపేరు గల బ్రాహ్మణము కలదు. కౌశిక కల్పసూత్రము ఈ వేదమునకు చేరినది.

షడంగములు.

శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అని వేదాంగములు ఆఱు.

(౧) శిక్ష :- ఇది పాణిన్యాచార్య విరచితము. ప్రతి వేదమునకు వేర్వేరుగ శిక్షాగ్రంథములు గలవు. వాని నామధేయములు, శౌనక శిక్ష, భారద్వాజశిక్ష, మున్నగునవి. వీనిని గురించి ఇంతకంటె పెంచి వ్రాయుటకిది సమయము కాదు.

(౨) వ్యాకరణము :- ఇదియు పాణిన్యాచార్య విరచితమే - ఇది ౮ అధ్యాయములుగను, ఒక్కొక్క అధ్యాయము ౪ సి పాదములుగను విభజింపఁబడియున్నది. ఈ సూత్రములకు పతంజలి మహర్షి భాష్యమును, కాత్యాయనుఁడు వార్తికముల నొనర్చెను. ఈ భాష్యమునకు మహాభాష్య మని పేరు.

(౩) ఛందస్సు :- దీనిని పింగళనాగాచార్యులను వారొనర్చిరి. ఇది ౧౮ విభాగములుగ విభజింపఁబడియున్నది.

(౪) నిరుక్తము :- దీనిని యాస్కుఁడొనర్చెను. ఇది పూర్వషట్కము ఉత్తరషట్కము అను పేర్లుగల ౧౨ అధ్యాయముల పరిమాణముగలది. దీనియందు వేదపదముల నిర్వచనము చక్కఁగ తెలుపఁబడియున్నది. పరిశిష్టముగ ౨ అధ్యాయములుగలవు. ఈ నిరుక్తము వైదిక నిఘంటువునకు భాష్యరూపము ఈ నిరుక్తమునకు దేవరాజయజ్వ మున్నగువారలు వ్యాఖ్యానము లొనర్చిరి.

(౫) జ్యోతిషము :- ఈ వేదాంగజ్యోతిషశాస్త్రములు ప్రతి వేదమునకు వేర్వేరుగ గలవు. లగధుఁడను మహాత్ముఁడు దీని నొనర్చెను. ఇది ౭ ప్రకరణములుగ నున్నది.

(౬) కల్పము :- కృష్ణయజుర్వేదమునకు ఆపస్తంబ, బోధాయన, భారద్వాజ, వైఖానస, సత్యాషాఢ, హిరణ్యకేశీయులు, ప్రత్యేకముగ కల్పసూత్రముల నొనర్చిరి. వీనియందు వేదమంత్రములకు వినియోగము తెలుపఁబడియుండును. ఇట్లె ప్రతి వేదమునకు వేర్వేరుగ కల్పసూత్రములు కలవు.

ప్రతి వేదమునకు సంహిత, బ్రాహ్మణము, ఆరణ్యకము, ఉపనిషత్తు అను భేదములు కలవు. ఇంతియేగాక ఆయా వేదములకు సంబంధించి ప్రత్యేకముగ ప్రయోగమును తెలుపుటకు కల్పసూత్రములును, గృహ్య సూత్రములును, లక్షణము తెలుపుటకు ప్రాతిశాఖ్య శిక్షా గ్రంథములును గలవు. ఒక్కొక్క వేదమునకు సంప్రదాయభేదముచేత గలిగిన భిన్నభిన్న శాఖలును గలవు. వేదములనుగూర్చిన యీవివరణము సామాన్యముగ వ్రాసినది కాని సూక్ష్మదృష్టితో వ్రాసినది మాత్రముకాదు.

౪. అష్టాచత్వారింశత్సంస్కార వివరణమ్.

ద్విజాతులవశ్య మాచరింపఁ దగిన సంస్కారములు ౪౮. వాని నామములను, సంగ్రహముగ వివరణము నిట వ్రాయుచున్నారము :—

సంస్క్రియతే జ్ఞానయోగ్యతా మాపద్యతే పురుషస్య చిత్త మనేనేతి సంస్కారః.

దీనిచేత పురుషుని చిత్తము బ్రహ్మవిషయక జ్ఞానమును పొందుటకు యోగ్యమగు నటుల సంస్కరింపఁబడును. కనుక సంస్కారమనఁబడును. చిత్తశుద్ధియే సంస్కార ఫలము.

గౌతమ సూత్రే :—

౧. గర్భాధానం = గర్భః ఆధీయతే యేన నిషిక్తం వీర్య మమోఘం భవతి తద్గర్భాధానం. (నిషేకః) " నిషేకాద్బైజికం చైనో గార్భికం చాపమృజ్యతే.

దీనిచేత గర్భమున విడువఁబడు వీర్యమమోఘమయి గర్భము ధరింపఁబడును. కాన నిది గర్భాధానమనఁబడును. ఈ సంస్కారమువలన బీజదోషమును గర్భదోషమును శాంతించును.

౨. పుంసవనమ్ = పుమాన్ సూయతే తత్ పుంసవనం, గర్భపాత్ర సంస్కారః.

ఈ కర్మ చేయుటచేత పుత్రుఁడు కలుగును. గనుక పుంసవనమని చెప్పఁబడును. (పుంసువనమనియు పాఠాంతరము.) ఇదియు గర్భపాత్ర సంస్కారము.

3. సీమంతోన్నయనం = సీమంతస్య = కేశరచనా విశేషస్య, ఉన్నయన = ముత్తోలనమ్మాత్రేతి సీమంతోన్నయనం, గర్భసంస్కారభేదః.

సీమంతము సమానముగ నెత్తి యొత్తుచు చేయునొక గర్భసంస్కారము.

४. జాతకర్మ = "గర్భాంబు పానజో దోషః జాతాత్సర్వో ఽ పినశ్యతి."

ఈ జాతకర్మ సంస్కారమువలన గర్భమునందు శిశువుచేయు గర్భజలపాన దోషము నివర్తించును.

౫. నామకరణం = "ఆయుర్వర్చో ఽ భివృద్ధిశ్చసిద్ధి ర్వ్యావహృతే స్తథా, నామకర్మఫలం త్వేతత్ సముద్దిష్టం మనీషిభిః"

ఈ సంస్కారమువలన నాయుర్వృద్ధియుఁ దేజోవృద్ధియు, వ్యవహార సిద్ధియు కలుగునని ఋషులచే నుద్దేశింపఁబడినది.

౬. అన్నప్రాశనం = "అన్నాశనాన్మాతృగర్భమలాశాదపి శుద్ధ్యతి."

ఈ సంస్కారమువలన మాతృగర్భసంబంధమగు మలవస్తు సేవనము వలని దోషముసైతము పోవును.

౭. చౌడః = "బలాయుర్వర్చోవృద్ధిశ్చ చూడా కర్మఫలం స్మృతమ్."

ఈ సంస్కారమువలన బల, ఆయు, స్తేజోవృద్ధులు కలుగును.

౮. ఉపనయనమ్ = "ఉపనీతేః ఫలం త్వేతత్ ద్విజతాసిద్ధి పూర్వికా వేదాధీత్యధికారశ్చసిద్ధిర్ ఋషిభిరీరితా."

ఈ సంస్కారమువలన ప్రథమమున ద్విజత్వసిద్ధియు, పిదప వేదాధ్యయనాధికారము సిద్ధించును.

ఏతాని పితృకర్తృకాని.

ఈ ౮ సంస్కారములును తండ్రి యొనర్పఁదగినవి.

౯. ప్రాజాపత్యం = ప్రజాపతిర్దేవతా ఽస్యకర్మణః ప్రాజాపత్యం.

ప్రజాపతి మనవేదమునకు నొక కాండర్షి కనుక, తదనుగ్రహార్థము ఈ వ్రతము చేయవలయును.

౧౦. సౌమ్యం = సోమో దేవతా అస్య కర్మణః సౌమ్యం.

సోముఁడును మనవేదమునకు నొక కాండర్షి గనుక తదనుగ్రహార్థ మీవ్రతమును చేయవలయును.

౧౧. ఆగ్నేయం = అగ్నిర్దేవతా అస్య కర్మణః ఆగ్నేయం.

అగ్నియు మన వేదమునకు కాండర్షి కనుక తదనుగ్రహార్థమీ వ్రతమును సలుప వలయును.

౧౨. వైశ్వదేవం = విశ్వే దేవా దేవతా అస్యవైశ్వదేవం.

విశ్వేదేవులును మన వేదమునకు కాండర్షులుగాన వారి యనుగ్రహా సంపాదనార్థము ఈ వ్రతము సలుపవలయును.

ఇతి చత్వారి వేదవ్రతాని ఆచార్యకర్తృకాని.

పైనాలుగు వేదవ్రతములును వటువునుద్దేశించి ఆచార్యుఁడు చేయఁదగినవి.

౧౩. సమావర్తనం = గురుకులాత్సమావర్తనం యస్మిన్కర్మణి తత్ సమావర్తనం.

దీనిపేరు స్నాతకమని వ్యవహారములోనున్నది. ఆచార్యునిగృహము నుండి వెడలి గృహస్థాశ్రమము స్వీకరించు నిమిత్తము ఇంటికివచ్చు నప్పుడు దీని నొనర్పవలయును.

౧౪. సహధర్మచారిణీ సంయోగః = దేవపిత్రర్ణాపగమం వివాహస్య ఫలం స్మృతమ్.

అనగా వివాహము దీనివలన దేవ పితృ ఋణములఁ దీర్చుటకు సమర్థుఁడగును. ఆఋణములు తీర్చుటయే వివాహమునకు ఫలము.

పంచానాం యజ్ఞానాం మనుష్ఠానం :—

౧౫. దేవ యజ్ఞః = యజ్యత ఇతి యజ్ఞః దేవేభ్యో యజ్ఞః దేవయజ్ఞః "యదగ్నౌ జుహోత్యపి సమిధం తద్దేవ యజ్ఞస్సం తిష్ఠతే" ఇతి శ్రుతిః.

దీనిని చేయుటవలన దేవతలు తృప్తినంది మనలకు వర్షాదికములొసంగుచు చిత్తశుద్ధిని కలుగఁ జేయుదురు. అగ్నియందు హవిస్సును గాని సమిత్తులనుగాని హోమముచేయుట దేవయజ్ఞము.

౧౬. పితృయజ్ఞః = యజ్యత ఇతియజ్ఞః, పితృభ్యో యజ్ఞః పితృ యజ్ఞః, య త్పితృభ్య స్స్వధాకారోత్యప్యప స్తత్పితృయజ్ఞస్సంతిష్ఠతే ఇతిశ్రుతిః, ఏతేన ప్రత్యహం పితృప్రీత్యర్థం ద్విజాయ ప్రదీయమాన మన్నదాన మప్యవగమ్యతే.

పితృప్రీతి నిమిత్తము స్వధాకార యుతమగు పిండ ప్రదానము. పిండప్రదానము సంభవింపకున్నను జలమాత్రమేని స్వధాకార యుతముగ

నిచ్చుటయు (పితృతర్పణము) ద్విజులకు భోజన మిచ్చుటయు పితృయజ్ఞ మనఁబడును. దీనికి నిత్యశ్రాద్ధమనియు నామధేయాంతరము.

౧౭. భూతయజ్ఞః= "యద్భూతేభ్యో బలిగం హరతి తద్భూత యజ్ఞ స్సంతిష్ఠతే" ఇతి శ్రుతిః.

వైశ్వదేవానుష్ఠానమునకు తరువాత బహిర్దేశమున భూతతృప్తికొఱకు బలినిచ్చుట భూతయజ్ఞమనఁబడును.

౧౮. మనుష్యయజ్ఞః= మనుష్యేభ్యోయజ్ఞః మనుష్యయజ్ఞః "యద్బ్రాహ్మణేభ్యో ఽన్నం దదాతి తన్మనుష్యయజ్ఞః సంతిష్ఠతే" ఇతి శ్రుతిః.

శక్తికొలఁది నతిథులకు బ్రాహ్మణులకు నన్నమిచ్చుట మనుష్య యజ్ఞమనఁబడును.

౧౯. బ్రహ్మయజ్ఞః= "యత్స్వాధ్యాయ మధీయీతైకామ ప్యృచంయజు స్సామవా తద్బ్రహ్మయజ్ఞ స్సంతిష్ఠతే" ఇతి శ్రుతిః.

ఒక ఋక్కుగాని యజుస్సుగాని సామముగాని శక్తికొలఁది నిత్యమభ్యసించుట బ్రహ్మయజ్ఞమనంబడును. కొంచె మించు మించుగ ఈ పంచయజ్ఞములు వైశ్వదేవాంతర్గతములు. అచట పంచసూనా నివృత్తియే వీనికి ఫలముగా చెప్పఁబడియున్నది.

అథపాకయజ్ఞ సంస్థాః

పాకేసంస్థా యేషాం తే పాకసంస్థాః
పాకప్రధానా ఇత్యర్థః

౨౦. అష్టకా = అశ్నంతి పితరోఽస్యాంతిథౌ అష్టకా. "అష్టకాతు సమాఖ్యాతా సప్తమ్యాది దినత్రయమ్."

ఈ దినమునందు పితరులు భుజింతురుగాన అష్టకయని పేరు దీనిని మాఘ బహుళసప్తమి మొదలు 3 దినములయందు క్రమముగా నొనర్చెదరు.

౨౧. పార్వణః = పర్వణి భవః పార్వణః స్థాలీపాకః.

పర్వమునందు చేయుటచేత దీని కీ పేరు కలిగెను. ప్రతి పాడ్యమి యందును దీనిని గృహస్థు లొనర్పవలయును.

౨౨. శ్రాద్ధం = శ్రద్ధయా దీయత ఇతి శ్రాద్ధం మాసిశ్రాద్ధ మితి యావత్.

శ్రద్ధచేత నీయఁబడును గనుక శ్రాద్ధమని పేరు. ఈ మాసి శ్రాద్ధము కృష్ణపక్షమునందు పితృప్రీతికొఱకు చేయఁబడును.

౨౩. శ్రావణీ = శ్రవణా నక్షత్రేణ యుక్తా పౌర్ణమాసీ శ్రావణీ, తత్రక్రియమాణా సర్పబలిః తత్పదేనోచ్యతే.

శ్రావణ పూర్ణిమయందు చేయు సర్పబలిని శ్రావణి యందురు.

౨౪. ఆగ్రహాయణీ = ఆగ్రహాయణేన మృగశీర్షా నక్షత్రేణ యుక్తా పౌర్ణమాసీ ఆగ్రహాయణీ, తత్రక్రియమాణః సర్పబల్యుత్సర్గః తచ్ఛబ్దే నోచ్యతే.

మృగశిరా నక్షత్రయుతమగు పౌర్ణమాసి వచ్చు దినమునకు "ఆగ్రహాయణి" యని పేరు. నాడు చేయు సర్పబల్యుత్సర్గమునకు "ఆగ్రహాయణి" యని పేరు.

౨౫. చైత్రీ = చిత్రానక్షత్రేణ యుక్తా పౌర్ణమాసీ చైత్రీ; ఏత చ్ఛూలగవ ఇత్యాశ్వలాయినాం, ఆపస్తంబీయైస్తు ఈశానబలి రిత్యభిధీయతే.

చిత్రానక్షత్రముతో కూడిన పౌర్ణమాసియందు అనఁగా చైత్రపూర్ణిమ యందు చేయు 'ఈశానబలి' యను కర్మ చైత్రి యగును. దీనిని చేయు

యాజమానుని గోవులు మొదలగునవి వృద్ధినందునని ఆశ్వలాయనుఁడ నెను. దీనినే శూలగవమందురు.

౧౬. ఆశ్వయుజీ = ఆశ్వయుజానక్షత్రేణ యుక్తా పౌర్ణమాసీ ఆశ్వయుజీ.

ఈ ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమయందు చేయుకర్మకు "ఆశ్వయుజీ" యని పేరు. దీనినే హేమంత ప్రత్యవరోహణ మనియెదరు.

ఇతి సప్తపాకయజ్ఞ సంస్థాః.

ఈ యేడును పాకయజ్ఞ సంస్థలు.

ఔపాసన హోమో, వైశ్వదేవం, పార్వణ, మష్టకా, మాసిశ్రాద్ధం, సర్పబలి, ఈశానబలిః ఏతే సప్తపాకయజ్ఞ సంస్థాః ఇతి సుదర్శనః

అథ హవిర్యజ్ఞ సంస్థాః

౧౭. అగ్న్యాధేయం = అగ్నిరాధేయో యేనతత్ అగ్న్యాధేయం.

అగ్నిహోత్రుఁడు దీనిచేత గ్రహింపఁబడును గాన అగ్న్యాధేయ మని పేరు.

౧౮. అగ్నిహోత్రం = అగ్నయే హూయతే అత్రేతి అగ్నిహోత్రం.

ఇందు అగ్నికొఱకు హోమము చేయుదురుగాన అగ్నిహోత్రమని పేరు.

౧౯. దర్శపూర్ణమాసౌ = శుక్లకృష్ణపక్ష ప్రతిపదోః క్రియమాణౌ ఇష్టిభేదౌ దర్శపూర్ణమాస శబ్దేన, వ్యవహ్రియతే.

అహితాగ్నియగువాఁడు శుక్ల కృష్ణపక్ష ప్రతిపత్తులయందు చేయ వలసిన ఇష్టిభేదములను దర్శపూర్ణమాసము లందురు. ఇవి చేయఁజేని హవిర్యజ్ఞములు చేయుట కధికారి కాఁడు.

30. చాతుర్మాస్యాని = వైశ్వదేవ, వరుణప్రఘాస, సాకమేధ, సునాసీరీయ సంజ్ఞాని చత్వారి వ్రతాని.

౧. వైశ్వదేవము, ౨. వరుణ ప్రఘాసము 3. సాకమేధము. ౪. సునాసీరీయమునను నాలుగు వ్రతములు చాతుర్మాస్యములు.

3౧. ఆగ్రయణేష్టిః = అగ్నేః అయనం భోజనం సస్యాదేర్యేన కర్మణా ఆగ్రయణం; నవాన్నాగమనాది నిమిత్తేసాగ్నిక కర్తవ్యే యజ్ఞభేదే, ఆగ్రయణం.

దేనిచేత అగ్నిహోత్రునకు సస్యాదికము భోజనార్థముగా నియ్యఁబడునో ఆ కర్మకు ఆగ్రయణమని పేరు. నవీన ధాన్యాదికము వచ్చినపుడు అగ్నిప్రీత్యర్థము మొట్టమొదట నీయిష్టి యొనర్చియే, పిదప మన మాధాన్యము నుపయోగపఱుచుకొన వలయును.

3౨. నిరూఢ పశుబంధః = నితరాం రూఢః పశుబంధః నిరూఢ పశుబంధః సోఽయం నిరూఢపశుః షట్సు షట్సు మాసేషు కర్తవ్య స్సంవత్సరే సంవత్సరేవా.

దీనియందు పశుబంధము తప్పక చేయుదురు కావున నిరూఢ పశుబంధమని పేరు. ఇది ఆఱుమాసముల కొకసారిగాని, సంవత్సరమున కొకతూరిగాని, యొనర్చవలయును.

33. సౌత్రామణీ = సుత్రామా దేవతా అస్యేతి సౌత్రామణీ.

దీనికి ఇంద్రుఁడధిదేవత కావున సౌత్రామణి యని పేరు.

ఇతి స_ప్తహవి స్సంస్థాః

ఈ ఏడును హవిస్సంస్థలు.

(అగ్నిహోత్రం, దర్శపూర్ణమాసౌ, ఆగ్రయణం, చాతుర్మాస్యాని నిరూఢ పశుబన్ధ, సౌత్రామణి., పితృయజ్ఞాదయో దర్వీహోమా, స్సప్త హవిస్సంస్థా ఇతి సుదర్శనః)

అథ స_ప్తసోమయజ్ఞ సంస్థాః.

3౪. అగ్నిష్టోమః = అగ్నేః స్తుతిసాధనం ఋక్సము దాయో అవసానే ౽ త్ర అగ్నిష్టోమః

అగ్నిని స్తుతించు ఋక్సముదాయ మంత్యమున నుండుటచేత నీ సంస్కారమునకు అగ్నిష్టోమమని పేరు.

3౫. అత్యగ్నిష్టోమః = అతిక్రాన్తో అగ్నిష్టోమః అత్యగ్నిష్టోమః అధికఫల ప్రదత్వాత్.

అగ్నిష్టోమమునకంటె నెక్కుడు ఫలమిచ్చునదికనుక అత్యగ్నిష్టోమ మని పేరు.

3౬. ఉక్థ్యః = ఉక్థసాధ్యత్వాత్ ఉక్థ్యః. ఉక్థానినామ అప్రగీత మంత్ర సాధ్యాని స్తోత్రాణి.

అప్రగీతమంత్ర సాధ్యము లగు స్తోత్రములచేత నీ సంస్కారము చేయఁబడును. కాన ఉక్థ్యమని పేరు.

3౭. షోడశీ = "స యజ్ఞానాగ్ం షోడశ ధేన్ద్రియం వీర్య మాత్మాన మభి సమక్షిద త్తత్షోడ శ్యభవన్నవై షోడశీనామ యజ్ఞో ౽ స్తి" ఇతి శ్రుతేః.

ప్రజాపతి సర్వయజ్ఞ సంబంధమును తేజోవంతమునగు భాగమును ౧౬ భేదములుగల దానిగ నొనర్చి శాస్త్రుండాయెను. అదియేషోడశియను యజ్ఞమాయెను. అషోడశీ యజ్ఞము సోమయాగాన్తర్గతమే కానివేఱుగాదు.

౩౮. వాజపేయః = వాజమన్నంఘృతం వా పేయ మత్ర వాజపేయః.

ఈ కర్మయందు అన్నమో లేక ఘృతమో స్వీకరించ దగినది. గనుక వాజపేయమని పేరు.

౩౯. అతిరాత్రః = అతిశయితా రాత్రిః అతిరాత్రః యాగభేదః.

ఈ సంస్కారము ఒకరాత్రికంటె నెక్కువకాలమునందు చేయ వలసినది గనుక అతిరాత్రమని పేరు.

౪౦. అప్తోర్యామః = అప్త్యర్థో యామః యజ్ఞః అప్తోర్యామః "యదాప్నోత్, తదప్తోర్యామ స్యాప్తోర్యా మత్వం" ఇతి శ్రుతిః.

ఈ యజ్ఞమొనర్చుటవలన దేవతలు పశ్వాదికమును పొందిరి కావున దీనికి అప్తోర్యామమని పేరు కలిగెను.

ఇతి సప్తసోమయజ్ఞసంస్థాః

ఈ యేడును సోమయజ్ఞ సంస్థలు.

ఇత్యేతే చత్వారింశత్ సంస్కారాః

పైవేఉదహరించిన ౪౦ యీ సంస్కారములు.

అథాష్టావాత్మగుణాః

౪౧. దయా = ఆపన్నస్య ద్వేషురపి రక్షణం దయా.

శత్రువునైనను ఆపత్తునందు రక్షించుట దయయనఁబడును. అనఁగా సర్వభూతములయందును దయ.

౪౨. క్షాంతిః = బాహ్యే అభ్యన్తరే వా పరేణ దుఃఖే ఉత్పాదితేఽపి కోపాభావః.

ఇతరుఁడు తనకు దుఃఖము కలుగఁజేయఁగా మనము నందు గాని బయటగాని కోపములేకుండుట క్షాంతి యనఁబడును. అనగా ఓరిమి.

౪౩. అనసూయా = గుణినాం గుణానావిష్కరణం అసూయా, తద్భిన్నా అనసూయా.

గుణవంతుల గుణాదుల వెల్లడి చేయకపోవుట అసూయ యనఁబడు. అదిలేమి అనసూయ.

౪౪. శౌచం = నిందిత సంసర్గ అభక్ష్యాది పరిహార పూర్వకం స్వధర్మ వ్యవస్థాపనం శౌచం. "శౌచం సంకర వర్జనమ్" ఇతి స్మృతిః.

పతితులపొత్తును, అభోజ్యపదార్థములను పరిహారముచేయుచు స్వధర్మమును స్థాపించుట శౌచము- (స్వధర్మమున ప్రవర్తించుట.)

౪౫. అనాయాసః = శరీరపీడావహ క్షుద్రకర్మాచరణ మాయాసః, తద్భిన్నో అనాయాసః.

శరీరమున కాయాసకరములగు క్షుద్రకర్మల నొనర్చుట యాయాసము; తద్భిన్నము అనాయాసము.

౪౬. మాంగల్యాం = అప్రశస్తకర్మ వర్జనపూర్వకం ప్రశస్తకర్మాచరణం మంగలం. తద్భావః మాంగల్యాం.

నింద్యములగు పనులను వదలి ప్రశస్తములగు పనులనొనర్చుట మంగళము. దానిభావము మాంగల్యము.

౪౭. అకార్పణ్యాం = అదైన్యపూర్వకం సత్పాత్రే భక్త్యా శక్త్యాచ ప్రత్యహం దాన మకార్పణ్యాం.

లోభిత్వములేక సత్పాత్రునకు శక్తికొలది భక్తితో ననుదినమిచ్చుట అకార్పణ్యము.

౪౮. అస్పృహా=పరకీయ వస్తు న్యభిలాషః స్పృహా, తద్భిన్నా అస్పృహా.

ఇతరుల వస్తువుల నపేక్షించుట స్పృహ. ఇందులకు భిన్నము అస్పృహ యనఁబడును.

ఇత్యష్టా వాత్మగుణాః.

ఈ యెనిమిది ఆత్మగుణములు. ఈ గుణాష్టక మభ్యసించువాని తప్పక చిత్తశుద్ధి కలుగును.

యస్యైతే చత్వారింశత్సంస్కారా అష్టా వాత్మ గుణాశ్చ స బ్రహ్మణ స్సాయుజ్యం సాలోక్యంచ గచ్ఛతి.

ఎవ్వఁడీ నలువది సంస్కారములఁజెంది ఎనిమిది ఆత్మగుణములను కలిగి యుండునో వాఁడు బ్రహ్మలోకమునుపొంది బ్రహ్మసాయుజ్యము నందును.

యస్య ఖలు సంస్కారాణా మేకదేశోఽపి అథాష్టా వాత్మగుణా యది స బ్రహ్మణ స్సాయుజ్యం సలోకతాం చ గచ్ఛతి.

(అట్లు కాకున్నను) ఈ నలువది సంస్కారములలో గొన్నిటిని బొందియున్నను ఆత్మగుణాష్టకము కలిగి యుండెనేని వాడు బ్రహ్మలోకము నొందును. బ్రహ్మసాయుజ్యము నొందును.

గౌతమధర్మసూత్రే ౮, ౧౪ - ౨౪.

ఇది గౌతమ వచనము.

"సచ సంస్కారః శ్రవణాదౌ సతి జ్ఞానే ఉపకరోతి,"

ఈ సంస్కారము వేదాంత విషయక శ్రవణమననాదికము కలిగి నప్పుడు జ్ఞానవిషయమున ననుజానుపకారమొనర్చును.

(ఇతి వివరణోపన్యాసే)

అని వివరణోపన్యాసము.

బ్రహ్మవిద్యాదీపికాయాం ౨౦ పత్రే ౧౮౯౧ సం॥ ముద్రణము.

బ్రహ్మవిద్యాదీపిక ౨౦ వ పుటచూడుడు.

సంస్కారాణాం స్థూలవిభాగః.

సంస్కారములు బ్రాహ్మములు దైవములు అని ద్వివిధములు.

౧. బ్రహ్మసంస్కారాః.

బ్రహ్మసంస్కారములు నో

తత్ర :-		దానిలో
పితృకర్తృకాః	౮	పితృకర్తృకములు ౮. ఇవి గర్భాధా నాది ఉపనయనాంతములగు సంస్కారములు.
ఆచార్య కర్తృకాః	४	ఆచార్యకర్తృకములు ४. ప్రాజాపత్యాది సంస్కారములు.
స్వకర్తృకాః	౭	స్వకర్తృకములు ౭. స్నానాది బ్రహ్మయజ్ఞాంతములగుసంస్కారములు,

౯

దైవసంస్కారాః	౨౧	దైవసంస్కారములు ౨౧. అష్టకాది అప్తోర్యామ పర్యన్తము ఏకవింశతి సంస్కారములు
సర్వేఽపి స్వకర్తృకాః		అన్నియూ స్వకర్తృకములే.
ఆత్మగుణా (స్సంస్కారాః)	౮.	దయాది (సంస్కారములు) ఆత్మగుణములు ౮.

ఆహత్య అష్టాచత్వారింశత్సంస్కారాః ४౮

వెరసి ४౮ సంస్కారములు.

४౮ సంస్కారముల వివరము సమాప్తము.

౮. ప్రోక్షణాది శబ్ద విచారము.

“ఉక్ష సేచనే” అను ధాతువునకు ప్ర, అవ, అభి, అను ఉపసర్గల సంయోగముచేత ప్రోక్షణ, అవోక్షణ, అభ్యుక్షణ, శబ్దము లుత్పన్నము లయినవి. ఈ మూఁడును ల్యుడంతములు. వీని యర్థమును గురించి వాచస్పత్యమను నిఘంటురాజమునందు స్మృతివచనమని

“ఉత్తానేనతు హస్తేన ప్రోక్షణం పరికీర్తితం
న్యంచతాఽవోక్షణం ప్రోక్తం తిరశ్చా
భ్యుక్షణం స్మృతమ్.” అని చెప్పఁబడి యున్నది.

తద్వివరణము

౧. ప్రోక్షణమ్ :- అనఁగా ఉత్తానమగు (ఉత్తానమనఁగా వెల్లకిలఁగానుండు) హస్తముచేత చల్లుకొనుట ప్రోక్షణము. ఇందువలన శిరస్సు మొదలగు తావులందు మార్జనము చేసికొనుట ప్రోక్షణమగును.

౨. అవోక్షణమ్ :- అనఁగా అధోముఖమగు హస్తముచేత నీళ్ళు చిలకరించుట – దీనినే వైశ్వదేవమునందు స్థలశుద్ధిచేయుటకు నొనర్చెదరు.

3. అభ్యుక్షణమ్ :- ఇది తిర్యక్కుగానుండు హస్తముచేత అనఁగా సంపుటీకృతముగనుండు హస్తముతో అడ్డముగా చల్లుటయగును. ఈ ప్రోక్షణాది పదములకు ఇటుల విశేషార్థములను తెలిపితిమి. ఇవుడు ప్రోక్షణమనిన శిరస్సు మొదలగు వానియందు మార్జనము చేసికొనుటయని యవశ్యము చెప్పవలయును. అయినను ప్రోక్షణపదము సామాన్యముగా సేచనార్థమునందే ప్రయోగింపఁబడుచున్నది.

౯. స్వరవివరణము

ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము, దీర్ఘస్వరితము అని స్వరములు నాలుగు విధములు. వీనికి ఈ గ్రంథమునందు చేసిన గుర్తుల వివరణము :—

౧. ఉదాత్తము :— ఏమియు గుర్తువేయని దానికి ఉదాత్తమని పేరు.
౨. అనుదాత్తము :— అక్షరములకు క్రింద అడ్డముగ వేసిన గీత.
3. స్వరితము :— అక్షరముల పైభాగమున నిలువుగావేసిన గీత
౪. దీర్ఘస్వరితము :— అక్షరముల పైభాగమున నిలువుగవేసిన రెండు జంటగీతలు.

ఈ నాలుగింటికి ఉదాహరణము :—

తత్సవితు ర్వరేణ్యం ।

ఇందు త, తు, ర్వ, ణ్యం, ఇవి ఉదాత్తస్వరము గలవి,

వి — ఇది అనుదాత్త స్వరముగలది.

త్స — ఇది స్వరిత స్వరముగలది.

రే — ఇది దీర్ఘస్వరితముగలది.

స్వరమిట్టుల పలుకవలయునను విషయము వ్రాసి చూపుట దుస్సాధ్యముగాన, ఒకతూరి గురుముఖముగ గ్రహించి చదువుట మంచిది.

ఈ గ్రన్థమునందు అజ్ఞానవశమున సంభవించిన దోషములను పాఠకులు తెలిపిన యెడల తరువాత ముద్రణమున సంస్కరించుకొనియెదము.

శ్లో॥ గచ్ఛతస్స్ఖలనం క్వాపి భవత్యేవ ప్రమాదతః।
హసన్తి దుర్జనా స్తత్ర సమాదధతి సజ్జనాః॥

ఇట్లు సనాతన ధర్మపరాయణులు,

బృందావనం
కీల్పాకు
మదరాసు

శ్రీ. దై. కోటీశ్వర శర్మశాస్త్రి
క. మార్కండేయశర్మ
శ్రీ చిదానంద సరస్వతీ ప్రశిష్య శిష్యులు.

౬. ఆచమనములు

ఆచమనములు 3 కావనియు, శ్రుత్యాచమనము, శ్రౌతాచమనము, స్మృత్యాచమనము, పురాణాచమనము, అని నాలుగు విధములనియు కొందఱి మతము, అందు అరణ్యాక శ్రుత్యుక్తమైనది శ్రుతాచమన మనియు, "దేవ్యాః పాదైః" అను శ్లోకోక్తము శ్రౌతాచమన మనియు, వారి యభిప్రాయము. వానిలో శ్రౌతాచమనము శ్రౌతకర్మలయందును, శ్రుత్యాచమనము ఉపాకర్మోత్సర్జనాదిక మందును, వేదపారాయణము నందును అని వినియోగ తారతమ్యమగును. ఆపస్తంబ సూత్రోక్తస్మృత్యాచమన ప్రకరణమునందు స్పర్శనమునందు అంగులినిర్దేశము చెప్పియుండ లేదు. కనుక అంగులినియమములేక స్పృశింపవచ్చునని కొందఱి యాశయము.

ఆచమన సామాన్యనియమములు

శ్లో॥ నాచామే దాసనస్థాంఘ్రిః నబద్ధాసన ఏవవా ।
న ప్రసారిత పాదో వా బహిర్జాను కరోఽపి వా॥

తా॥ ఆచమించునపుడు పీటపైనే కూర్చుండి పాదములు నేలమీఁద నుంచుకొనవలయును. పద్మాసనములు మొదలగు నాసనములుపట్టి యాచ మింపరాదు. కాళ్ళు చాచుకొని గాని, మోకాలికి వెలుపల చేతులుంచిగాని యాచమింపరాదు.

శ్లో॥ పవిత్రకర ఆచామేత్ శుచిః కర్మార్థ మాదరాత్ ।
సపవిత్రౌ సదర్భౌ వా కరౌ కుర్వీత నాన్యథా ॥

తా॥ "పవిత్రం వైహిరణ్యం" అని కలదు. కనుక బంగారుంగరము గాని, దర్భలుగాని వ్రేళ్ళకుంచుకొని శుచియై, కర్మార్థమాచమించునది. అట్లుగాక ఆచమింపరాదు.

"సన్ధ్యాయాం కర్మకాలేచ స్మృతే రాచమనం భవేత్॥"

తా॥ సంధ్యారంభమున పురాణాచమనను చేసి, వెంటనే స్మృత్యాచమనను చేయవలయును. మధ్యయందు చేయు ప్రతి ఆచమనను స్మృత్యాచమనమే చేయవలయును. మరికొన్ని నియమము లందందు చెప్పఁబడును.

ఆచమనభేదములు

సకల కర్మలయందును మనము చేయవలసిన ఆచమనములు ౧. శ్రౌతాచమనము ౨. స్మృత్యాచమనము ౩. పురాణాచమనము అని మూఁడు విధములు. అందు:—

౧. శ్రౌతాచమన లక్షణము

శ్లో॥ దేవ్యాః పాదైః త్రిభిః పీత్వా అబ్లిఙ్గైర్నవభిః స్పృశేత్।
సప్తవ్యాహృతి సంయుక్తా గాయత్రీ త్రిపదా శిరః॥

* (దేవ్యాః పాదైః త్రిభిః పీత్వా :—)

౧. ఓం తత్సవితు ర్వరేణ్యగ్గ్ స్వాహా॥

౨. భర్గో దేవస్య ధీమహి స్వాహా॥

౩. ధియో యోనః ప్రచోదయా త్స్వాహా॥

ఈ మూఁడు మన్త్రములచేతను మున్మాఱు ఆచమింపవలయును. అనఁగా జలప్రాశనము చేయవలయును.

---

* ఈ ౨౪-కిని కేశవాదులగు ౨౪-కి వలెనే యని తెలియునది ముందు చెప్పఁబోవు పురాణాచమన వివరమును చూడుఁడు.

(అబ్లిఙ్గైరష్టాభిః స్పృశేత్.)

౪. ఆపోహిష్ఠా మయోభువః
౫. తాన ఊర్జే దధాతన,

ఈ మన్త్రములు చెప్పి శిరములు కడిగికొని,

౬. మహేరణాయ చక్షసే
౭. యోవ శ్శివతమో రసః,

అని అంగుష్ఠముతో నీటితో పెదవులను తుడిచికొని,

౮. తస్య భాజయతేహ నః
౯. ఉశతీ రివ మాతరః,

అని రెండుమాఱులు దర్భలతో శిరమున నీళ్ళు చల్లుకొని.

౧౦. తస్మా అరఙ్గమామ వః,
అని కుడిచేత నెడమచేతిని ప్రోక్షించుకొని,

౧౧. యస్య క్షయాయ జిన్వథ,
అని పాదములమీఁద ప్రోక్షించుకొని,

౧౨. ఆపోజనయథా చ నః
అని శిరమున ప్రోక్షించుకొనవలయును.

(సప్తవ్యాహృతి సంయుక్తా గాయత్రీ త్రిపదా శిరః)

౧౩. ఓం భూః,
అని సర్వాంగులీమూలముతో గడ్డమును స్పృశించి,

౧౪. ఓం భువః
౧౫. ఓగ్ం సువః

అని అంగుష్ఠతర్జనీలతో ముక్కుపుటముల స్పృశించి

౧౭. ఓం మహః } అని అంగుష్ఠానామికలతో
౧౭. ఓం జనః } కండ్లను దాఁకి

౧౮. ఓం తపః } అని అంగుష్ఠానామికలతో
౧౯. ఓగ్ం సత్యం } కర్ణములను దాఁకి,

౨౦. ఓం తత్సవితు ర్వరేణ్యం

అని అంగుష్ఠ కనిష్ఠి కలతో నాభినిదాఁకి.

౨౧. భర్గో దేవస్య ధీమహి

అని కరతలమున నెదనుదాఁకి.

౨౨. ధియో యో నః ప్రచోదయాత్

అని కరాగ్రమున శిరసునుదాఁకి.

౨౩. ఓ మాపో జ్యోతీ రసో౽ మృతం

అని ముకుళహస్తముతో కుడిబాహువును

౨౪. బ్రహ్మ భూ ర్భువ స్సువ రోమ్॥

అని యెడమబాహువును స్పృశించవలయు.

---

* తీర్థముల వివరము ఇచట ముద్రింపఁబడియున్న పటమును చూచిన తెలియగలదు.

ఇది శ్రౌతాచమనము. దీనినే శ్రుత్యాచమనమనియు నందురు. దీని వినియోగము గాయత్రీ మన్త్రజపమునకు పూర్వమందును పరమందును గలదు. ఈ యాచమనము మఱియొక విధముగ ఆరణ్యక శ్రుతియందు చెప్పఁబడియున్నది. ఆ ప్రకారము బ్రహ్మయజ్ఞ సంకల్పానన్తరమున చేయవలయును.

తీర్థవివరణ హస్తము



శ్లో॥ ఆచామే న్మామసమగ్నంచ గోకర్ణచులుక స్థితమ్।
సంహతాంగులినా తోయం గృహీత్వా పాణినాద్విజః॥ 3

తా॥ వ్రేళులన్నియుఁగూర్చి చేతితో నుదకముగొని మినపగింజ మునుఁగునంతటి జలము నాచమించునది.

శ్లో॥ ముక్తాంగుష్ఠ కనిష్ఠాభ్యాం త్రిః పిబే ద్బ్రాహ్మతీర్థతః।
తతః ప్రక్షాళ్య హస్తౌచ సమ్యగోష్ఠౌనిమార్జ్యేథ॥ ౪

తా॥ అంగుష్ఠమును చిటికినవ్రేలు ఈ రెంటిని వదలి బ్రహ్మతీర్థము చేత స్వాహా, స్వాహా, స్వాహా, అని మువ్మారు ఆచమింపవలయును. హస్తములు గడిగికొని వ్రేళ్ళను మడిచి, పెదవులను మువ్మారు తుడిచికొని,

శ్లో॥ సంహతాంగులిభి ర్మాలైః త్రిః ప్రమృజ్యా త్తతో ముఖమ్।
ప్రక్షాళ్యహస్తౌ చాభ్యుక్ష్య పాదశీర్షౌ తథైవచ॥ ౫

తా॥ సంహతాంగుళి మూలములతో మొగము మువ్మాఱు తుడిచికొని, హస్తముల గడిగికొని, పాదములను, శిరమునను జలమున ప్రోక్షణము చేసికొని,

శ్లో॥ మధ్యమాంగులి పృష్ఠైశ్చ త్రిఃస్పృశేత్ ఘ్రాణమూలకమ్
హస్తౌ ప్రక్షాళ్య సంస్పృష్ట్వా ఘ్రాణాది ద్వయశః పృథక్॥ ౬

తా॥ మధ్యమాంగుళి పృష్ఠములతో ఘ్రాణమూలమును మువ్మాఱు తాఁకి, హస్తప్రక్షాళనముచేసికొని, ముక్కు మొదలగువానిని ఈ క్రింది తీరున స్పృశించవలయును.

శ్లో॥ అంగుష్ఠేన ప్రదేశిన్యా ఘ్రాణౌ పశ్చా దుపస్పృశేత్।
అంగుష్ఠానామికాభ్యాంచ చక్షుశ్శ్రోత్రేచ సంస్పృశేత్॥ ౭

తా॥ అంగుష్ఠతర్జనులతో ముక్కరములను స్పృశించి (ముక్కర మనఁగా ముక్కు రంధ్రము) అంగుష్ఠానామికలతో కన్నులను, చెవులను, వేర్వేఱుగను స్పృశించ వలయును.

శ్లో॥ అంగుష్ఠోపకనిష్ఠాభ్యాం నాభిం పశ్చా దుపస్పృశేత్।
తలేన హృదయం స్పృష్ట్వా స్పృశే దంగుళిభి శ్శిరః॥ ౬౩

తా॥ అంగుష్ఠోప కనిష్ఠికలతో నాభిని తాఁకవలయును. కరతలముతో హృదయమును తాఁకి, అన్ని వ్రేళ్ళతోడను శిరమును స్పృశించి,

శ్లో॥ అంగుల్యగ్రై ర్బాహుమూలే సంస్పృశే దితిశౌనకః
ప్రణవే నోదకం ధృత్వా హ్యాత్మానం పరిషేచయేత్॥ ౬౪
అనేన విధినా విప్రః కుర్యా దాచమనం సదా॥ ౬౫.

తా॥ అంగుల్యగ్రములతో బాహుమూలములను వేర్వేఱ స్పృశించునది. అని శౌనకుఁడు చెప్పెను. పిదప ప్రణవముచేత నుదకముగైకొని శిరమునఁ జల్లుకొనవలెను.

౨. ఆపస్తంబసూత్రోక్తము.

సూ॥ తిష్ఠన్నా చామేత్, ప్రహ్వోవా, ఉపవిశ్య ఆసీన స్త్రి రాచామేత్ హృదయఙ్గమాభి రద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్, (ద్విరిత్యేకే) సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే) దక్షిణేనపాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిర, శ్చేన్ద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్.

౧. తిష్ఠన్ నాచామేత్, ప్రహ్వోవా ఆసీనః

(బోద్దులోఁతు) జలమందు దిగియుండునపుడు తప్ప, ఇతరత్ర నిలుచుండియేని, వంగియేని, ఆచమింపఁగూడదు. కూర్చుండి ఆచమింపవలయును.

౨. త్రిరాచామేత్ హృదయఙ్గమాభి రద్భిః

జలముగైకొని, స్వాహా, స్వాహా, స్వాహా అని చక్కని జలములు హృదయమును పొందునట్లుగ ముమ్మాఱు ఆచమింపవలయును.

3. త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే)

పిదప (అంగుష్ఠమూలమున) పెదవులు 3 సారులు తుడుచుకొనవలయును. (రెండు సారులని కొందఱు చెప్పెదరు.)

౪. సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే)

పిదప (మధ్యమములగు తర్జని మధ్యమానామికలు మూఁటితోడను), పెదవుల ౧ - సారి తుడిచికొని (రెండుసారులని కొందఱనియెదరు).

౫. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య,పాదౌ, శిరశ్చ,
దక్షిణహస్తముచేత నెడమ చేతిని ప్రోక్షించి, పాదములయందును, శిరమునందును, ప్రోక్షించుకొని,

౬. ఇన్ద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రేచ,
+ (అంగుష్ఠానామికలతో నొకసారియేని వేర్వేఱయేని) నేత్రములను స్పృశించి; (అంగుష్ఠతర్జనులతో) ముక్కురములను (ముక్కు రన్ధ్రములను); (అంగుష్ఠ కనిష్ఠికలతో) చెవులను (వేర్వేఱుగ) స్పృశించి,

౭. అథాప ఉపస్పృశేత్.

పిదప జలోపస్పర్శనము చేయవలయును. అనఁగా చేతులం కడిగికొనవలయును.

ఈ ఆచమనము సన్ధ్యావన్దన ప్రారంభమున, పురాణాచమనమునకు పిదప చేయఁదగినది.

3. పురాణాచమనము

పూర్వమువలె పిగ ముడివైచుకొని మడివస్త్రములు గట్టికొని ఉపవీతియై సావధానుండయి ఈ క్రింద చెప్పఁబోవు విధమున ఆచమింపవలయును.

శ్లో॥ కేశవాద్యై స్త్రిభిఃపీత్వా ద్వాభ్యాంప్రక్షాళయే త్కరౌ
ద్వాభ్యామోష్ఠౌచ సమ్మృజ్య ద్వాభ్యామునామ్మార్జనంతథా ౧

+ ౭౮ సారిగా నగు నెడల అంగుష్ఠముతో కుడి కన్నును, అనామికతో నెడమ కన్నును ఈ ప్రకారము పైరెంటికి చేయవలయును.

౧. ఓం కేశవాయ స్వాహా

౨. ఓం నారాయణాయ స్వాహా } అని ముమ్మా
౩. ఓం మాధవాయ స్వాహా } ఆచమనము

౪. గోవిందాయనమః } అని కరములు కడిగికొని,
౫. విష్ణవేనమః }

౬. మధుసూదనాయ నమః అని అంగుష్ఠముతో పెదవిని తుడిచికొని

౭. త్రివిక్రమాయనమః। అని అంగుష్ఠముతో పెదవిని తుడిచికొని

౮. వామనాయనమః } అని దర్భలతో ౨ పర్యాయ
౯. శ్రీధరాయనమః } శిరమున జలముచల్లుకొని,

శ్లో॥ ఏకేనహస్తం ప్రక్షాళ్య పాదావపి తథైకతః
ఏకేనాపి చ మూర్ధానం తత స్సజ్యోర్షణాదిభిః॥

౧౦. హృషీకేశాయ నమః। అని ఎడమచేతిని ప్రోక్షించుకొని,

౧౧. పద్మనాభాయ నమః। అని పాదముల నీళ్లు చల్లుకొని,

౧౨. దామోదరాయ నమః। అని శిరమున నీళ్ళు చల్లుకొని,

శ్లో॥ సర్వాసామంగుళీనాం వై మూలేన చుబుకం స్పృశేత్
తర్జన్యంగుష్ఠయోగేన నాసికే ద్వే ఉపస్పృశేత్॥
అంగుష్ఠానామికాభ్యాంతు చక్షుశ్శ్రోత్రే ఉపస్పృశేత్

౧౩. సఙ్కర్షణాయ నమః ।

అని సర్వాంగుళీమూలముతో గడ్డమును స్పృశించి,

౧౪. వాసుదేవాయనమః। } అని అంగుష్ఠతర్జనులతో
౧౫. ప్రద్యుమ్నాయనమః। } ముక్కు రంధ్రములను తాఁకి.

౧౬. అని రుద్ధాయనమః } అని అంగుష్ఠానామికలతో
౧౭. పురుషోత్తమాయ నమః } కండ్లను తాఁకి

౧౮. అధోక్షజాయనమః } అని అంగుష్ఠానామికలతో
౧౯. నారసింహాయనమః } చెవులను దాఁకి

శ్లో॥ కనిష్ఠాంగుష్ఠయోర్యోగా న్నాభిదేశ ముపస్పృశేత్।
కరమధ్యం హృదిస్థాప్య కరాగ్రం శిరసి న్యసేత్॥ ౪

౨౦. అచ్యుతాయనమః ।

అని యంగుష్ఠ కనిష్ఠికలతో నాభిని దాఁకి,

౨౧. జనార్దనాయనమః ।

అని కరతలమున నెదను దాఁకి,

౨౨. ఉపేంద్రాయనమః ।

అని కరాగ్రమున శిరసును దాఁకి,

శ్లో॥ ముకుళేన చ హస్తేన బాహుమూల ముపస్పృశేత్ ।
ఏవ మాచమనం కృత్వా సాక్షాన్నారాయణో
భవేత్॥ ౫

౨౩. హరయేనమః }
౨౪. శ్రీకృష్ణాయనమః }

అని ముకుళ హస్తమున బాహుమూలములను దాఁకునది.

ఇటులు అచమనము చేసినయెడల శ్రీమన్నారాయణునితో సమానుఁడగును.

ఈ పురాణాచమనమును సన్ధ్యాదిని విహితమగు స్మార్తాచమనమునకు ముందు శౌచాఙ్గముగ చేయవలయును. మరల సన్ధ్యాన్తమున జేయవలయును.

౭. ప్రాణాయామము

ప్రాణాయామ మనఁగా (ప్రాణ + ఆయామః) ప్రాణమును నియమించుట. మన శరీరమునందలి శ్వాసమునకును జీవశక్తికిని గూడఁ ప్రాణమనిపేరు. మొదట శ్వాసమును నియమించి యభ్యాసము చేయుచురాను, జీవశక్తియు నియమితంబగును. గావున, శ్వాసమును ముందు నియమింప నభ్యసింపవలయును.

బాలురును వృద్ధులును రోగులును ఆరోగ్యవంతులును వారు వీరను నియమంబులేక యందఱు నిరపాయముగాఁ ప్రాణాయామము నభ్యసింపవచ్చునని హఠయోగ ప్రదీపికయందుఁ జెప్పఁబడినది.

ప్రాణాయామాభ్యాసమునకు ముందు యమము నియమము, ఆసనము, అను నీ మూఁడింటిని అభ్యసింపవలయును.

౧. యమమనఁగా :—

ఇంద్రియ నిగ్రహము కలిగియుండుట.

౨. నియమ మనఁగా :—

౧. భూతములకు హింసచేయకుండుట. ౨. సత్యమునే పల్కుట, ౩. దొంగిలింపకుండుట, ౪. బ్రహ్మచర్యము, ముఖ్యముగాఁ బరస్త్రీ సంగతికిఁ బోకుండుట, ౫. భగవద్ధ్యానము.

౩. ఆసనమనఁగా :—

వెన్ను, కణ్ఠము, శిరస్సు, అను నీ మూఁడును ఏక దణ్డముగా నిలిపి వంగకుండఁ గూర్చుండుట - ఇవి వంగినచో ప్రాణాయామము మన కపకారము చేయును.

ఈ మూఁటిని ముందుగా నభ్యసింపవలయును.

మనము సన్ధ్యాదులయందు చేయు ప్రాణాయామము పూరకము, కుంభకము, రేచకము అని మూఁడు భాగములు,

౧. పూరకమనఁగా :—

వెలుపలి వాయువును ముక్కురన్ధ్రములగుండా శ్వాస కోశములందుఁ బూరించుట.

౨. కుమ్భకమనఁగా :—

అట్లు పూరించిన వాయువును గదలనీయక నిలిపి యుంచుట.

౩. రేచక మనఁగా :—

లోపలి వాయువును ముక్కురముల గుండా వెలుపలికి విడుచుట.

అభ్యాసక్రమము

అభ్యాసకుఁడు మొదటఁ గుడిచేతి బొటనవ్రేలితోఁ గుడిముక్కు రంధ్రము మూసికొని యెడమ ముక్కురముతో నెమ్మదిగా వేగపడక పూరకము చేయవలయును. అట్లుపూరించిన తరువాతఁ గుడిచేతి తర్జనీ, మధ్యమపువ్రేళ్ళతోఁ గాని మధ్యమానామికలతోఁ గాని యెడమముక్కురము మూసి, కుడిముక్కురము నుండి నెమ్మదిగా రేచకము చేయవలయును. తరువాత తోడనే కుడి ముక్కురముతోఁ బూరకమును, ఆ వెనువెంట నెడమ ముక్కురముతో రేచకమును చేయవలయును. తరువాత నీ ప్రకారముగాఁ బూటకైదాఱుసారుల చొప్పున ప్రొద్దుటి పూటను, మధ్యాహ్నము పూటను, సాయత్తనము పూటను, అర్ధరాత్రమునందును, ప్రతిదినము నీ నాలుగుపూటల యందు నభ్యసించుచు రావలెను. ఆరంభమునఁ బూటకైదాఱుసారుల చొప్పున మొదలుపెట్టి, రెండు మూఁడు మాసములనాఁటికి కాలక్రమమునఁబూట కెనుబది చొప్పున నగులాగున క్రమక్రమముగా హెచ్చించవలయును. తొందరపడి యొక్కసారి గనే హెచ్చించిన నపాయము గలుగును. దాదాపు మూఁడు మాసములగు నప్పటికి శరీరమునందలి నాడులన్నియు నిర్మలము లగును.

అపుడు నాలుగు సెకండ్లకాల మెడమముక్కుతోఁ బూరకమును, బదియాఱు సెకండ్లకాలము కుమ్భకమును నెనిమిది సెకండ్లకాలము కుడిముక్కుతో మెల్లగా రేచకమును జేసి; తరువాత నాలుగు సెకండ్లలోఁ గుడిముక్కుతో

బూరించి, కుమ్భించక, తోడనే యెనిమిది సెకండ్లలో నెడమ ముక్కుతో రేచించి వెలుపల పదియాఱు సెకండ్లకాలము కుమ్భించి నిలుపవలయును, ఈ ప్రకారముగా పైనిచెప్పి యున్న నాలుగు పూటలయందు గాని, యర్థరాత్రమునందు వీలుపడనిచో తక్కిన మూఁడు పూటలందుఁగాని యను దినమును బట్టుదల విడువక శక్తికొలది నభ్యసించుచుండ వలయును.

ఇట్లు అయిదాఱు నెలల యభ్యాసముతోఁ బ్రాణశక్తి స్వాధీనమగును. అపుడు కుమ్భకమునందు చిరకాలము నిలిచి భగవద్ధ్యానముచేయు సామర్థ్యము గలుగును.

ఈ మార్గము రాజయోగగ్రన్థమున వివేకానన్దస్వామిచేఁ జెప్పఁబడినది.

ప్రాణాయామమునందు పూరకరేచకములు రెండును నంగములు, కుమ్భకము ప్రధానము.

సన్ధ్యావందనాది నిత్యకర్మలయందు విహితమగు ప్రాణాయామము నాచరించు విధమెట్లనఁగా:—

కుడిముక్కరము మూసి యెడమ ముక్కరముతో నాలుగు సెకండ్లలోఁ బూరకముచేయవలయును. తరువాత నెడమ ముక్కరముఁగూడ మూసికొని, ముప్పది సెకండ్లు వాయువును నిలిపి, పదిసెకండ్ల కొకమున్త్రము చొప్పున సవ్యాహృతికమును, సశిరస్కమును దశప్రణవ సహితము నగు గాయత్రిని, అనఁగా:—

ఓం భూః, ఓం భువః, ఓగ్ంసువః ఓంమహః, ఓంజనః ఓం తపః ఓగ్ంసత్యం। ఓం తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి।ధియో యోనః ప్రచోదయాత్ । ఓ మాపో జ్యోతీరసోఽ మృతం బ్రహ్మ భూర్భువ స్సువ రోమ్॥

అను మన్త్రమును మనస్సుచేత ముమ్మారు జపించ వలయును. ఇదియొక ప్రాణాయామమగును. ఈప్రాణాయామమునకుపూరకమునకు ८ సెకండ్లును, కుమ్భకమునకు ३०-ది గాని, ३६-గాని సెకండ్లును, రేచకమునకు ౮-ది సెకండ్లును పట్టును. ముందు చెప్పిన ప్రకారము క్రమముగ నభ్యసించుచు వచ్చిన యెడల నిది దుర్లభముకాదు. కనుక నోపిక కలిగి సిద్ధియందు లక్ష్యముంచి ప్రాణాయామ మభ్యసింపవలయును.

ఇప్పటి బ్రాహ్మణుల మనుకొను మనయందనేకులము ప్రాణాయామము అనఁగా నేమో యెఱుఁగము. ఊరక ముక్కుమాత్రము పట్టుకొనియెదము. ప్రాణాయామము చేయనియెడల ముక్కుపట్టుకొనిన నేమి! చెవిపట్టుకొనిననేమి! చేతఁగానిచో ప్రాణాయామము నభ్యసింప వెంటనే యారంభింపవలయును. ఇది మనకు సాధ్యమగునా యని సంశయింప వలదు. అలవడదను నధైర్యము వలదు. కృషితో నాస్తి దుర్భిక్ష" మను పెద్దల వచనము దబ్బరకాదు.

ప్రాణాయామముచేయు నేర్చికొననిచో చిత్తము చలించుచుండును. మనముచేయు భగవద్ధ్యానమునఁ జిత్తము నిలువదు. మనము గాయత్రీజపము చేయుచునే యుందుము.

చిత్తము మాత్రము దేశసంచారము చేయుచుండును. మఱి ధ్యానమెందులకు!

ప్రాణాయామ విషయమును సవిస్తరముగ నెఱుంగఁ గోరువారు శ్రీ పరమహంస బ్రహ్మానంద సరస్వతీయతీంద్ర కృతమై, మాచేత ప్రకటింపఁబడిన ౧. యోగాభ్యాస దర్పణము, ౨ హఠయోగప్రదీపిక, 3. వివేకానన్దుని రాజయోగము, ౪. యోగతత్త్వోపనిషత్తు మొదలగు గ్రన్థములను జదువఁదగును.

౮. సంకల్పము.

ఇది దేశ-కాల సంకీర్తన పూర్వకముగ చేయఁబడుచున్నది. బ్రహ్మాణ్డాది స్వగృహ పర్యన్తమును గల మహత్త్వ లఘుత్వాది బోధకములగు వచనములతో నుండు పాఠము దేశసంకీర్తనము. అటులే సృష్ట్యాద్యేతత్క్షణ పర్యన్తమునుగల కాలవివరణమును దెలుపు వచనములతో నుండు పాఠము కాలసంకీర్తనము. ఇటులు దేశ - కాల సంకీర్తనంబు చేసి ప్రకృత కర్మారణంబును సంకల్పింతురు.

ఈ సఙ్కల్పము (౧) మహాసఙ్కల్పము (౨) సఙ్కల్పము (3) లఘుసఙ్కల్పము అని మూఁడు విధములు.

అందు (౧) మహాసఙ్కల్పము కన్యాదానాదులయందును, (౨) సఙ్కల్పము ప్రతికర్మము ఆరంభించునపుడును (3) లఘుసంకల్పము ఏక కర్మాఙ్గములగు నవాన్తర కర్మముల కారమ్భమునందును వినియోగింపఁ బడుచున్నది.

౧. మహాసఙ్కల్పము మన కప్రకృతము.

౨. సఙ్కల్పము :—

ఇది దేశ - కాలసఙ్కీర్తన పూర్వకముగ చేయఁబడుచున్నది.

౧. దేశ సఙ్కీర్తనము :-

పఞ్చాశత్కోటియోజన విస్తీర్ణ మహీమణ్డలే, లక్షయోజన విస్తీర్ణ జమ్బూద్వీపే, భరతవర్షే, భరతఖణ్డే, మేరోర్దక్షిణ దిగ్భాగే, × శ్రీశైలస్య వాయువ్యప్రదేశే, కృష్ణాగోదావర్యోర్మధ్యదేశే, స్వగృహే (విప్రగృహే) (బంధుగృహే) సమస్తదేవతా బ్రాహ్మణచరణ సన్నిధౌ,

౨. కాలసఙ్కీర్తనము :—

శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వన్తరే, అష్టావింశతిమహాయుగే, కలియుగే, ప్రథమపాదే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన (రాక్షస) నామ సంవత్సరే. దక్షిణాయనే, వర్షర్తౌ, శ్రావణమాసే, శుక్లపక్షే, త్రయోదశ్యాం భుజవాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే

3. సఙ్కల్పము :—

ఏవంగుణ విశేషణ విశిష్టే, శుభే ఽ భ్యుదయ ముహూర్తే శ్రీమాన్ + భారద్వాజ సగోత్రః + నారాయణ శర్మాభిధేయః ‡ ధర్మపత్నీ సమేతో ఽ హం, + శ్రీమతః + భారద్వాజ సగోత్రస్య, + శర్మాభిధేయస్య ‡ ధర్మపత్నీ సమేతస్య, మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతరౌపాసనం తండు లైర్హోష్యామి॥

౪. లఘుసఙ్కల్పము :—

పూర్వోక్తైవంగుణ విశిష్టే, శుభేశోభనే ముహూర్తే శ్రీమాన్ + భారద్వాజ సగోత్రః ÷ నారాయణ శర్మాభిధేయో ఽ హం, శ్రీమతః + భారద్వాజ సగోత్రస్య + నారాయణ శర్మాభిధేయస్య మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం × ప్రాతస్సంధ్యాంగ× గాయత్రీ మంత్రజపం కరిష్యే॥

× తమతావు ఎచటనుండునో ఆ ప్రకారము ఈ క్రింద చెప్పిన వానిని మార్చుకొనవలయును.

+ ఇచ్చట తమతమ గోత్రనామములను చేర్చుకొనవలయును.

‡ ఇది బ్రహ్మచారులకు విధురులకు విడువవలయును.

× ఇచట ప్రధాన కర్మలను కర్మాంగమును యథోచితముగ చేర్చుకొనవలయును.

౯. సంవత్సర మాసాది వివరణము.

బ్రాహ్మణోత్తములారా! మనవారిలో ననేకులకు గీర్వాణభాషా పరిచయలేమిం జేసి, సజ్కల్పాభిజ్ఞంబగు కాలకీర్తనంబు గావించుతఱిని, సంవత్సరంబులయు, ఆయనంబులయు, ఋతువులయు, మాసములయు, పక్షములయు, తిథి, వార, నక్షత్ర, యోగ, కరణంబులయు నామంబులు యథార్థంబుగ పలుకనేరక తప్పు గావించుచున్నారము. ఈ లోపంబు వారించుటకయి సంవత్సరాదికముల విశుద్ధ నామంబుల నిట వ్రాయుచున్నాఁడను. కాలసంకీర్తనమున వీనిని జెప్పునపుడు సప్తమీ విభక్తితో బలుకవలెను.

౧. సంవత్సరనామ శ్లోకాః

శ్లో॥ ప్రభవో, విభవ, శ్శుక్లః, ప్రమోదో, (ఽథ) ప్రజాపతిః।
అఙ్గిరాః, శ్రీముఖో, భావో, యువా, ధాతే;శ్వర, (స్తథా)॥
,, బహుధాన్యః, ప్రమాథీ, (చ) విక్రమో, (ఽథ)
వృష, (స్తథా)।
చిత్రభాను, స్సుభాను, (శ్చ) తారణః, పార్థివో వ్యయః॥
,, సర్వజి. త్సర్వధారీ, (చ) విరోధీ, వికృతిః, ఖరః।
నందనో, విజయ, (శ్చైవ) జయో, మన్మథ,దుర్ముఖౌ॥
,, హేమలమ్బొ, విలమ్బొ, (ఽథ) వికారీ, శార్వరీ ప్లవః।
శుభకృ, చ్ఛోభనః, క్రోధీ, విశ్వావసు, పరాభవౌ॥
,, ప్లవఙ్గః, కీలక, స్సౌమ్య, స్సాధారణ, విరోధకృత్।
పరీధావీ, ప్రమాదీ, (చ) ఆనన్దో, రాక్షసో, నలః॥
,, పిఙ్గలః, కాళయుక్త, (శ్చ,సిద్ధార్థి) రౌద్ర, దుర్మతీ
దున్దుభీ, రుధిరోద్గారీ, రక్తాక్షః క్రోధనః, క్షయః॥
— నిర్ణయసింధౌ, ప్రథమ పరిచ్ఛేదే. గార్గ్యవచనమ్॥

౧. ప్రభవః
౨. విభవః
౩. శుక్లః
౪. ప్రమోదః
౫. ప్రజాపతిః
౬. అఙ్గిరాః
౭. శ్రీముఖః
౮. భావః
౯. యువా
౧౦. ధాతా
౧౧. ఈశ్వరః
౧౨. బహుధాన్యః
౧౩. ప్రమాథీ
౧౪. విక్రమః
౧౫. వృషః
౧౬. చిత్రభానుః
౧౭. సుభానుః
౧౮. తారణః
౧౯. పార్థివః
౨౦. వ్యయః
౨౧. సర్వజిత్
౨౨. సర్వధారీ
౨౩. విరోధీ
౨౪. వికృతిః
౨౫. ఖరః
౨౬. నన్దనః
౨౭. విజయః
౨౮. జయః
౨౯. మన్మథః
౩౦. దుర్మ్ముఖః
౩౧. హేమలమ్బః
౩౨ విలమ్బః
౩౩. వికారీ
౩౪. శార్వరీ
౩౫. ప్లవః
౩౬. శుభకృత్
౩౭. శోభనః
౩౮. క్రోధీ
౩౯. విశ్వావసుః
౪౦. పరాభవః
౪౧. ప్లవఙ్గః
౪౨. కీలకః
౪౩. సౌమ్యః
౪౪. సాధారణః
౪౫. విరోధకృత్
౪౬. పరీధావీ
౪౭. ప్రమాదీ
౪౮. ఆనన్దః
౪౯. రాక్షసః
౫౦. నలః
౫౧. పిఙ్గళః
౫౨. కాళయుక్తః
౫౩. సిద్ధార్థీ
౫౪. రౌద్రః
౫౫. దుర్మతిః
౫౬. దున్దుభిః
౫౭. రుధిరోద్గారీ
౫౮. రక్తాక్షః
౫౯. క్రోధనః
౬౦. క్షయః

☞ సంవత్సర నామమునకు తరువాత "సంవత్సరే" అని సప్తమ్యంతముగా చెప్పుచున్నాము. రాక్షస + నామ సంవత్సరే అనిఅగును. ఇట్లే మిగిలినవానికిని యూహించునది.

౨. అయన నామాని

౧. ఉత్తరాయణమ్ — ఉత్తరాయణే
౨. దక్షిణాయనమ్ — దక్షిణాయనే
అని చెప్పవలయును.

౩. ఋతునామాని

౧. వసన్తః	౩. వర్షాః	౫. హేమన్తః
౨. గ్రీష్మః	౪. శరత్	౬. శిశిరః

ఈ యాఱును ఋతునామములు. చైత్రమాసము నుండి, రెండేసి మాసములు ఒక్కొక్క ఋతువు ఉండును. ఇట్లు చైత్రము + వైశాఖము = వసన్తఋతువు. మిగిలిన వానికి నిట్లే ఊహించవలయును.

౧. వసన్తః	వసన్తర్తౌ	౫. శరత్	శరదృతౌ
౨. గ్రీష్మః	గ్రీష్మర్తౌ	౫. హేమన్తః	హేమన్తర్తౌ
౩. వర్షాః	వర్షర్తౌ	౬. శిశిరః	శిశిరర్తౌ

ఇట్లు సప్తమీ విభక్తిలో చెప్పవలయును.

౪. మాసనామాని

౧. చైత్రః	చైత్రమాసే	౭. ఆశ్వినః ఆశ్వయుజః	ఆశ్వయుజమాసే
౨. వైశాఖః	వైశాఖమాసే	౮. కార్తికః	కార్తికమాసే
౩. జ్యేష్ఠః	జ్యేష్ఠమాసే	౯. మార్గశీర్షః	మార్గశిరమాసే
౪. ఆషాఢః	ఆషాఢమాసే	౧౦, పౌషః	పౌష్య(పుష్య)మాసే
౫. శ్రావణః	శ్రావణమాసే	౧౧. మాఘః	మాఘమాసే
౬. భాద్రపదః	భాద్రపదమాసే	౧౨. ఫాల్గునః	ఫాల్గున (ణ) మాసే

సంవత్సరనామములకు వలెనే, మాసనామములకును మాసే అను సప్తమితో గూడినపదము చేర్చి చెప్పుచున్నాము.

౫. పక్షనామాని

౧. శుక్లపక్షః, శుక్లపక్షే ౨. కృష్ణపక్షః, కృష్ణపక్షే.

౬. అథతిథినామాని

౧. ప్రతిపత్	ప్రతిపది, లేక ప్రతి పత్తిథౌ		౧౦. దశమీ	దశమ్యామ్
౨. ద్వితీయా	ద్వితీయాయామ్		౧౧. ఏకాదశీ	ఏకాదశ్యామ్
౩. తృతీయా	తృతీయాయామ్		౧౨. ద్వాదశీ	ద్వాదశ్యామ్
౪. చతుర్థీ	చతుర్థ్యామ్		౧౩. త్రయోదశీ	త్రయోదశ్యామ్
౫. పంచమీ	పంచమ్యామ్		౧౪. చతుర్దశీ	చతుర్దశ్యామ్
౬. షష్ఠీ	షష్ఠ్యామ్		౧౫. పూర్ణిమా	పూర్ణిమాయామ్, పౌర్ణమాస్యామ్
౭. సప్తమీ	సప్తమ్యామ్		దర్శః	
౮. అష్టమీ	అష్టమ్యామ్		అమా	అమాయామ్, అమావాస్యామ్
౯. నవమీ	నవమ్యామ్		అమావసీ	

౭. అథవాసరనామాని

౧. రవివాసరః	భానువాసరే
౨. ఇన్దువాసరః	ఇన్దువాసరే
౩. కుజవాసరః	కుజవాసరే, భౌమవాసరే
౪. బుధవాసరః, సౌమ్యవాసరః	సౌమ్యవాసరే
౫. గురువాసరః	గురువాసరే
౬. శుక్రవాసరః	శుక్రవాసరే, భృగువాసరే
౭. మన్దవాసరః, స్థిరవాసరః	స్థిరవాసరే, మన్దవాసరే

౧౦. స్నాన ప్రకరణము

శ్లో॥ అస్నాత్వా నాచరే త్కర్మ జపహోమాది కించన ।
లాలాస్వేద సమాకీర్ణశ్శయనా దుత్థితః పుమాన్॥ ౧

,, అత్యన్త మలినః కాయో నవచ్ఛిద్ర సమన్వితః ।
స్రవత్యేవ దివారాత్రం ప్రాతస్స్నానం విశోధనమ్॥ ౨

శ్లో॥ ప్రాతస్నానం ప్రశంసంతి దృష్టాదృష్ట ఫలం హితత్।
సర్వమర్హతి శుద్ధాత్మా ప్రాతస్నాయీ జపాదికమ్ః 3
స్మృతిరత్నమహోదధౌ. దక్షః. ౨-౮

ప్రాతః కాలమున పడకనుండి లేచిన పిదప చొంగ, చెమట మున్నగునవి దేహమునందు కలిగియుండును. నవచ్ఛిద్రములు గల యీ దేహమునుండి రాత్రింబగళ్ళు దుర్గంధము స్రవించుచుండును గావున, తత్పరిహారార్థము ప్రాతస్నానము చేయవలయును. ప్రాతస్నానము దృష్టఫలమగు ఇహలోకసౌఖ్యమును, అదృష్టఫలమగు పరలోకసౌఖ్యమునుకూడ కలుగఁజేయును. ప్రాతస్నానము చేయనివాఁడు సంధ్యావందన జపహోమాది కర్మల నాచరించుటకు అర్హుఁడు కాఁడు.

శ్లో॥ ప్రాతర్మధ్యాహ్నయోః స్నానం వానప్రస్థగృహస్థయోః
యతే స్త్రిషవణః స్నానం సకృచ్ఛ బ్రహ్మచారిణః।
,, బ్రహ్మక్షత్ర విశాం చైవ మంత్రవత్స్నాన మిష్యతే।
తూష్ణీమేవ హి శూద్రస్య స్త్రీణాం చకురునన్దన॥

౨. బ్రహ్మచారులు దినమున కొకసారియు, వానప్రస్థగృహస్థులు దినమునకు రెండు పర్యాయములును, యత్యాశ్రమి దినమునకు 3 పర్యాయములను స్నానము చేయవలయును. బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులు స్నానము సమంత్రకముగను, స్త్రీలు, శూద్రులు అమంత్రకముగను స్నానమొనర్పవలయును.

శ్లో॥ ఉత్తమం తు నదీస్నానం తటాకే మధ్యమం స్మృతమ్।
కూపస్నానంతు సామాన్యం భాండస్నానం వృథాభవేత్॥

3. నదీస్నానము ముఖ్యపక్షము, తటాకః స్నానము మధ్యమ పక్షము, కూపోద్ధృత జలస్నానము అధమపక్షము. భాండజలస్నానము అధమాధమ పక్షము.

శ్లో॥ తతో నదీం సమాగత్య గంగాధ్యాన పురస్సరమ్॥
నాభిమాత్రే జలేస్థిత్వా త్రివారం స్నానమాచరేత్॥

శ్లో॥ నాభిమాత్రే, జలేస్థిత్వా కృత్వా కేశాన్ ద్విధాద్విజః।
నిరుద్ధ కర్ణనాసస్తు త్రివారం మజ్జనం చరేత్ । విష్ణుః
,, త్రిరాప్లుత్య సమాచమ్య శిఖాంబద్ధ్వాసమాచరేత్ ।
ప్రాణానా యమ్య సంకల్ప్య త్రివారం మజ్జయే త్పునః॥
,, సంకల్ప స్సూక్తపఠనం మార్జనం చాఘమర్షణమ్।
దేవాది తర్పణం చైవ స్నానం పంచాంగ ముత్తమమ్॥
,, స్రోతసోఽభిముఖ స్స్నాయా న్మార్జనే చాఘమర్షణే।
అన్యత్రార్కముఖో రాత్రౌ ప్రాగుదఙ్ముఖ ఏవవా॥

౪. గంగాధ్యాన శ్లోకముల పఠించుచు నదియందు నాభిమాత్ర జలమునందు నిలిచి, సిగను రెండు పాయలుగా విప్పి, చెవులు ముక్కు మూసికొని, ముమ్మారు స్నానముచేసి, ఆచమనముచేసి, తరువాత సిగను ముడివైచుకొని, సంకల్ప మొనర్చి, స్నానమొర్పవలయును. స్నానమునకు ౧. సంకల్పము. ౨. సూక్తపఠనము. ౩. మార్జనము. ౪. అఘమర్షణ సూక్తపఠనము. ౫. దేవాది తర్పణము, అను ౫ అంగములు అత్యావశ్యకములు. ప్రవాహమున కెదురుగ నిలిచి శౌచస్నానము అఘమర్షణస్నానము చేయవలయును. ఇతర స్థలములయందు సూర్యాభిముఖముగను, రాత్రియందు ప్రాఙ్ముఖముగానైనను, ఉదఙ్ముఖముగానైనను స్నానము చేయవలయును.

శ్లో॥ ఆదిత్యకిరణైః పూతం పునః పూతంచ వహ్నినా ।
అతో వ్యాధ్యాతుర స్స్నాయా ద్గ్రహణేచంద్ర
సూర్యయోః॥
,, నేత్రరోగీ శిరోరోగీ కఫాది వ్యాధిపీడితః ।
కంఠస్నానం ప్రకుర్వీత శిరస్స్నానసమం హి తత్॥
,, నిత్యం నైమిత్తికం చైవ క్రియాంగం మలకర్షణమ్ ।
తీర్థాభావేతు కర్తవ్య ముష్ణోదక పరోదకైః॥

౫. వ్యాధిపీడితుఁడగువాడు ఉష్ణోదకస్నానము చేయవచ్చును. ఆయుష్ణోదకస్నానమునుకూడ శిరస్స్నానమో, లేక కంఠస్నానమో చేయవచ్చును. నేత్రరోగము శిరోరోగము కఫవ్యాధిపీడితుఁడు కంఠస్నానముచేసినను శిరస్నానసమానమేయగును నిత్యనైమిత్తికకర్మలనొనర్చుటకు స్నానమాచరించవలయును. గనుక, నదీ వాపీ కూపతటాకజలము లభించనిచో ఆరోగ్యవంతుఁడుకూడ ఉష్ణోదకములో స్నానముచేయ వచ్చును.

శ్లో॥ కాలదోషా దసామర్థ్యా న్నశక్నోతి యదాహ్యసౌ ।
తదాజ్ఞాత్వాతు ఋషిభిస్సం త్రైర్దృష్టంతు మార్జనమ్॥
,, శుద్ధదేశే మృదానీయ కుర్యా ద్గాత్రానులేపనమ్ ।
మంత్రపార్థివ సంయుక్తం భౌమస్నానం విదుర్బుధాః ॥
,, త్రియాయుషాది భిస్సంత్రైర్లింపే దాపాదమస్తకమ్।
గోశకృద్భస్మనా దేహం భస్మస్నానం తదుచ్యతే॥
,, గోశకృద్రజ ఆదాయ గో సావిత్రీం జపేద్బుధః ।
గాయత్ర్యావా తనుంలింపేత్స్నానం వాయవ్యముచ్యతే॥
,, ఉత్తరాయణగే సూర్యే యదావర్షతి వాసవః ।
ఆతపేన సమంస్నానం దివ్యస్నానం తదుచ్యతే ॥
,, విద్వాత్సరస్వతీప్రాప్తం స్నానం సారస్వతం స్మృతమ్।
చతుర్భుజం మహావిష్ణుం శంఖ చక్రగదాధరమ్॥

శ్లో॥ మనసాధ్యాయతేనిత్యం మానసం స్నానముచ్యతే।
ఆర్ద్రేణ వాససా దేహ మార్జనం కాపిలం విదుః॥
,, విప్రపాదా ద్విష్ణుపాదాత్తులస్యా స్సంభవం జలమ్।
ప్రోక్షణాత్స్నాన మాప్నోతి ధ్యానస్నానం విశిష్యతే॥

౬. అశక్తి తారతమ్యము ననుసరించి ఉష్ణజలస్నానమాత్రముగాక, మఱికొన్ని స్నానములనుకూడ శాస్త్రకారులు అనుగ్రహించి యున్నారు. ౧. అపోహిష్ఠాది మంత్రముల పఠింపుచు మార్జనము చేసికొనుట మంత్రస్నానము. ౨. పవిత్రప్రదేశమునుండి మృత్తిక పరిగ్రహించి స్నానమంత్రముల పఠింపుచు దేహమునకు పూసికొనుట పార్థివస్నానము. ౩. "త్ర్యాయుషం జమదగ్నేః" మున్నగు మంత్రముల పఠింపుచు భస్మను దేహముఁడ పూసుకొనుట ఆగ్నేయ స్నానము. దీనికే భస్మస్నానమనియు నామాంతరము. ౪. గోవుల గిట్టల రాపిడిచేత బయలు వెడలిన ధూళిని దేహమునకు పూసుకొనుట వాయవ్యస్నాన మనంబడును. ౫. ఉత్తరాయణమునందు ఎండకాయుచుండగా వర్షము కురియుచున్నప్పుడు ఆ వర్షమునందు తడియుట దివ్యస్నానము. ౬. వేదవేత్తలగు వారిచేత "నీవుస్నాతుఁడవైతి" వని అనుగ్రహము పడయుట సారస్వత స్నానమనంబడును. ౭. పరమేశ్వరుని నిర్మల చిత్తముతో స్మరించుట మానసస్నానమగును. ౮. తడిగుడ్డచేత దేహము తుడుచుకొనుట కాపిల స్నానమనంబడును. ౯. విప్రపాదోదకముచేతగాని, విష్ణుపాదోదకముచేత గాని, తులసీ మిశ్రిత జలముచేతగాని ప్రోక్షించుకొనుట ధ్యానస్నానమగును.

శ్లో॥ ప్రాతస్స్నానే తు అశక్తస్య రోగాద్యైర్వాభయాచ్చవా।
పూర్వవస్త్రం సముత్సృజ్య గౌణస్నానేన శుద్ధ్యతి ॥
సచకర్మ స్వనర్హస్స్యా త్స్నాన దేవార్చనాదిషు ।
జపేత్సంధ్యాం తథా వేదాన్ సోఽధీయీత తథావిధః ॥

౭. అత్యంతాశక్తుఁడగువాఁడు తానుధరించియున్న వస్త్రమును విడిచి, మఱొక ధౌతవస్త్రమును ధరించి పైనచెప్పిన గౌణస్నానములలో అవకాశానుసారము స్నానమొనర్చి, అతఁడు తనకు సంబంధించిన సంధ్యావందనము సలుపుటకు వేదాధ్యయనము చేయుటకు అర్హుఁడగును శ్రాద్ధము-దేవతార్చనము మున్నగునవి చేయుటకు మాత్రము అర్హుఁడుకాఁడు.

శ్లో॥ పితరంమాతరంవాఽపి భ్రాతరం సుహృదం గురుమ్।
మజ్జయేద్యం సముద్దిశ్య ద్వాదశాంశం లభేత సః ॥

శ్లో॥ తత్ర్యాద్ధితే ష్వష్టమాంశం లభేత్ స్నాన ఫలంనరః ॥
కుశైః ప్రతికృతిం కృత్వా తీర్థవారిణి మజ్జయేత్ ।
మజ్జయేత్తు యముద్దిశ్య అష్టమాంశం లభేత స‌ః ॥

౮. తండ్రి, తల్లి సోదరుఁడు, మిత్రుఁడు, గురువు మున్నగువారిని గూర్చి తీర్థాదులందు స్నానమొనర్చినయెడల, వారికి ద్వాదశాంశము స్నానఫలము కలుగును. తమ నిమిత్తము స్నానముచేయవలసినదిగా కోరిన యెడల అష్టమాంశ ఫలము లభించును, వీరికంటె భిన్నులగువారినిగూర్చి స్నానముచేయవలసిన యెడల, దర్భయందు వారి పేరుతో ముడినివేసి, దాని తోడ నీటియందు మునిగిన, వారికిన్నీ అష్టమాంశ పుణ్యఫలము సిద్ధించును.

శ్లో॥ కుశోఽసిత్వం పవిత్రోఽసి బ్రహ్మణానిర్మితః పురా ।
త్వయిస్నాతే సతుస్నాతో యస్యేదం గ్రంధిబంధనమ్ ॥

౯. ప్రతినిధిగా స్నానము చేయునప్పుడు యీ శ్లోకముపఠింపుచు స్నానమొనర్పవలయును

౧౧. వ స్త్ర ధా ర ణ వి ధిః

శ్లో॥ స్నాతో నాంగాని నిమృజే త్స్నాన శాట్యా నపాణినా ।
అన్యేనై కేన వస్త్రేణ నతిష్ఠ న్పరిమార్జయేత్ ॥
,, స్నానం కృత్వా ధృతే వస్త్రే పతితాం కేశబిందవః
తత్స్నానం నిష్ఫలం విద్యా త్పునస్నానేన శుధ్యతి ॥

౧. స్నానానంతరము మఱొక వస్త్రముచేత దేహమును తుడుచుకొనవలయునుగాని, స్నానముచేసిన వస్త్రముతో దేహమును తుడుచుకొనఁగూడదు. ఒట్టిచేతితో కూడ తుడుచుకొనఁగూడదు. స్నానముచేసి వస్త్రములు ధరించిన పిదప తలనుండి నీరు కారగూడదు.

శ్లో॥ దగ్ధం జీర్ణంచ మలినం మూషకోపహతం తథా।
ఖాదితం గో మహిష్యాద్యైః తత్త్యాజ్యంసర్వదాద్విజైః॥

,, బ్రాహ్మణస్యసితం వస్త్రం నృపతే ర క్తముల్బణమ్।
పీతం వైశ్యస్య శూద్రస్య నీలం బలవదిష్యతే ॥

,, క ర్తవ్య ము త్తరం వాసః పంచస్వేతేషు కర్మసు ।
స్వాధ్యాయోత్సర్గ దానేషు భుక్త్వాచ మనయో స్తథా॥

శ్లో॥ అలాభేధౌత వస్త్రస్య శాణక్షౌమావికాని చ ।
కుతుపంయోగపట్టంచ ద్వివాసాస్తు స వై భవేత్॥

౨. పశువులు నమలిన వస్త్రమును, కాలిపోయిన వస్త్రమును ధరించగూడదు. బ్రాహ్మణుఁడు స్వచ్ఛమయిన తెల్లని వస్త్రమును, ధరించవలయును గాని, రంగు గుడ్డలు ధరించగూడదు. రెండవ వస్త్రము లేనిది సంధ్యావందనాది శాస్త్రీయకర్మల నాచరింపఁ గూడదు. రెండవ వస్త్రము లభింపనియెడల ఆ యుత్తరీయమునకు ప్రత్యామ్నాయముగ మఱొక ఉపవీతముగాని, యోగపట్టము మున్నగు వానివిగాని, ధరించవలయును.

శ్లో॥ వికచ్ఛోఽనుత్తరీయశ్చ నగ్నశ్చావస్త్ర ఏవచ ।
శ్రౌతం స్మార్తం తథాకర్మ ననగ్నశ్చింతయేదితి॥

,, నగ్నో మలిన వస్త్రస్స్యా న్నగ్నశ్చార్ధ్రపటస్స్మృతః॥
నగ్నస్తుదగ్ధవస్త్రస్స్యాన్నగ్న స్స్యూతపట స్తథా ॥

3. తడిబట్ట కట్టుకొనిగాని కచ్చముడివేయక గాని శాస్త్రీయకర్మల నాచరింపఁగూడదు. తడిబట్టకట్టుకొన్నయెడల పెదమడియని తలంచుట పొరబాటు, తడిబట్టకట్టుకొనుట దిగంబరత్వముతో సమానము.

సముద్రస్నానము

శ్లో॥ అశ్వత్థ సాగరా సేవ్యౌ న స్ప్రష్టవ్యౌ కదాచన ।
అశ్వత్థం మందవారేతు సాగరం పర్వణి స్పృశేత్ ॥

సముద్రస్నానము పర్వకాలములందు మాత్రమే చేయవలయును.

౧౨. పుండ్ర ధారణ విధి.

శ్లో॥ ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రంచ ద్వావేతౌ ధారయేద్ద్విజః।
తయోరేకం పరిత్యజ్య రౌరవం నరకం వ్రజేత్ ॥

,, శివాగమేషు నిష్ఠానాం ధార్యం భస్మ త్రిపుండ్రకమ్॥
ఏకమేవ సదాధార్యా నైవ పుండ్రాంతరం తథా॥

,, స్నాత్వాపుండ్రం మృదాకుర్యా ద్ధుత్వాచైవతుభస్మనా।
దేవా నభ్యర్చ్య గంధేన సర్వపాపనుత్తయే ॥

,, జపకాలే మృదాకుర్యా త్సంధ్యాకాలేచ వారిణా ।
భస్మనా హోమకాలేతు చందనం సార్వకాలికమ్॥

,, ధార్య భస్మ త్రిసంధ్యంతు గృహిణా జలసంయుతమ్॥
పర్వకాలే భవేత్స్త్రీణాం యతీనాం జలవర్జితమ్॥

ఊర్ధ్వపుండ్ర త్రిపుండ్రములను రెంటిని స్మార్తుఁడు ధరించవలయును. మృత్తికచేత ఊర్ధ్వపుండ్రమును, భస్మముచేత త్రిపుండ్రమును ధరించ వలయును. కేవలత్రిపుండ్రమును భస్మతో శైవాగమ పరాయణుఁడు ధరించవలయును. స్నానానంతరము జలముచేత ఊర్ధ్వపుండ్రమును ధరించి, సంధ్యావందన మారంభించి, అర్ఘ్యప్రదానము పూర్తిచేసి, మృత్తికచేత ఊర్ధ్వపుండ్రమును ధరించి; జపాదిక మొదర్చి, ఔపాసనహోమానంతరము

భస్మముచేత త్రిపుండ్రమును ధరించి, దేవతార్చనానంతరము గంధమునే ధరించవలయును. కాలత్రయమునందును గృహాశ్రమి భస్మను జలముతో కలిపిధరించవలయును. పర్వకాలములందు గృహాశ్రమియు; స్త్రీలు, యతులును సదా జలరహితముగ ధరించవలయును.

౧౩. సంధ్యావందనము.

౧. సంధ్యాశబ్దార్థ విచారము.

"సంధౌభవాసంధ్యా":— సంధియందగునది సంధ్య. సంధి యనఁగా పగలు రాత్రియు గలిసియున్నకాలము. అట్టి సమయమునందు ఉపాసింపఁబడుదేవతయు, ఉపాసనా రూపమగు కార్యమున్ను సంధ్యయని చెప్పఁబడునని వ్యాసస్మృతియందు చెప్పఁబడినది:—

శ్లో॥ ఉపాస్తేసంధివేళాయాం నిశాయాం దివసస్యవా।
తామేవ సంధ్యాం తస్మాత్తు ప్రవదన్తి మనీషిణః॥

౨. ప్ర త్య వా య ము.

శ్లో॥ సంధ్యాయేన న విజ్ఞాతా సంధ్యాయే నానుపాసితా।
జీవమానో భవే చ్ఛూద్రో మృత శ్శ్వానోభిజాయతే॥

సంధ్యతెలియనివాఁడును, సంధ్యవార్చనివాఁడును బ్రతికియుండగా శూద్రులు; చచ్చిన కుక్కయైపుట్టునని గోభిలఋషివచించెను.

నిత్యము సంధ్యవార్చనివాఁడు అశుచి, వాఁడు సమస్తకర్మములకు అనర్హుఁడు. కర్మలన్నిఁటికంటె ద్విజాతులకు సంధ్యావందనము అవశ్య మాచరింపఁదగినది. సంధ్యావందనమాచరింపక, యితరకర్మల నాచరించువాఁడు వాని నాచరించుటవలన ఫలముపొందనేరఁడు. అంతియకాదు. సంధ్యావందన మాచరించని ఫలితముగ వానికి రౌరవాది నరకములుకూడ కలుగును.

శ్లో॥ సంధ్యాహీనోఽశుచి ర్నిత్యమనర్హస్సర్వ కర్మసు।
యదన్యః కురుతే కర్మ న తస్య ఫలభాగ్భవేత్॥

,, యోఽన్యత్ర కురుతేయత్నం ధర్మకార్యే ద్విజోత్తమః।
విహాయసంధ్యా ప్రణతిం సయాతి నరకాయుతమ్॥

కూర్మపురాణే॥

3. అర్థజ్ఞానము.

స్థాణురయం భారహారః కిలాభూత్, అధీత్య వేదం న విజానాతి యోఽర్థం, యోఽర్థవిత్సకలం భద్రమశ్నుతే, నాకమేతి జ్ఞానవిధూత పాప్మా॥ నిరుక్తము.

తా॥ అధ్యయనము చేసియు వేదార్థమును ఎఱుంగనివాఁడు బరువును మోయు మొద్దువంటివాఁడు. అర్థము నెఱింగినవాఁడు సకల శుభములను పొందును. జ్ఞానముచేత సమస్తపాపంబుల బోగొట్టుకొని స్వర్గమును పొందును. అని నిరుక్తమునందు చెప్పఁబడినది.

౪. సంధ్యావందనకాలము

శ్లో॥ సంధ్యాత్రయంతు కర్తవ్యం ద్విజేనాత్మవిదాసదా॥
అత్రిః

ఉత్తమా తారకోపేతా మధ్యమా లుప్తతారకా।
అధమా సూర్యసహితా ప్రాతస్సంధ్యా త్రిధామతా॥

,, మధ్యాహ్నే తూత్తమా ప్రోక్తా సంగవే
మధ్యమాస్మృతా।

అపరాహ్ణేఽధమా ప్రోక్తా త్రిధామాధ్యాహ్నికీ స్మృతా॥

" ఉత్తమా సూర్యసహితా మధ్యమానుదితతారకా।
అధమా తారకోపేతా సాయం సంధ్యా త్రిధామతా॥

తా॥ ప్రాత ర్మధ్యాహ్న సాయంకాలములందు సంధ్యావందన మాచరింపవలయును. ప్రాతఃకాలసంధ్య రాత్రియొక్క చివరి భాగమునందు నక్షత్రములుండగా చేయుట ఉత్తమము. నక్షత్రములు లోపించుచుండగా చేయుట మధ్యమము సూర్యుఁడుదయించిన పిమ్మట చేయుట అధమము.

మధ్యాహ్నసంధ్య మధ్యాహ్నకాలమునందు అనఁగా ౧౨ గడియలకు పైన చేయుట ఉత్తమము. సంగవకాలమునందు, అనఁగా ౭ వ గడియ మొదలు ౧౨ గడియలకు లోపుగ చేయుట మధ్యమము. అపరాహ్ణకాలమున అనగా ౧౮ గడియ మొదలు ౨౪ వ గడియలోపల చేయుట అధమము. (గడియ = 24 నిము. పగటి కాలము 30 గడియలు. 30 గడియలను ౫ భాగములు చేయగ, ౬ గడియలు వచ్చును. సూర్యోదయాది మొదటి ౬ గడియలు ప్రాతఃకాలము. రెండవది సంగవకాలము మూఁడవ భాగము మధ్యాహ్నము. ౪ వ భాగము అపరాహ్ణము. ౫ వ భాగము సాయంకాలము.)

సాయం సంధ్య. సూర్యుఁడు సగమస్తమించుచుండగా చేయుట ఉత్తమము. సూర్యుఁడస్తమించినను నక్షత్రములు రాకముందు చేయుట మధ్యమము. నక్షత్రములుదయించిన పిమ్మట చేయుట అధమము.

౫. అశౌచకాలమందు సంధ్యావందనము

శ్లో॥ సంధ్యా మిష్టంచ హోమంచ యావజ్జీవం సమాచరేత్।
నత్యజే త్సూతకే వాపి త్యజన్ గచ్ఛ త్యధోగతిమ్॥

శ్లో॥ సూతకే మృతకే చైవ సంధ్యాకర్మ నసంత్యజేత్ ।
మనసోచ్చారయేన్ మంత్రాన్ ప్రాణాయామ
మృతేద్విజః॥

తా॥ సంధ్యయు ఇష్టియు హోమమును జీవించియుండు నంతవఱకుఁ జేయవలయును. జాతాశౌచ మృతాశౌచములందైనను వీనిని మానరాదు. మానినచో అధోగతిపాలగును. అశౌచమునందు అర్ఘ్యప్రదానము వఱకు మంత్రోచ్చారణ పూర్వకముగ సంధ్యావందనము చేయువలయును. జపోపస్థానములను మాత్రము మానసికముగా సలుపవలయును ప్రాణాయామము చేయఁదగదు. అనఁగా ఎట్టి పరిస్థితిలో సంధ్యావందనము వీడరాదు. ఔపాసనాది నిత్యహోమములను ఋత్విక్కును నియమించి సలుపవలయును.

౬. అపవాదము

శ్లో॥ రాష్ట్రభంగే నృపక్రోధే రోగార్తే సూతకేఽపిచ ।
సంధ్యావందన విచ్ఛిత్తిర్నదోషాయ కదాచన॥

,, దేవాగ్నిద్విజవర్యాణాం కార్యే మహతి సంస్థితే ।
సంధ్యాలోపే నదోషోఽస్తి యస్మాత్తత్కర్మసాధనాః॥

,, జలాభావే మహామార్గే బంధనే త్వశుచావపి॥
ఉభయోస్సంధ్యయోః కాలే రజసా వార్ఘ్యముత్క్షిపేత్॥
తదభావేఽపి సూర్యస్య ధ్యానమేవ సమాచరేత్॥

తా॥ రాజ్యమల్లకల్లోలమగు యుద్ధాదికము జరుగుచున్నప్పుడును, రాజకోపమునకు గురియై బద్ధుఁడయినప్పుడున్ను, సంధ్యావందనము నాచరింపనియెడల దోషములేదు. (ఇట్టి సమయమునందు మానసికముగ సంధ్యావందన మొనర్చినకర్మ సిద్ధియగును,) దేవాగ్నిద్విజవర్యులకు సంబంధించిన గొప్పకార్యముల నాచరించుచున్న కాలమునందు సంధ్యావందనమును

కాలము నతిక్రమించి చేయవలసివచ్చిన యెడల అయ్యది దోషముకాదు. మార్గమధ్యమున బోవునప్పుడు సంధ్యావందనకాలము సంభవించిన యెడల, అప్పుడు శుచిగా నున్నను అశుచిగా నున్నను సంధ్యావందనము చేయ వచ్చును. జలము లభించనియెడల, మనసునందు మంత్రముల పఠించుచు సంధ్యావందన మాచరింపవలయును. అంజలియందు ధూళిని గ్రహించ్చి, యయినను అర్ఘ్యప్రదానము చేయవచ్చును

౭. అర్ఘ్య ప్రదానము

సంధ్యావందనము కాల మతిక్రమించి చేయుట తటస్థించుచున్న, అర్ఘ్యత్రయమిచ్చి తరువాత ప్రాయశ్చిత్తార్ఘ్యము నీయవలయును నని యిందు వ్రాసినారము. ఇది సామాన్యముగ జూచిన సంధ్యావందనమునకు భాష్యమొనర్చిన కృష్ణపండితునికిని, తదను సారులకును విరుద్ధముగ తోఁచవచ్చునుగాని, విమర్శన పూర్వకముగ విచారించినయెడల కృష్ణ పండితీయ వ్యాఖ్యయే మేము వ్రాసిన వ్రాతకు అనుకూలమని చెప్పకతీరదు. కృష్ణపండితుఁడు ప్రాయశ్చిత్తార్ఘ్యము ప్రథమమున నిచ్చి పిదప నర్ఘ్యత్ర యము నీయవలయునను తలంపు గలవాఁడే కాని, అందుల కతఁడు చూపిన ప్రమాణవచనములు మాత్రము తద్వ్యతిరేకార్థమును బోధించుచున్నవి.

> "ఆచాంతో విధివత్ ప్రాణానాయమ్యార్ఘ్యం చతుర్థకమ్।
> కాలాత్యయ విశుద్ధ్యర్థం దత్వాసంధ్యాం సమాచరేత్॥

చతుర్థమర్ఘ్యమితి వివేకః." అని కృష్ణపండితుఁడు వ్రాసి యున్నాఁడు.

ఈశ్లోకమునకు ప్రాయశ్చిత్తము నిమిత్తము చతుర్థార్ఘ్య మీయవలయు నని యర్థము. ఈ వచనము కృష్ణపండితుని యాశయమునకు విరుద్ధార్థమును కలిగింపుచుండలేదా ? ఇందుమీఁదట కొందఱాకయుక్తిని ఈ సిద్ధాంత మునకు ప్రతికూలముగా చూపించిరి కాని, చివరకుఆయుక్తియే మాసిద్ధాంత మునకు సహాయముచేసెను. అది యేది యనఁగా :—

ప్రాపసనాదికమునకు కాలాతి క్రమణం బయ్యేనేని ప్రాయశ్చిత్త మొనర్చియే ప్రధానమును చేయుచున్నాముగదా. అట్లయిన నిచట ప్రాయశ్చిత్తార్ఘ్యమియకయే అర్ఘ్యత్రయ మెటులచేపెదరు ? అనుటయే, కాని ఇదియు మాకు ననుకూలమే. ప్రధానమునకే కాలాతిక్రమణముకావున ప్రాయశ్చిత్తమునొనర్చికొనియే ప్రధానమగు సధ్యావందనమును మేము చేయుచున్నారము.

" అసావాదిత్యో బ్రహ్మేతి యద్ధ్యానం క్రియతేఽన్వహం।
తదేవసాంధ్య ఇత్యుక్తం కర్మ బ్రహ్మోపకారకమ్. "
సంధ్యా = అసావాదిత్యో బ్రహ్మేతి ధ్యాన మిత్యర్థః॥
స్మృతిరత్నమహోదధౌ.

సంధ్యావందనమునకు అర్ఘ్యప్రదానము, జపము, ఉపస్థానము అనునవి అంగములు అని ఈ యుక్తి చెప్పిన వారెఱుంగరు కాబోలు. మేమీ విషయమయి స్మృతిరత్న మహోదధ్యాది గ్రంథ ప్రమాణానుసారముగనే విరయించుకొనినను, పండితు లిందులకేమి యభిప్రాయమిచ్చెదరో యని విద్వచ్ఛిరోమణులచే ప్రకటింపబడు సంస్కృత సాప్తాహిక పత్రికయగు "మంజుభాషిణి" యందును మాసిక పత్రికయగు "సంస్కృతచంద్రిక" యందును ఈ విషయమును గుఱించి పృచ్ఛచేసితిమి. అందుల కాపత్రికాద్వయమునందును మేమిచట వ్రాసినవిధముగనే ఉత్తరము నిచ్చియున్నారు.

౮. గాయత్రీ జపవిషయము.

శ్లో॥ బ్రహ్మచార్యాహితాగ్నిశ్చ శతమష్టోత్తరం జపేత్।
వానప్రస్థోయతిశ్చైవ సహస్రా దధికం జపేత్ ॥
,, పర్వభిస్తు జపేద్దేవీం నమాలాభిః కదాచన।
సంధ్యాజపంతు గాయత్ర్యాః కుర్యాదంగుళి పర్వభిః॥
సంధ్యాతిరిక్త గాయత్రీం జపేద్వా జపమాలయా॥

శ్లో॥ అష్టోత్తరశతం నిత్య మష్టావింశతి రేవవా।
విధినా దశకంవాపి త్రికాలేషు జపే ద్బుధః॥

శ్లో॥ గృహస్థో బ్రహ్మచారీచ ప్రణవాద్యా మిమాం జపేత్।
అంతేయః ప్రణవంకుర్యా న్నాసౌవృద్ధిమవాప్నుయాత్॥

తా॥ బ్రహ్మచారియు గృహస్థుడును ౧౦౮ పర్యాయములు గాయత్రిని జపించవలయును. వానప్రస్థుడు యతియు ౧౦౦౦ పర్యాయములుగాని తదధికముగాని, గాయత్రినిజపించవలయును. అసౌకర్యము సంభవించినప్పుడు ౨౮ గాని, ౧౦ గాని జపించవచ్చును. అనధ్యాయ దినములందు ౨౮ మాత్రమే జపించవలయునని కొందఱి అభిప్రాయము. సంధ్యాగాయత్రిని వ్రేళ్ళకణుపుల తోడనే లెక్కించవలయును. తదితర కాలములందు ప్రాయశ్చిత్తాద్యర్థము జపించుగాయత్రిని జపమాలాదికము చేత లెక్కింపవలయును. గృహస్థబ్రహ్మచారులు ప్రణవాదిగ గాయత్రిని జపించవలయును.

౯. గాయత్రీ మంత్రాక్షరసంఖ్య.

గాయత్రీమంత్రము " చతుర్వింశత్యక్షరా, త్రిపదా " అని చెప్పఁబడియుండుటచేత ౨౪ అక్షరములు గలది యనుట నిర్వివాదము. కాని ౨3 అక్షరములే మంత్రమునందు లెక్కకు గనఁబడుచున్నవి. ఇందులకు సమాధానమేమనఁగా పింగళాచార్యకృత వైదికఛందశ్శాస్త్రము నందుగల.

"సూ. ఇయాది పూరణః. 3. ౨

తత్రాయమర్థః— యత్ర గాయత్ర్యాది ఛందసి పాద స్యాక్షర సంఖ్యానపూర్యతే, తత్రేయాదిభిః పూరయితవ్యా యథా — "తత్సవితుర్వరేణ్యం".

ఈ సూత్ర వివరణముల ననుసరించి ప్రథమపాదమునందుగల "ణ్యం" అను అక్షరమును రెండుగా లెక్కించుకొనవలయును. లెక్కకు మాత్రమే రెండక్షరములుగా గ్రహించవలయును. గాని ఉచ్చారణమునందు "ణియం" అని పలుకగూడదు.

౧౪. హోమప్రకరణము

౧. కర్తవ్యత :—

శ్లో॥ యథాస్నానం యథా భార్యా వేదస్యాధ్యయనం యథా।
తథై వౌపాసనం దృష్టం నాతిష్ఠే త్తద్వియోగతః॥

తా॥ ప్రాతస్స్నానము, భార్యాపరిగ్రహణము, అధ్యయనము మున్నగునవి ఏప్రకారమో, అటే విధంబుగ ఔపాసనము సైతము (పెద్దలచేత) ముఖ్యవిధిగా గనుంగొనబడెను. అట్టి యౌపాసనమును విడువఁదగదు.

శ్లో॥ యోదద్యా త్కాంచనం మేరుం పృథివీంచ ససాగరామ్।
తత్సాయం ప్రాతర్హోమస్య తుల్యం భవతి వా నవా॥ ౨
— అంగిరః.

తా॥ సప్తసముద్ర సహితముగ భూదానమొనర్చినను, బంగారు కొండను దాన మిచ్చినను, అవి సాయం ప్రాతః కాలములయందు ఆచరించెడి హోమములతోఁటి సమానములయినవి కానేరవు.

"కృతాగ్నికార్యో భుంజీత వాగ్యతో గుర్వనుజ్ఞయా॥"

తా॥ బ్రహ్మచారి అగ్నికార్యమొనర్చి, గుర్వనుజ్ఞను గైకొని మౌనముగ భుజింపవలయును.

శ్లో॥ అగ్నికార్య పరిభ్రష్టా సంధ్యోపాసన వర్జితాః।
వేదంచైవా ఽధీయానా సర్వే తే వృషలా స్స్మృతాః॥ ౩

శ్లో॥ కృతదారో నైవతిష్ఠేత్ క్షణమప్యగ్నినా వినా।
తిష్ఠేతచే ద్ద్విజో వ్రాత్య స్తథాచ పతితో భవేత్॥ ౪

తా॥ బ్రహ్మచారులు సంధ్యావందన, అగ్నికార్యములు సాయం ప్రాతః కాలములందు ఆచరించవలయును. వేదాధ్యయనము గురు సన్నిధి యందు సలుపవలయును. వీనిని ఆచరించనియెడల ఆట్టివాడు వృషలుఁడగును. అనఁగా శూద్ర సమానుఁడగును.

వివాహితుఁడగు బ్రాహ్మణుఁడు క్షణకాలమైనను ఔపాసనాగ్నిని విడిచియుండరాదు. అటుల విడిచియుండునేని అతఁడు బ్రాత్యుఁడు పతితుఁడు అగును.

సంధ్యావందన - అగ్నిఉపాసన ఈ రెండును బ్రాహ్మణునకు విధించబడిన కర్మలలో ప్రథమములును అగ్రగణ్యములును అయినవి. వీని పిమ్మటనే దేవతార్చనాది యితర కర్మలు. పై రెండిటిని యావజ్జీవము ఉపాసించవలయును. బ్రాహ్మణుఁడు సంధ్యాగ్నులను విడిచి జ్ఞానహీనుఁడు దరిద్రుఁడును అగును.

౨. హోమవిధానము

సూ. సాయంప్రాత రత ఊర్ధ్వగ్ం హస్తే నైతే ఆహుతీతండులై ర్యవైర్వా జుహుయాత్॥ ఆపస్తంబః.

శ్లో॥ శ్రౌతం యత్తు స్వయంకుర్యా దన్యోఽపి స్మార్త
మాచరేత్ ।
అశక్తౌ శ్రౌత మప్యన్యః కుర్యురాచమనం తత॥
,, సంధ్యాకాలావసానేతు స్వయం హోమో విధీయతే।
హోమేయత్ ఫలముద్దిష్టం జుహ్వాత స్స్వయమేవతు॥
,, హూయమానం తదన్యేన ఫల మర్ధం ప్రపద్యతే ।
ఋత్విక్పుత్రో గురుర్భ్రాతా భాగినేయోఽథవిట్పతిః॥
శ్లో॥ ఏతైరపి హుతం యస్మా దుతంతు స్వయమేవహి ।
అన్యైశ్శత హుతా ద్ధోమా దేవ శిష్య కృతోవరః॥
,, శిష్యైశ్శతహుతా ద్ధోమా దేకః పుత్రకృతో వరః ।
పుత్రైశ్శతహుతా ద్ధోమా దేకో హ్యాత్మకృతోవరః॥

ఆపస్తంబ గృహ్యసూత్రమున—

"హస్తేనైతే ఆహుతీ తండులైర్యవైర్వా జుహుయా
త్స్థాలీ పాకవత్ దైవతమ్"

అని మొట్టమొదట చెప్పి పిదప

"సౌరీ పూర్వాహుతిః ప్రాతరిత్యేకే".

అని చెప్పియుండుటచేత కాలద్వయమునందును

"అగ్నయే స్వాహా. అగ్నయే స్విష్టకృతే స్వాహా".

అను హోమద్వయము ఆపస్తంబాభి మతమని ప్రథమమున చెప్పుట తెలియుచున్నది గావున మేము ఈదేవిధముగ వ్రాసితిమి. ప్రాతః కాలమున

"సూర్యాయస్వాహా" అనునది ప్రథమాహుతిగా కొందఱి యభిప్రాయ ముండుటచేత టిప్పణియందు దానిని ముద్రించినారము.)

తా॥ సాయం ప్రాతః కాలములయందు తండులములతో హస్తముచేత స్వయముగా హోమమొనర్పవలయును. అశక్తి మున్నగునవి కలిగిన యెడల ఋత్విక్కు, మున్నగు వారలలో ఎవ్వరైనను హోమము చేయవచ్చును. ఋత్విక్కు, పుత్రుఁడు, గురువు, సోదరుఁడు, మేనల్లుఁడు, అల్లుఁడు వీరలు హోమముచేసినను చేయవచ్చును. వీరి యభావమునందు ఇతరులయినను చేయవచ్చును. ఇతరులు చేసినదానికంటె శిష్యుఁడు చేసిన శ్రేష్ఠము. శిష్యునికంటె పుత్రుఁడు, దానికంటె తాను హోమముచేయుట శ్రేష్ఠము.

శ్లో॥ సన్నిధౌ యజమానస్య తముద్దేశే చకారసః
అసన్నిధౌతు పత్నీస్యాత్పుత్రాది స్తదనుజ్ఞయా॥
" ఉన్మాదే ప్రవసే చార్తాకుర్వీతానుజ్ఞయా వినా
అసమక్షంతు దంపత్యోః హోతవ్యం నర్త్విగాదినా॥
ద్వయో రప్యసమక్షంతు భవేద్ధుత మనర్థకమ్॥

ఇతరులు హోమము చేయునెడల యజమానుని అనుజ్ఞను గైకొని చేయవలయును. యజమానుఁడు సమీపమున లేనియెడల పత్నియొక్క అనుజ్ఞను గైకొని, చేయవలయును. రోగాద్యాపత్సమయములందు అనుజ్ఞ లేక పోయినను హోమము చేయవచ్చును. భార్యగాని భర్తగాని సమీపమున లేనప్పుడు హోమమొనర్చిన నిష్ఫలమగును.

శ్లో॥ స్వగృహ్యోక్తేన విధినా హోమంకుర్యా ద్యథావిధి।
బహులశుష్కేంధనే చాగ్నౌసుసమిద్ధే హుతాశనే॥
,, యోఽనర్చిషి జుహోత్యగ్నౌ వ్యంగారే చైవమానవః।
మందాగ్ని రామయావీచ దరిద్రశ్చ ప్రజాయతే।

అగ్ని ప్రజ్వలించుచుండగా హోమముచేయవలెను. జ్వాలలేనప్పుడు హోమముచేసినయెడల రోగియు దరిద్రుఁడునగును.

3. ప్రజ్వాలన.

సూ. నిత్యోధార్యః॥ ఆపస్తంబః

శ్లో॥ ధమనీ మంతరాకృత్వా తృణంవా కాష్ఠమేవహి।
ముఖేనాగ్నిం సమింధీత ముఖాదగ్ని రజాయత॥

ఔపాసనాగ్నిని ఆపస్తంబసూత్రుఁడు ఎల్లప్పుడు ధార్యముగనుంచుకొనవలయును. అగ్నిని ప్రజ్వలింపజేయుటకు గొట్టముతో నూదవచ్చును. కొందఱు తృణముగాని సమిధనుగాని వ్యవధానము చేసుకొని ముఖముతో నే ఊదవలయునని చెప్పెదరు.

౪. హోమముఖ్యకాలము.

ప్రాతఃకాలమందు సూర్యోదయమునను, సాయంకాలమున సూర్యాస్తమయమునకు మున్నును హోమముచేయవలయును. అనగా ఆ సమయములందు అగ్నిని ప్రణయించి సూర్యోదయాస్తోత్తరమందు సంకల్ప

పాసనయైన పిమ్మట హోమముచేయవలయును. అట్లు ప్రణయించుటకు కాల మతిక్రమించినచో, ప్రాయశ్చిత్త హోమమొనర్ప వలయును. సూర్యోదయమైన పైని పదిగడియలు (4 గంటలు) హోమమునకు ముఖ్య కాలము. ఆ పైని సాయంకాలమువఱకు గౌణకాలము. సాయంకాలమున సూర్యాస్తమయాది తొమ్మిది గడియలవఱకును (మూడున్నర గంటలు) ముఖ్యకాలము. అటుపై ప్రాతః కాలమువరకును గౌణకాలము.

౫. హోమ ముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తము.

ఔపాసన హోమసంకల్పానంతరము, పరిషేచనాంతమువరకు చేసి :- ప్రాత (సాయం) రౌపాసనహోమముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తార్థం సర్వప్రాయశ్చిత్తం కరిష్యే॥ (అని సంకల్పించి స్రువముతో ఆజ్యము గ్రహించి) ఓం భూర్భువస్సువస్స్వాహా॥ ప్రజాపతయ ఇదం నమమ॥ అని హోమముచేసి, తరువాత యథా ప్రకారము తండుల హోమము చేయవలయును.

౬. స మి ధా రో ప ణ ము.

శ్లో॥ అగ్నిసంరక్షణే యస్య శక్తిర్యది నవిద్యతే ।
సమిధ్యాత్మనివాఽరోప్య తత్తన్మంత్రైస్సదాబుధః ॥
,, హోమకాలేతు సంప్రాప్తే లౌకికాగ్నౌ వినిక్షిపేత్ ।
సమిధారోపణ పక్షే హోమో విచ్ఛిద్యతే యది॥
ఆపంచమ దినాదర్వాగూర్ధ్వాం విచ్ఛిద్యతేఽనలః ।
ఆత్మారోపణ పక్షేతు హోమోవిచ్ఛిద్యతే యది॥
ఆసప్తమ దినాదర్వా గూర్ధ్వాం విచ్ఛిద్యతేఽనలః॥

అగ్ని సంరక్షణచేయుటకు శక్తిలేనివాఁడు, అగ్నిని సమిధారోపణమును గాని, ఆత్మారోపణమునుగాని చేసుకొని హోమకాలమునందు ఆయామంత్రములచేత హోమముచేసుకొని, మఱల ఆ యా మంత్రములచేత సమిధారోపణముగాని ఆత్మారోపణముగాని చేసికొనవలయును. సమిధారోపణముచేసిన తరువాత అయిదు దినముల వఱకు మఱల హోమముచేయని

యెడల అగ్నినశించినట్లు తలంపవలయును. ఆత్మారోపణముచేసిన యెడల ఏడుదినములు హోమముచేయనియెడల అగ్నినశించినట్లు భావింపవలయును.

౭. గ్రహణ హోమములు.

సూర్యగ్రహణ, చంద్రగ్రహణ హోమములు ఆయా గ్రహణములు సంభవించినపుడు ఔపాసనాగ్నియందు, ఇందుచెప్పిన మంత్రములతోటి హోమముచేయవలయును. గ్రహణకాలమున స్నానమొనర్చి దాన హోమాదికములు గ్రహణమునకు సంబంధించినవి చేయవలయును.

౮. సమస్య హోమము

సమస్యహోమమనఁగా కలిపి హోమముచేయుట. కాలద్వయము నందును ఔపాసనమును గృహస్థాశ్రమి యవశ్యమొనర్పవలయును. కొన్ని యిబ్బందులవలన కాలద్వయమునందు ఔపాసనముచేయుటకు వలనుపడక పోవునేని, సాయమౌపాసనముచేయునపుడు సంకల్పించి, సాయమౌపాస నార్థము రెండు ఆహుతులను, ప్రాతరౌపాసనార్థము రెండు ఆహుతులను వేల్వవలయును.

౯. పక్షహోమము

పక్షహోమమున్ను ఆ పక్షమయమునందే చేయఁదగినది. ఎన్నిదినములు తనకు ఔపాసనము చేయుటకు వీలులభింపదో, ఆదినముల లెక్కించుకొని సంకల్పించవలయును. పక్షహోమము నొనర్చినను ఈ లోపల తనకు కలిగిన ఆపత్తుపోవునేని, మఱల ఆదినమునుండి యథాపూర్వముగ ఔపాసనా దికము నొనర్పవలయును. కాని పక్షహోమము చేసితిమికదా యని ఊరక యుండరాదు, సాయంకాలమునందే సమస్య పక్షహోమము లొనర్ప వలయును, కాని ప్రాతఃకాలమున దగవు. ఈ విషయములను గూర్చిన విశేషవిచారము చాల గలదుగాని గ్రంథవిస్తరభీతిచే వదలితిమి.

౧౦. బ్రహ్మయజ్ఞ ప్రకరణము

శ్లో॥ వేదమాదౌసమారభ్య తథోపర్యుపరిక్రమాత్ ।
యదధీతేఽన్వహం శక్త్యాతత్ స్వాధ్యాయం ప్రచక్షతే॥

తా॥ ప్రథమమున వేదము మొదలిడి పిదప క్రమముగ ప్రత్యహమూ కొంది చదువుట స్వాధ్యాయమని చెప్పఁబడును.

శ్లో॥ యం యం క్రతుమధీయీత తస్యతస్యాశ్నుయాత్ఫలం।
త్రిర్విత్త పూర్ణపృథివీ దానస్యఫలమశ్నుతే,

తా॥ ఆయాక్రతువునకు సంబంధించిన మంత్రముల చదువు నేని, ఆక్రతువాచరించిన నెంత ఫలమో, అట్టి ఫలమును పొందును. ధనపూర్ణమగు భూమిని మువ్మారొసంగిన ఫలమును తప్పక పొందును.

అనఁగా ప్రత్యహము ద్విజుఁడు వేదవేదాంగముల విధిగా పఠించ వలయును. కాన తదధ్యయనమునకే బ్రహ్మయజ్ఞమని పేరు. మేమీ గ్రంథమున వ్రాసిన మంత్రములను మాత్రమే మున్నూట అఱువది దినములు పఠించుచుండిన బ్రహ్మయజ్ఞంబగునని చదువరులు భ్రమింపఁగూడదు. మేమిందు ద్విజుఁడభ్యసింపవలసిన వేదవేదాంగాదికముల యొక్క మొదటి వాక్యములను మాత్ర ముదాహరించితిమి ఇదేవిధముగ నీదినమునఁ జదివిన దానికి తరువాతి భాగమును రేపును, దాని పైభాగము నా మరునాడును ఇటుల దినక్రమముగ నభ్యసించుటయే బ్రహ్మయజ్ఞము. ఇదివరకు ముద్రితమయియున్న స్మార్తానుక్రమణిక యందు అంగాధ్యయనములో మొట్ట మొదట శిక్షాధ్యయన స్థలమున

"అథశిక్షాం వ్యాఖ్యాస్యామః"

అని యున్నదిగాని, అది యుపనిషద్వాక్యమగుటచేత షడంగములలోనిదియగు శిక్షాంగము నధ్యయనము చేయుటయే ప్రశస్తమని పాణినీయ శిక్షయొక్క ఆరంభశ్లోకములను మేమీగ్రంథమున నుదాహరించితిమి. (లేనిచో అనావశ్యకమని విడుచుట తటస్థించును.) అయినను స్మార్తానుక్రమణికయందలి పాఠమిది వరలో ప్రచారముగా నున్నందున దానిని టిప్పణియందు పాఠాంతరముగా ముద్రించితిమి. నిరుక్తాధ్యయనమువందును, తద్వ్యాఖ్యాధ్యయనము నందును ఇదివరకు అచ్చుపొరబాటుచేత

"సమామ్నాయ స్సమామ్నాయః" అనియు "గ్మాః, గ్మా, జ్మా, క్ష్మా"

అనియు ముద్రణమయి యుండుటచేత, నిందు సాధుపాఠమగు

సమామ్నాయ స్సమామ్నాతః గాః, గ్మ్నా, జ్మా, క్ష్మా"

అనియే ముద్రించి, ఇదివరకు వాడుకలో కొందఱాచరించు నసాధుపాఠమిదియని టిప్పణి వ్రాసితిమి.

౧౯. దేవతార్చనము

"షట్కర్మాభిరతో నిత్యం"

అను పరాశరీయ శ్లోకవ్యాఖ్యానమున మాధవాచార్యులవారు దేవతా విచారమును గుఱించి మీమాంసచేసి, అంతమునందు

"తస్మాదవిరోధా త్ఫలప్రదో జగదీశ్వర ఏక ఏవ సర్వత్ర పూజనీయో దేవ ఇత్యల మతిప్రసంగేన"

అని చెప్పి,

సంధ్యాస్నానం జపోహోమో"

అను శ్లోక వ్యాఖ్యానమందు

యద్యపి పూర్వం మూలవచన వ్యాఖ్యానే పూజనీయో మహాదేవ ఏవేతి మహతా ప్రబంధేన ప్రపంచితః, తథాఽపి దర్శనభేద మాశ్రిత్య విష్ణుశంకరాది భేదోన విరుధ్యతే. దర్శన భేదశ్చ పురాణసారే దర్శితః".

శ్లో॥ శైవంచవైష్ణవం శాక్తం సౌరం వైనాయకం తథా।
స్కాందంచ భక్తి మాశ్రిత్య దర్శనాని షడేవహి॥".

తత్రవైష్ణవదర్శనానుసారి పూజాక్రమః ఆశ్వమేధికే దర్శితః,

అని వ్రాసి చివరను

"ఏవం వైష్ణవ దర్శనానుసారి పూజాజ్ఞాతవ్యా"

అని చెప్పి మాధవాచార్యులవారు వ్యాఖ్యానము చేసియున్నారు. పిదప శివపూజ చెప్పియున్నారు. తదంతమున,

"ఏవంశైవ దర్శనానుసారి పూజా జ్ఞాతవ్యా"

అని యుండవలయును: అది ముద్రణ లోపంబుచేత మాధవీయంబున గనంబడుట లేదు. ఇది వ్యష్టిపూజ.

ఇక సమష్టిపూజను గురించి విచారించెదము. తద్వివరమును

అథాతో మహాదేవస్యాహరహః పూజాం"

అను గ్రంథముచేత చెప్పియున్నారు. దీనిని సమష్టి పూజయని యందురు. ఈ సమష్టిపూజనే

దేవతానాంచపూజనం"

అని పరాశరులవారు చెప్పియున్నారు. వ్యష్టిపూజ పరాశరాభిమతంబయ్యోనేని

"దేవతాయాశ్చపూజనం"

అని చెప్పియుందురు. అనఁగా ఇతరులాయాలోక ప్రాప్తికై ఆయా దేవతల పూజించవచ్చునుగాని, మోక్షార్థి సమష్టిపూజ చేయవలయునని సిద్ధాంతము. మీమాంసయందు సర్వదేవతల నొకదేవతగా నుపాసించవలయునని నిర్ణయించియున్నారు. భగవద్గీతయందు.

అధ్యా ౧౨. ౧-౪ ఇట్లు చెప్పఁబడియున్నది।—

శ్లో॥ ఏవం సతత యుక్తా భ యేక్తాస్త్వాం పర్యుపాసతే।
యేచా ప్యక్షర ... వ్యక్తం తేషాంకే యోగ విత్తమాః॥

అని వికల్పించుకొని

శ్లో॥ మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే।
శ్రద్ధయా పర యోపేతా స్తేమే యుక్తతమా మతాః॥

అను శ్లోకంబుచేత వ్యష్టిపూజను చెప్పి

శ్లో॥ యే త్వక్షర మనిర్దేశ్య మవ్యక్తం పర్యుపాసతే।
సర్వత్రగ మచింత్యంచ కూటస్థ మచలం ధ్రువమ్॥

శ్లో॥ సన్నియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః।
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూత హితే రతాః॥

శంకర విజయమునందును ఆదియందు శంకరాచార్యులవారు సమష్టి పూజనే చెప్పియున్నారు. శిక్షావల్లి యందును "ప్రాణ్ం వాఇదగ్ం సర్వం" అని సమష్టి పూజాభిప్రాయమునే తెలిపియున్నారు. ఇపుడు పలువు రీ సమష్టి వ్యష్టిభేదము నెఱుంగక "హనుమత్సీతాలక్ష్మణా" అనియు "మదన గోపాల" యనియు ననుట ఎక్కువయని తలంచి పూజచేయుచున్నారు. ఎక్కువ ఫలము నొసంగునదికాన సమష్టి పూజ కష్టమైనదైనను చేయవలయును. కాల మాధవీయమునందు ప్రథమమున కాలవిచారమున పరమేశ్వరుని కొకరూపము నియతముగా లేనందున సమష్టి రూపమును ధ్యానించి కర్మ ప్రారంభించవలయునని చెప్పఁబడియున్నది.

కావున మేమా సమష్టిరూపుఁడగు మహాదేవుని పూజను ప్రథమమున వ్రాసితిమి. ఇదియే ముముక్షువున కవశ్యాచరణీయము. అయినను, కొందరి కన్యథాగా రుచించుటయు, అభిప్రాయభేద ముండుటయు. సహజమయి యుండుటచేత, మేము ద్వివిధ దేవతార్చన వివరణము నిందు ముద్రించితిమి. పాఠకు లీ విషయమును తెలిసికొని యథామతిగా ప్రవర్తింపవలయును.

పంచాయతన ప్రకరణములో శివ ప్రధానమగు స్థాపనము ననుసరించియే అష్టోత్తర శత నామములు, హోమము మొదలగునవియు వ్రాసియున్నారము. అందువలన స్మార్తానుక్రమణికయందు చెప్పిన హోమ క్రమమునకు కొంచెము పౌర్వాపర్యముగనున్నది. మొట్ట మొదటిదగు పంచాయతన దేవతార్చనము బోధాయన సూత్రోక్తమని ప్రసిద్ధికలిగి యుండుటచేత బోధాయనీయమని వ్రాపితిమి. ముద్రితబోధాయనసూత్రమునకు దీనికి పదభేదమేగాని విషయభేదము మాత్రములేదని చదువరులు గ్రహింతురుగాక. రెండవదియగు పురుషసూక్త విధాన దేవతార్చనమునఁగల అంకుశాది ముద్రల లక్షణము తెలుపుట యావశ్యకమయినను, నిట్టిముద్రలు గురుసమక్షమునఁగాని చక్కఁగ తెలియవనితలంచి, వ్రాయను పేక్షించితిమి.

౧౭. వైశ్వదేవము

శ్లో॥ వైశ్వదేవం ద్విజైఃకార్య మన్నశుద్ధ్యర్థ మాదరాత్ ।
పంచసూనాపనుత్త్యర్థం లవణై ర్వ్యంజనైః వినా ।
దేవలః॥

తా॥ బ్రాహ్మణులు అన్నశుద్ధి కొఱకును, కుట్టిన్యాది పంచవిధ దోష నివారణము కొఱకును లవణ వ్యంజనాది విహీనముగ అవశ్యము వైశ్వదేవము చేయవలయును.

శ్లో॥ సంస్కారదుష్టం విజ్ఞేయం వైశ్వదేవ వివర్జితం॥
ఏక పంక్త్యుపవిష్టశ్చ త్యక్త్వా పాత్రం గతో యది॥
క్రియాదుష్టం హి విజ్ఞేయం తదోభక్తవాణాం ద్విజన్మ
నామ్॥ స్వభావదుష్టం లశునం విప్రైస్సర్వత్ర గణ్యతే
మనుః॥

తా॥ అన్నము సంస్కార దుష్టము, క్రియాదుష్టము, స్వభావ దుష్టము అని త్రివిధము. అందు వైశ్వదేవ విహీనాన్నము సంస్కార దుష్ట మనియు, ఏక పంక్తియందు భుజించువారిలో నొక్కండు ముందుగ లేచి పోవునేని మిగిలిన యన్నము క్రియా దుష్టమనియు, లశునము (చిన్నఉల్లి) మొదలగునవి స్వభావ దుష్టమనియు చెప్పబడును.

శ్లో॥ వైశ్వదేవం పరిత్యజ్య యోభుంక్తే స ద్విజాధమః।
మహాన్తం నరకం గత్వా వృక్షో భవతి కంటకీ॥

తా॥ వైశ్వదేవముచేత సంస్కృతము కాని యన్నమును దిను బ్రాహ్మణాధముఁడు రౌరవాది నరకముల బొంది, పిదప ముండ్ల చెట్టయి పుట్టును.

శ్లో॥ బలిప్రదానకాలేతు కాకై రభి మృశేద్ద్విజః।
బలిం నిధాయ భూమౌతు ఘృతం ప్రాశ్య విశుద్ధ్యతి॥

తా॥ వాయస బలిని వేయు సమయమున కాకులు తగిలిన యెడల బలిని భూమియందు ఉంచి, ఘృత ప్రాశన మొనర్చిన పరిశుద్ధుఁడగును.

శ్లో॥ అనుద్ధృత్య బలీనశ్నన్ ప్రాణాయామాన్ షడాచరేత్
స్వయ ముద్ధరణే చేత్తు ప్రాజాపత్యం సమాచరేత్॥
స్వయ ముద్ధరణే దోషస్తస్మా దన్యైస్తు కారయేత్॥

తా॥ వైశ్వదేవబలులు ఎత్తకయే భుజించు నేని ప్రాణాయామ షట్కము ఆచరింపవలయును. స్వయముగ ఎత్తునేని, ప్రాజాపత్య మొనర్పవలయును. తాను ఎత్తుట దోషము. కాన ఇతరులచేత ఎత్తించ వలయును.

శ్లో॥ న జీవపితృకః కుర్యాత్ పితృయజ్ఞం తు కేవలమ్।
వైశ్వదేవే పితృబలిం కుర్యాదేవా విచారయన్॥

తా॥ జీవపితృకుఁడగు వతఁడు పితృయజ్ఞము చేయఁగూడదు. వైశ్వదేవమునందు పెట్టెడి పితృబలిని మాత్రము అతఁడును తప్పక పెట్ట వలయును.

౧. గృహాశ్రమి యగువాఁడు సాయం ప్రాతః కాలములయందు తప్పక వైశ్వదేవము నాచరింప వలయును. గృహాశ్రమి యింట ప్రతి నిత్యము —

౧. ఖండినీ = కూరగాయలు మున్నగునవి తఱుగుట
౨. పేషిణి = నూరుట
౩. చుల్లి = పొయ్యియందు నిప్పును రాజవేయుట
౪. ఉదకుంభీ = నీళ్లకడవ లుంచుట
౫. మార్జని = అలుకుట చిమ్ముట మొదలగునవి.

ఇవి చేయునప్పుడు క్రిమి కీటకాదులెన్నియో చచ్చుట సంభ వించును. ఈ పాపములు జరిగినగాని అన్న మేర్పడదు. కావున అట్టి పంచ సూనా పరిహారార్థము పంచయజ్ఞముల నాచరింప వలయును.

శ్లో॥ సభార్యస్తు శుచి స్స్నాతో విధినాఽఽచమ్య వాగ్యతః
ఉపవిశ్య సమిద్ధేఽగ్నౌ వైశ్వదేవం సమాచరేత్॥
,, పంచసూనా గృహస్థస్య వర్తంతేఽహరహస్తథా।
ఖండినీ పేషిణీ చుల్లీ ఉదకుంభీచ మార్జనీ॥
,, ఏతాభిర్వాహయన్విప్రో బధ్యతే వై ముహుర్ముహుః॥
ఏతాసాం పావనార్థాయ పంచయజ్ఞాః ప్రకీర్తితాః॥

౨. వైశ్వదేవ బలులను సాయం ప్రాతః కాలములయందు ఆచరింప వలయును. పంచయజ్ఞములను పగలు మాత్రమే ఆచరింపవలయును. వైశ్వదేవ మొనర్చుటచేత పవిత్రమయిన అన్నమునే దేవతానివేదనము చేయవలయును

శ్లో॥ సాయంప్రాత ర్వైశ్వదేవః కర్తవ్యో బలికర్మచ।
మహాతః పంచయజ్ఞాంస్తు దివై వేత్యాహ గౌతమః॥

,, వైశ్వదేవం విధాయాదౌ తదన్నంమంత్రసంస్కృతమ్।
దేవేభ్యశ్చ ప్రదాతవ్యం బలికర్మావసానకమ్॥

3. వైశ్వదేవ బలులను తాను పెట్టిన వానిని తాను ఎత్తకూడదు. ఆ బలులను ఎత్తనిది తాను భుజింపగూడదు. భుజించిన యెడల ఆరు ప్రాణాయామముల జేయవలయును. కావున బలులను ఇతరులచేత తీయించవలయును.

శ్లో॥ వైశ్వదేవ బలీనాంతు సదోషో దర్శ నేక్వచిత్।
స్వయముద్ధరణే దోష స్తస్మాదన్యైస్తు కారయేత్॥
అనుద్ధృత్య బలీ నశ్నన్ప్రాణాయామాన్ షడాచరేత్॥
స్వయ ముద్ధరణేచేత్తు ప్రాజాపత్యం సమాచరేత్॥

౪ వైశ్వదేవ మొనర్చిన సంస్కృతాన్నమును దేవతా నివేదనము చేయవలయును. వైశ్వదేవము చేయకమునుపు యతి భిక్షార్థియై వచ్చిన యెడల వైశ్వదేవార్థము వేఱుపాత్రయందు అన్నమును తీసియుంచి యతికి భిక్షపెట్టవలయును. పరస్థలమునకు పోయినను ఆత్మ సంస్కారార్థము వైశ్వదేవము నాచరింపవలయును.

శ్లో॥ వైశ్వదేవం విధాయాదౌ తదన్నం మంత్రసంస్కృతమ్।
దేవేభ్యశ్చ ప్రదాతవ్యం బలికర్మావసానకమ్॥

శ్లో॥ అకృతే వైశ్వదేవేతు భిక్షౌ భిక్షార్థమాగతే।
ఉద్ధృత్య వైశ్వదేవార్థ భిక్షాందత్వా విసర్జయేత్॥

ప్రోషితోఽప్యాత్మ సంస్కారం కుర్యాదేవా
విచారయన్

స్వగృహ్యోక్త విధానేన వైశ్వదేవం సమాహితః॥

౫ జీవపితృకుఁడు పితృయజ్ఞమును, అనగ్నికుఁడు దేవయజ్ఞమును చేయఁగూడదు. రాత్రులందు బలులను క్రింద నుంచవలయును. గాని పాత్రమునందుంచగూడదు. రాత్రిగాని పగలుగాని బలుల నుంచిన పిదప ఆ బలులను ఎత్తి గోవులకు పెట్టవచ్చును. నీటియందుగాని అగ్నియందు గాని ఇంటిపైనగాని వేయవలయును.

శ్లో॥ జీవతాతః పితృయజ్ఞం దేవయజ్ఞం త్వనగ్నికః।
నకుర్వీతేతరాన్ యజ్ఞా కుర్వీత విధిపూర్వకమ్॥
నిశ్యప్యుర్వ్యాం బలీన్ దద్యా న్నైవ పాత్రాంతరే
క్వచిత్।
ఉద్ధృత్య గోఽగ్నివిప్రాప్సుక్షిపే ద్వోపరి సద్మనామ్॥

౬ (౧) బలులు :— వైశ్వదేవమునందు పలువిధములగు భేదములు గనంబడుచున్నవి.

కొందఱు రాత్రులయందు పదాహుతులను మాత్రమే హోమము చేసి, నక్తబలిని వేసెదరు. కాని,

శ్లో॥ సాయం ప్రాతర్వైశ్వదేవః కర్తవ్యో బలికర్మచ।
మహతః పంచయజ్ఞాన్ తు దివై వేత్యాహ గౌతమః॥

ఈ విషయమును గుఱించి శ్రీ విజయరామశాస్త్రులవారు ప్రమాణములు చక్కఁగ దెలుపుచునొక పత్రికను విపులముగ వ్రాసియున్నారు. మేమీ గ్రంథమునందే ఆ పత్రిక నుదహరించుట యుచితమైనను, గ్రంథవిస్తరమిదివరకే అయినందున, ప్రకృతమున మానితిమి. దానిని మా చిదానందాశ్రమ గ్రంథమాలయందు ప్రత్యేకముగా వైశ్వదేవమును, తదాచరణమును బోధించు విధులను గుఱించి యొక గ్రంథమును ప్రకటింపఁదలఁచినారము. కనుక దానియందా పత్రికను ఆ మాలాంతము ప్రకటించెదము.

అని యుండుటచేత రాత్రులయందు పంచయజ్ఞములను మాత్రమే చేయనక్కఱలేదు కాని, ఆ రౌద్రాంతము బలులనుంచి నక్తబలిని వేయవలయును.

(౨) ఇచట మనముచేయు వైశ్వదేవ మంత్రము లెచ్చటివియను విషయము నొకింత చర్చించిననేగాని, విషయము చక్కగ బోధపడదు. ఏకాగ్నికాండయొక్క ఆదియందు వైశ్వదేవకాండయను పేర కొన్ని మంత్రములను గనంబఱచి, హరదత్తాచార్యుడు వ్యాఖ్యానము చేసియున్నాడు. కాని మనము చేయు ఆచరణమంతయు నారాయణానువాకమున ఆంధ్రపాఠమున చెప్పిన వైశ్వదేవ మంత్రముల ననుసరించియే చేయుచున్నటుల గోచరంబయ్యెడిని. ఏలయనగా, ఏకాగ్నికాండయందు చెప్పిన మంత్రములలో అగ్రదానమును గుఱించి చెప్పెడి మంత్రములే గనంబడవు. దేవయజ్ఞాదికమునకు మనమిప్పుడు హోమము చేయుచున్న "దేవేభ్యస్స్వాహా, పితృభ్యస్స్వధాఽస్తు, భూతేభ్యోనమః" మొదలగునవియు లేవు. ఇవి యన్నియు నారాయణ ప్రశ్నమునందు ఆంధ్రపాఠమునందున్నవి. కావున ఈ మంత్రముల ననుసరించియే ఆపస్తంబులు వైశ్వదేవవిధిని ధర్మసూత్రమున చెప్పిరనియు తోచుచున్నది. ఏకాగ్నికాండ యొక్క మొదట చెప్పిన మంత్రముల ననుసరించియే, సూత్రమున వినియోగము చెప్పినేని 'ఉత్తమేన వైహాయసం' అని చెప్పనక్కఱలేదనియు, 'ఉత్తరేణ వైహాయసం' అనియే చెప్పియుందురనియు, "ఉత్తమేన వైహాయసం" అని చెప్పియుండుటచేత వినియోగము చెప్పిన రుద్రబలి తరువాత వైహాయసబలికంటె పూర్వము కొన్ని బలులున్నవి యనునది సూచించుచున్నదనియు, పలువురు విద్వాంసులు చెప్పెదరు. ఏకాగ్నికాండయొక్క మొదట చెప్పిన మంత్రపాఠము ననుసరించియే ఆపస్తంబుడు ప్రయోగము చెప్పెనని వాదించువారలును, దేవయజ్ఞాదికమునకును, అగ్రదానమునకును నారాయణ ప్రశ్నస్థ మంత్రములనే గైకొనుచున్నారు. ఇందలి బలాబలములు తెలుపుటకీనిదర్శనమే చాలునుగదా.

(3) ఇందువలన నారాయణ ప్రశ్నము ననుసరించిన పాఠమే యాచరణమున ప్రచుర ప్రచారము గలదైనటుల నిదర్శనముల గనంబఱిచి

తిమిగదా. ఆయనను ఆంగ చెప్పిన బ్రహ్మయజ్ఞమును మాత్రము కొందఱా చరించుటలేదు. అందులకు సమాధానము బ్రహ్మయజ్ఞము (అనగా స్వాధ్యాయ బ్రహ్మయజ్ఞము) మనము చేయుచున్నారము. కావున మఱల బ్రహ్మయజ్ఞము చేయనక్కరలేదని చెప్పెదరు. కాని ఆ బ్రహ్మయజ్ఞమునకును దీనికిని సంబంధములేదని తోచుచున్నది. దేవతార్చన మొనర్చినను దేవయజ్ఞము చేయుచుండుటలేదా ? ఇటులనే పితృ, భూత, మనుష్య యజ్ఞముల సంగ్రహ రూపముగ చేయుచు బ్రహ్మయజ్ఞమును విడుచుటకు గల కారణము దురూహ్యము. నారాయణ ప్రశ్నమున "ప్రజాపతయే స్వాహా" అని యుండుటచేతనే ఇటుల తర్కించుటకు ముఖ్యమగు నాధారము కలిగినది. అగ్నిసమీపమున పంచయజ్ఞముల నొనర్పవలయునని మనుస్మృతి యందు —

శ్లో॥ వైవాహికాగ్నౌ కుర్వీత గార్హ్యం కర్మయథావిధి।
పంచయజ్ఞ విధానంచ పంక్తిం చాన్వాహికీం ద్విజః॥

అని 3 వ అధ్యాయ ౬౭ వ శ్లోకమున చెప్పఁబడియున్నది. కావున మనుష్య యజ్ఞానంతరమున "ప్రజాపతయే స్వాహా" అను మంత్రముచేత బ్రహ్మయజ్ఞము చేయవలయుననుట శాస్త్రీయ సిద్ధాంతమని నొక్కి చెప్పక తప్పదు.

౪ వైశ్వదేవ భాగముల విభజించుటలో రాత్రుల యందందఱు రెండు భాగములుగనే విభజించెదరు కాని పగలు మాత్రము మతాంతరము కలదు.

౫ షడాహుతులయందు "సోమాయస్వాహా" అను బలిని కలిపికొందఱు చేయుచు స్విష్టకృత్తును లెక్కించ నక్కరలేదని చెప్పెదరుగాని, యటులయిన "అగ్నయేస్వాహా" అనునదియు లెక్కించుకొనవలసిన యవసరముండదు. ఈ రెండును సామాన్యముగ గృహ్యకర్మలయందు వచ్చుచుండును గదా. అటులయిన యెడల షడాహుతులను మాటకు వ్యతిరేకమువచ్చును. కనుక "సోమాయస్వాహా" అనునది షడాహుతులయందు చేర్చినచో "షడాహుతులు" అనుటకు విరోధము సంభవించును కనుక విడువవలయును.

౭ వైశ్వదేవమున "ధర్మాయస్వాహా" మొదలు "నమోరుద్రాయ పశుపతయేస్వాహా" అను వఱకు గల బలులను ఆయా తావులందు పెట్టుట ముఖ్యకల్పమని తోఁచుచున్నది. కాని అసాకర్యమనియో మఱేకలంపులోడనో అను కల్పముగ అగ్నిసమీపమున పెట్టుటయే సంప్రదాయమైయున్నది. కావున ఈ నిత్యకర్మాష్టక గ్రంథమున వైశ్వదేవ ప్రకరణాంతమున వేసిన చక్రము ననుసరించి అగ్నిసమీపముననే బలుల నుంచవలయును.

౮ రాత్రులందు వైశ్వదేవము రుద్రబలివరకు నొనర్చి "యేభూతాః" అను మంత్రము చెప్పి నక్తబలిని ఉంచవలయును. ఆ నక్తబలిని భూమియందుంచకూడదు.

విధుర వైశ్వదేవము

సంస్కార విహీనమగు నన్నమును భుజించుట దూష్యము. కావున విధురుఁడును వైశ్వదేవము నొనర్చియే భుజించవలయును. విధురునకు భార్య యుండదు. కావున ఔపాసనాగ్ని యుండదు. వైశ్వదేవము నితఁడు లౌకికాగ్నియందు సలుపవలయును. అనగ్నికుఁడు దేవయజ్ఞము చేయవలను పడనందున, అతఁడు దేవయజ్ఞమును విడిచి, తక్కిన యితర యజ్ఞములను మాత్రము చేయవలయును. శాకల మంత్రములతో విధురుఁడు వైశ్వదేవమును చేయవలయునని ధర్మశాస్త్రములందుంటచుచే, ఇందు చెప్పిన ౧౦ హోమములను లౌకికాగ్నియందు వ్రేల్చవలయును. విధురులకు అగ్నిహోత్రాద్యాచరణమును గూర్చియు ఒక విధముగ చెప్పియున్నది కాని, గ్రంథ విస్తరభీతిచే ఈ విషయము నింతటితో విరమించుచున్నాను.

౧౮. స్థాలీపాక పరిత్యాగ ప్రాయశ్చిత్తము

ప్రతిమాసమునందును శుక్ల కృష్ణ పక్ష ప్రతిపదుల యందు స్థాలీపాకము నొనర్పవలయును. అట్లు చేయుటవిధి. ఒకవేళ పాడ్యమినాడు స్థాలీపాకమొనర్చుటకు వలను పడనిచో, అష్టమికి లోపల నొకానొక దినమున, యథాప్రకారము సంకల్పమొనర్చి స్థాలీపాకముచేయుచు, ఆజ్యభాగాంతమున "మనోజ్యోతి". "అయాశ్చ" "యదస్మిన్"

"స్వస్తిన ఇంద్ర" అను నాలుగుహోమములు ప్రుతమున్తేత ప్రుతుల్నందు నాలుగుపర్యాయము లాజ్యము గ్రహించి చేసి, తరువాత యథాప్రకారము స్థాలీపాకకృత్యము జరిపించవలయును.

౧. అష్టమిదాటుసేని తరువాత వచ్చెడి పాడ్యమినాడు స్థాలీపాకముచేయుచు, స్థాలినుండి హవిస్సును గ్రహించి,

౧. అగ్నయేస్వాహా।

౨. అగ్నయే పథికృతేస్వాహా।

౩. అగ్నయే స్విష్టకృతేస్వాహా।

అని మూడు మంత్రములతో హోమము చేయవలయును.

౨. రెండు స్థాలీపాకము లతిక్రమించుసేని తరువాత వచ్చెడి పాడ్యమినాడు స్థాలీపాకముచేయుచు హవిస్సును గ్రహించి,

౧ అగ్నయే స్వాహా

౨. అగ్నయే పథికృతే స్వాహా

౩. అగ్నయే వైశ్వానరాయ స్వాహా

౪. అగ్నయే స్విష్టకృతే స్వాహా

అని నాలుగుహోమముల స్థాలినుండి గ్రహించి చేయవలయును.

స్థాలీపాకములు మూడతిక్రమించునేని పునరాధేయ మొనర్చి అగ్నిదార్యార్థము తంతుమతీ స్థాలీపాకము సలుప వలయును.

ఒక స్థాలీపాక మతిక్రమించునేని యిటు సంకల్పించ వలయును.

౧. ఆచమ్య, ప్రాణానాయమ్య। ఏవం ... ప్రీత్యర్థం... ఏనాం తథాం పాథికృతేన పౌర్ణమాసే (దార్శికే) నాగ్నేయేన స్థాలీపాకేన యక్ష్యమాణోయక్ష్యే॥

అనియు,

రెండు స్థాలీపాకము లతిక్రమించునేని,

౨. ఆచమ్య ... వైశ్వానరేణాగ్నేయేన స్థాలీపాకేన సద్యో యాజయిష్యే.

అనియు సంకల్పించవలయును.

౧౯. భోజనవిధి.

ఇందు చిత్రగుప్తబలులు మేము ౩ అని వ్రాసితిమి. కొందఱు చిత్రాయనమః । చిత్రగుప్తాయనమః ॥ భూతేభ్యోనమః । యమాయనమః । ధర్మరాజాయనమః । అని ౫ బలులుపెట్టెదరు ప్రాణాహుతులను ప్రాగాది క్రమముగ ౪ ఆహుతులను, ౫ వది మధ్యభాగమునుండియు గ్రహించునది.

౧

౨౦. యజ్ఞోపవీత విషయము.

జీర్ణోపవీత విసర్జన విషయమయి "పవిత్రవంత మతి జీర్ణవంతం వేదాంత వేద్యం పరబ్రహ్మరూపం । ఆయుష్యమగ్ర్యం ప్రతిముచశుభ్రం జీర్ణోపవీతం విసృజంతు తేజః॥" అను శ్లోకమును చదివెదరుకాని, మాకీవిషయమయి ఇదియేయుక్తము, ఇది కాదు, అను నిశ్చయమింతవరకు లేమిని, యథాసంభవముగగాని, యథేష్టముగగాని గ్రహించు విషయము పాఠకులకు వదలితిమి.

౨౧. నిత్యకర్మానుక్రమణిక.

బ్రాహ్మణుడు

౧. సూర్యోదయమునకు ముందు ౪ గు గంటలపుడు మేల్కొని

౨. భగవంతుని ప్రార్థించి, ప్రాతస్స్మరణము చేసి-

౩. శుభవస్తు సందర్శనముచేసి

౪. ఇలువెడలి మలమూత్రముల విడిచి, దన్తధావనము చేసికొని, ముఖమార్జనముచేసి,

౧. స్నానముచేసి

౫. శుభ్రవస్త్రమును గట్టికొని

౬. జలముచేత నూర్ధ్వపుండ్రముధరించి,

౨. సంధ్యావందనము తర్పణాంతముచేసి,

౭. మృత్తికచేత నూర్ధ్వ పుండ్రముధరించి

౩. గాయత్రీజపమును సూర్యోపస్థానమునుచేసి,

౪. నిత్యోపాసనము సలిపి, పిదప భస్మధారణమును చేసి,

౫. బ్రహ్మయజ్ఞమును పితృతర్పణమును చేయవలయును.

౬. దేవతార్చనముచేసి, వంటయయిన పిదప

౭. వైశ్వదేవముచేసి, తదన్నమును దేవతానివేదనముచేసి,

౮. చన్దనముతో పుండ్రమును ధరించి,

౮. అతిథితోగూడి భుజించవలయును. పిదప నభీష్టదేవతాస్మరణముచేసి, తామ్బూలము వేసికొని, ఇతిహాసాదుల పఠింపవలయును. సాయంకాలమున సంధ్యోపాసన వైశ్వదేవములొనర్చి, భోజనమొనర్చి తామ్బూలము వేసికొని శయనించవలయును.

గ్రంథఉపోద్ఘాతమున ఆయాసందర్భములలో పీనిని చేర్చి పఠించునది

౧. ఊర్ధ్వపుండ్రధారణ: — (చూ. పు. 58 ఉపోద్ఘాతము)

శ్లో॥ శ్యామలం శాంతికరం ప్రోక్తం రక్తం వశ్యకరం తథా।
శ్రీకరం పీత మిత్యాహుః శ్వేతంమోక్షప్రదంశుభమ్॥౧

తా॥ నల్లమన్ను శాంతికరము. ఎర్రమన్ను వశ్యకరము. గోపీచందనము (పచ్చమన్ను) లక్ష్మీకరము. తెల్లమన్ను మోక్షప్రదము. కావుననే స్మార్తులమగు మనకు శ్వేతమృత్తికను ధరించుట ప్రశస్తము.

శ్లో॥ బ్రాహ్మణస్య విశేషేణ కల్పితాఽనామికా స్మృతా।
అంగుష్ఠశ్చైవ రాజ్ఞాంతు తర్జనీ విశపవచ॥ ౨
శూద్రస్య మధ్యమాప్రోక్తా సర్వేషాంవాహ్యానామికా॥
(స్మృతిరత్నమహోదధౌ)

తా॥ బ్రాహ్మణుడనామిక చేతను, క్షత్రియుడంగుష్ఠము చేతను, వైశ్యుడు తర్జనిచేతను, శూద్రుడునడిమివ్రేలి చేతను ఊర్ధ్వపుండ్రముధరించవలయును. అన్నివర్ణులవారును అనామికచేత ధరించవచ్చును.

౨. భస్మధారణ :—

శ్లో॥ సర్వభస్మాగ్నిహోత్రాంతే ధార్యమేవాగ్నిహోత్రిభిః।
అనాహితాగ్నే బ్రాహ్మఖ్యమౌపాసన సముద్భవమ్॥౧
,, ఔపాసనాగ్నిజం బ్రాహ్మం సర్వభస్మతువైష్ణవమ్।
సర్వభస్మపరంబ్రహ్మ ద్వయం సంసార తారకమ్। ౨
,, తయోరన్యతర త్సేవ్యం సంసారభయ భీరుణా। ౩

తా॥ ఆహితాగ్నులగువారు అగ్నిహోత్రములయిన తరువాత సర్వమను నా భస్మను ధరించవలయును. అనాహితాగ్నులగువారు నిత్యోపాసనానంతరమున బ్రాహ్మమను నాభస్మను ధరించవలయును.

ఉపాసనాగ్నివలనగలిగిన భస్మము బ్రాహ్మము. సర్వభస్మ వైష్ణవము. సర్వభస్మపరబ్రహ్మము. ఈ రెండును సంసారతారకములు, కనుక సంసార భయభీరువగువాడు ఈ రెండింట నేదేని ధరించవలయును.

శ్లో॥ మధ్యమానామికాంగుష్ఠైర్లలాటే యత్త్రిపుండ్రకం।
తత్త్రిపుండ్రం భవేచ్ఛ్రేష్ఠం మహాపాతకనాశనమ్॥
మధ్యమానామికాంగుష్ఠై రనులోమ విలోమతః॥ ౧౫
" అతిహ్రస్వం మృత్యుదంచ అతిదీర్ఘం తపః క్షయః।
నేత్రయుగ్మప్రమాణేన త్రిపుండ్రం ధారయేద్ద్విజః॥ ౨౫
" షడంగుళ ప్రమాణంతు బ్రాహ్మణానాం త్రిపుండ్రకం।
నృపాణాం చతురంగుళ్యం వైశ్యానాంచద్వ్యంగుళమ్ ౩౫
శూద్రాణామథసర్వేషా మేకాంగుళ్యం త్రిపుండ్రకమ్॥ ౪

— (బ్రహ్మోత్తరఖండే)

తా॥ నడిమివ్రేలు అనామిక బొటనవ్రేలు ఈ మూటితోను త్రిపుండ్రము ధరించునది. తర్జనితగులరాదు. మధ్యమానామికలతో ననులోమముగనూర్ధ్వ అధోరేఖలను, అనదుమను అంగుష్ఠముతో విలోమముగ మధ్యరేఖను ధరించునది. ఈ త్రిపుండ్రమతిహ్రస్వమైన యెడల మృత్యుప్రదము. అతిదీర్ఘమైనచో తపః క్షయకరము. అందువలన రెండు కనుకొనలవరకునుండు నంతటిగా నుండవలయును. బ్రాహ్మణుడు ౬ అంగుళములు, క్షత్రియుడు ౪ అంగుళములు, వైశ్యుడు ౨ అంగుళములు శూద్రుడు ఒక అంగుళము పొడవుగ ధరించవలయును.

3. స్వరవివరణము (చూ. పు. 27, 28, ఉపోద్ఘాతము)

ఈ గ్రంధమున ఉపోద్ఘాతములో 27, 28 పుటలందు వ్రాయబడిన "స్వరవివరణ"మునకు ఈ క్రింది పంక్తులు చేర్చి చదువుకొనవలయును:—

దీర్ఘాక్షరంబుపై స్వరితముండి, దానికి సంయుక్తాక్షరముగాని, విసర్గంబుగాని పరంబయినప్పుడును, లేక అది వాక్యాంతమయినప్పుడును స్వరితమును కొంచముధికముగ పలుకవలయును. దానినే దీర్ఘస్వరిత మనియెదరు. విసరము సంయుక్తాక్షరము పరమగునపుడు ఉదాహరణము :—

" విష్ణోః పృష్ఠ మసి విష్ణోశ్శ్నప్త్రే్సో "

అను (యీ గ్రంథము 14 వ పుటలో) చోట విష్ణోః అను పదమునకు చివర విసర్గముండుటచేత 'ష్ణోః' అను అక్షరమునకు దీర్ఘస్వరితము. 'స్థో' అను అక్షరము సంయుక్తాక్షరమురమగుట చేత తత్పూర్వమునందుండు 'ప్త్రే' అను అక్షరమునకుదీర్ఘస్వరిత మని ఎఱుంగవలయును.

వాక్యాంతమందు దీర్ఘాక్షరమునకు స్వరితమున్నచో దీర్ఘస్వరితముగా పలుకవలయుననుట కుదాహరణము :—

" ఆత్మానం పునతే సదా " అని (ఈ గ్రంథ 6 వ పుట) అను చోట 'దా' అను అక్షరము దీర్ఘాక్షరమయివాక్యాంతమునందుండుటచేతను దానిపైన స్వరితముండుటచేతను, ఆస్వరితము దీర్ఘస్వరితముగా పలుకబడును.

ఈ పైచెప్పిన నియమము తైత్తిరీయసంహితకును, బ్రాహ్మణమునకును, ఆరణ్యకమునకును అని ఎఱుంగవలయును. ఋగ్వేదములోని మంత్రములకు దీర్ఘాక్షరంబుపైనను న్నస్వరితమునుగూడదీర్ఘస్వరితముగనేఉచ్చరించవలయును.

ఉదాహరణ:"అతో దేవాఅవన్తునో యతో విష్ణుర్విచక్రమే"

(ఈ గ్రంథము 15 వ పుట) ఇందు 'తో' అను అక్షరము దీర్ఘాక్షరమగుటచేత దానిని దీర్ఘస్వరితముగ బలుకవలయును. 'ష్ణు' అను అక్షరము గుర్వక్షరము. అయినను దీర్ఘాక్షరము కాదు కావున స్వరితముగనే పలుకవలయును.

౨౨. శయనవిధి

1. ప్రాతఃకాలమున నిదుర మేల్కొనగనే భగవచ్చింతన నెటుల నొనర్పవలయునో, నిదురింపఁబోవు ముందు సైతము భగవత్స్మరణ మొనర్ప వలయును. విషయాలోచన తగదు. నిర్మలమైన మనస్సుగలవాడై శయనించవలయును.

2. స్వగృహమున ప్రాక్శిరముగను, శ్వశురగృహమున దక్షిణ శిరముగను, ప్రవాసమున పశ్చిమ శిరముగను శయనించ వలయును. ఉత్తర శిరస్సు కలిగి ఎన్నడును శయనించరాదు.

3. తలకు నూనె నంటుకొని తలకుపోసికొనక నిద్రించ కూడదు. దీక్షితుఁడు కానివాఁడు కృష్ణాజినమున నిద్రించ కూడదు. తడిబట్ట కట్టుకొని పరుండరాదు. మోదుగ, మఱ్ఱి, నేరేడు, జువ్వి, రావి, మేడి, అను వృక్ష సంబంధమగు కట్టెతో జేయఁబడిన మంచముపై నిదురించరాదు. కాలిన మంచమందు గాని, బాలురు జలము శత్రువులు వీరి మధ్యయందుగాని, ధాన్యమందుగాని, గోవులు అగ్ని గురువులు వీరికి ఉపరిస్థలమందుగాని, పదార్థము నమలుచు నోటి యందుంచుకొని గాని శయనించరాదు. మేము ముద్రించ

మున్న సదాచారమను గ్రంథమున విశేష వివరములు గనదగును.

౨3. ప్రాతః స్మరణము

ప్రాతః స్మరణ మిట్లు చేయవలయునను విధానము స్థూలముగనిందు వ్రాయబడుచున్నది. కాని యది వారి వారి చిత్త సంస్కృతియు, వారి వారి నిష్టదైవముల ననుసరించి మార్చుకొని చేయదగును. కొందరు బాహ్యారాధన ప్రియులు, కొందరు అంతర్ముఖారాధన ప్రియులు నుందురు. బాహ్యారాధన ప్రియులగు వారు వారి యిష్టదేవతా స్వరూపమును తమయెదుట రూపభావనచేసి ధ్యానించవలయును. అంతర్ముఖారాధకులు తమశరీరమున మూలాధారమునుండి సహస్రార కమలము వరకుగల సుషుమ్నా నాడి నాశ్రయించి యుండు షట్చక్రభావనచేసి, అందు తమయిష్టదేవత నారాధించవలయును. ఎట్లు చేసినను, స్థిరచిత్తముతో చేయు మానసిక ధ్యానము ప్రధానము. కీర్తనలు పద్యములు బాహ్యముగా పఠించుట మానసికధ్యానమువలెఫలము నీయజాలదు. కనుక మానసికముగాచేయు ధ్యానము ప్రశస్తము.

ధ్యానక్రమము

౧. ఉషః కాలమున నిదురనుండి మేల్కొన వలయును. అనగా సుమారు నాలుగు, నాలుగున్నర గంటలప్పుడు మేల్కొని స్థిరముగా కూర్చుండి - దేహకారకులైన మాతాపితరుల సంస్మరించి,

౨. పిమ్మట జ్ఞానప్రసాద మొనర్చిన గురువును ధ్యానించి,

3. తదుపరి యిష్టదైవమును స్మరించవలయును. ధ్యానానంతరము భూమిని ప్రార్థించి, శ్వాసయుక్తమగు పాదమును భూమిపైనునిచి, పడక దిగవలెను.

౪. శుభవస్తు సందర్శనముచేసి,

౫. కాలకృత్యముల దీర్చుకొని, స్నానాది కర్మల నాచరించవలయును.

పై మూడవ అంశమున చెప్పబడిన భూ ప్రార్థనకు శ్లోకము మాత్ర మిందు వ్రాయబడుచున్నది. ప్రాతః స్మరణ శ్లోకములు అనేకముగా నుండుటచే నిందు వ్రాయలేదు. వివిధ దేవతలనుగూర్చిన ధ్యానశ్లోకములు మాచే ప్రకటింపబడు. "సదాచార"మను గ్రంథమున గాంచనగును. భూప్రార్థన:-

శ్లో॥ సముద్రమేఖలే దేవి! పర్వత స్తనమండలే!!
విష్ణుపత్ని! నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే॥

సాధనపంచకము

ఇందు శ్రీమచ్ఛంకరభగవత్పాదులు, శ్రేయముగోరు మానవుడెట్లు ప్రవర్తించుకొన వలయునో ఉపదేశించి యున్నారు. వేదాధ్యయనముతో నారంభించి, నిష్కామముగా వైదిక కర్మానుష్ఠానము నాచరించుచు, బ్రహ్మనిష్ఠుడై తుదకు బ్రహ్మ సాయుజ్యమునొందు మార్గమిందు బోధింపబడినది. ఈ శ్లోకములందలి భావమును అనుదినము స్మరించుచు, ఆ విధముగా సాధనచేయువాడు ముక్తుడగును. గ్రంథవిస్తరభీతిచే నర్థములనిట వ్రాయలేదు.

శ్లో॥ వేదోనిత్య మధీయతాం, తదుదితం కర్మస్వనుష్ఠీయతామ్।
తేనేశస్య విధీయతా మపచితిః, కామ్యేమతి స్త్యజ్యతామ్।
పాపౌఘః పరిధూయతాం, భవసుఖే దోషోఽను సన్ధీయతామ్
ఆత్మేచ్ఛా వ్యవసీయతాం, నిజగృహా త్తూర్ణం వినిర్గమ్యతామ్॥ ౧

శ్లో॥ సంగస్సత్సు విధీయతాం, భగవతో భక్తిర్దృఢాధీయతామ్
శాన్త్యాదిః పరిచీయతాం, దృఢతరం కర్మాశు సన్త్యజ్యతామ్।
సద్విద్వా నుపసర్ప్యతాం, ప్రతిదినం తత్పాదుకే సేవ్యతామ్
బ్రహ్మైవాక్షర మర్థ్యతాం, శ్రుతి శిరోవాక్యం సమాకర్ణ్యతామ్॥ ౨

శ్లో॥ వాక్యార్థశ్చ విచార్యతాం, శ్రుతిశిరః పక్షః సమాశ్రీయతామ్
దుస్తర్కాత్సు విరమ్యతాం, శ్రుతిమత స్తర్కోఽను సంధీయతామ్।
బ్రహ్మైవాస్మి విభావ్యతా, మహరహో గర్వః పరిత్యజ్యతామ్
దేహోఽహమ్మతిరుజ్ఝ్యతాం, బుధజనైర్వాదః పరిత్యజ్యతామ్॥ ౩

శ్లో॥ క్షుద్వ్యాధిశ్చ చికిత్స్యతాం, ప్రతిదినం భిక్షౌషధం భుజ్యతామ్
స్వాద్వన్నం నచయాచ్యతాం, విధివశా త్ప్రాప్తేన సంతుష్యతామ్।
శీతోష్ణాది విషహ్యతాం, నతు వృథావాక్యం సముచ్చార్యతామ్
ఔదాసీన్య మభీప్స్యతాం, జనకృపా - నైష్ఠుర్య ముత్సృజ్యతామ్॥ ౪

శ్లో॥ ఏకాన్తే సుఖమాస్యతాం, పరతరే చేతస్సమాధీయతామ్
పూర్ణాత్మాను సమీక్ష్యతాం, జగదిదం తద్బాధితం దృశ్యతామ్।
ప్రాక్కర్మ ప్రవిలాప్యతాం, చితిబలా న్నాప్యుత్తరే శ్లిష్యతామ్
ప్రారబ్ధం త్విహభుజ్యతా మథపరం బ్రహ్మాత్మ నాస్థీయతామ్॥ ౫

శ్లో॥ యః శ్లోక పంచకమిదం పఠతే మనుష్యః
సంచిన్తయ త్యనుదినం స్థిరతా ముపేత్య।
తస్యాశు సంసృతి దవానల తీవ్రఘోర
తాపః ప్రశాన్త ముపయాతి చితి ప్రభావాత్॥

౧. స్నానప్రకరణము

శ్రీగురుభ్యోనమః హరిః ఓమ్.

శ్లో॥ సుధాకరకరోన్బుద్ధ పయోఽబ్ధి లహరీనిభాః ।
చిదానన్దయతీన్ద్రాగ్రిణా కటాక్షాః పాన్తుమాం సదా।

గఙ్గాధ్యానపురస్సరం గఙ్గామ్ప్రవిశ్య,

(ఈ క్రిందఁ జెప్పఁబోవు గఙ్గాధ్యానమునొనర్చుచు నీటియందు ప్రవేశించి)

గఙ్గాధ్యానశ్లోకాః.

౧. గఙ్గా గఙ్గేతి యో బ్రూయాద్యోజనానాం శతైరపి।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి॥ ౧
అమ్బ! త్వద్దర్శనాన్ముక్తిర్న జానే స్నానజం ఫలమ్।
స్వర్గారోహణసోపానే! మహాపుణ్యతరఙ్గిణి!॥ ౨
విశ్వేశం కేశవం ఢుణ్ఢిం దణ్డపాణిం చ భైరవమ్।
వన్దే కాశీం గుహాం గఙ్గాం భవానీం మణికర్ణికామ్॥ ౩
అతితీక్ష్ణ మహాకాయ కల్పాన్తదహనోపమ।
భైరవాయ నమస్తుభ్యమనుజ్ఞాన్దాతుమర్హసి॥ ౪
త్వం రాజా సర్వతీర్థానాన్త్వమేవ జగతః పితా।
యాచితో దేహి మే తీర్థం సర్వపాపాపనుత్తయే॥ ౫
యోఽసౌ సర్వగతో విష్ణుశ్చిత్స్వరూపీ నిరఞ్జనః। —
స ఏవ ద్రవరూపేణ గఙ్గామ్భో నాత్ర సంశయః॥ ౬
నన్దినీ నలినీ సీతా మాలినీచ మహాపగా।
విష్ణుపాదాబ్జసమ్భూతా గఙ్గా త్రిపథగామినీ॥ ౭

భాగీరథీ భోగవతీ జాహ్నవీ త్రిదశేశ్వరీ।
ద్వాదశైతాని నామాని యత్రయత్ర జలాశయే॥ ౮
స్నానకాలే పఠే న్నిత్యం మహాపాతకనాశనమ్॥ ౮౫.

స్నానవిధానవివరణమ్.

నాభిమాత్రజలేస్థిత్వా, శిఖాం ద్విధా విధాయ, నిరుద్ధ కర్ణనాసః,

(బొడ్డులోఁతు నీటనిలిచి, సిగను రెండుగా విడఁదీసి, చెవులు ముక్కు మూసికొని,)

త్రిరాప్లుత్య, ఆచమ్య, శిఖాం బధ్వా, *(దేహంప్రక్షాళ్య)

(ముమ్మాఱు మునిఁగి † (పురాణ) ఆచమనముచేసి సిగ ముడివైచికొని శరీర మలిన శోధనము చేసికొని)

౧. సఙ్కల్పః

పునరాచామేత్, ప్రాణానాయమ్య;

మరల స్మృత్యాచమనము చేయవలయును. ‡ (ప్రాణాయామముచేసి,)

శుభే శోభనే ముహూర్తే... .. .. ప్రీత్యర్థం ప్రాతస్స్నానమహంకరిష్యే॥ § ఇతిసఙ్కల్ప్య, హిరణ్యశృఙ్గమితి సూక్తం జపేత్ :—

(ఈతీరున సంకల్పించి, "హిరణ్యశృఙ్గం" అనునీక్రిందవ్రాయఁబోవు సూక్తమును జపించవలయును.)

---

* వినియోగమునిమిత్తమిట్టివాక్యములుచేర్చినారము.

† ఈపురాణాచమనవివరణము ఉపోద్ఘాతములో చూడుము.

‡ దీనివివరణము ఉపోద్ఘాతములో చూడుము

ఈవిషయము ఉపోద్ఘాతములో చూడుము.

సఙ్కల్పించుతావులయందు అనామికాఙ్గుళితో జలముస్పృశించుట సంప్రదాయము.

౨. సూక్తపఠనమ్.

౨. హిరణ్యశృఙ్గం వరుణం ప్రపద్యే తీర్థం మే దేహి యాచితః। యన్మయా భుక్తమసాధూనాం పాపేభ్యశ్చ ప్రతిగ్రహః। యన్మే మనసా వాచా కర్మణా వా దుష్కృతం కృతమ్। తన్న ఇన్ద్రో వరుణో బృహస్పతి స్సవితా చ పునన్తు పునః పునః॥

3. మార్జనమ్

తతో మార్జయేత్ :—

(ఈ చెప్పఁబోవు మన్త్రములచేత మార్జనము చేసికొనవలయును.)

3. ఆపో హి ష్ఠా మయోభువ స్తా న ఊర్జేదధాతన। మహే రణాయ చక్షసే।౧। యో వశ్శివతమో రస స్తస్య భాజయతేహ నః। ఉశతీరివ మాతరః॥ ౨। తస్మా అరఙ్గమామ వో యస్య క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః। 3।

౪. హిరణ్యవర్ణా శ్శుచయః పావకా యాసు జాతః కశ్యపో యాస్విన్ద్రః। అగ్నిం యా గర్భన్దధిరే విరూపా స్తా న ఆప శ్శగ్ స్స్యోనా భవన్తు ॥ ౧ ॥ యాసాగ్ం రాజా వరుణో యాతి మధ్యే సత్యానృతే అవపశ్యన్ జనానాం। మధుశ్చుత శ్శుచయో యాః పావకా స్తా న ఆప శ్శగ్ స్స్యోనా భవన్తు ।

౨॥ యాసాం దేవా దివి కృణ్వన్తి భక్షం యా అన్తరిక్షే బ
హుధా భవన్తి । యాః పృథివీ మ్పయసోన్దన్తి శుక్రాస్తా న
ఆప శ్శగ్గ్ స్యోనా భవన్తు ॥ 3 ॥ శివేన మా చక్షుషా
పశ్యతాప శ్శివయా తనువోపస్పృశత త్వచమ్మే । సర్వాగ్ం
అగ్నీగ్ం రప్సుషదో హువేవో మయి వర్చో బల మోజో
నిధత్త॥ ౪

౫. ఇద మాపః ప్రవహతా వద్యం చ మల ఞ్చయత్ ।
యచ్చాభిదు ద్రోహా నృతం య చ్చ శేపే అభీరుణమ్॥

౬. ఆపో మా తస్మా దేనసో విశ్వా న్ముఞ్చ త్వగ్ం
హసః । నిర్మామ్ముంచామి శపథా న్నిర్మా వరుణాదధి। నిర్మా
య మస్య పడ్బీశా త్సర్వస్మా ద్దేవకిల్బిషా దుతో మనుష్య
కిల్బిషాత్ ॥

పవమాన సూక్తమ్

౭. పవమాన స్సువర్జనః । పవి త్రేణ విచర్షణిః। యః
పోతా స పునాతు మా॥౧॥ పునన్తు మా దేవజనాః। పునన్తు
మనవో ధియా । పునన్తు విశ్వ ఆయవః॥౨॥ జాతవేదః పవిత్ర
వత్ । పవి త్రేణపునాహి మా। శుక్రే ణదేవ దీద్యత్ ।అగ్నేక్ర
త్వా క్రతూగ్ం రను॥ 3 ॥ య త్తేపవిత్ర మర్చిషి। అగ్నే వి

తత మన్తరా । బ్రహ్మ తేన పునీమహే॥౪॥ ఉభాభ్యాన్దేవ సవితః॥ పవిత్రేణ సవేన చ । ఇద బ్రహ్మ పునీమహే ॥౫॥ వైశ్వదేవీ పునతీ దేవ్యాగాత్ । యస్యై బహ్వీ స్తనువో వీత పృష్ఠాః। తయా మదన్తః సధ మాద్యేషు। వయగ్గ్ స్యామ పతయో రయీణాం॥౬॥ వైశ్వానరో రశ్మిభిర్మా పునాతు। వాతః ప్రాణేనేషిరో మయోభూః। ద్యావాపృథివీ పయసా పయోభిః। ఋతావరీ యజ్ఞియే మా పునీతాం ॥౭॥ బృహద్భి స్సవితృభిః। వర్షిష్ఠై ర్దేవ మన్మభిః । అగ్నే దక్షైః పునాహిమా॥౮॥ యేన దేవా అపునత । యేనాపో దివ్య ఙ్కశః। తేనదివ్యేన బ్రహ్మణా। ఇద బ్రహ్మ పునీమహే ॥౯॥ యః పావమానీ రధ్యేతి । ఋషిభి స్సమ్భృతగ్ం రసం। సర్వగ్ం సపూత మశ్నాతి । స్వదిత మ్మాతరిశ్వనా॥౧౦॥ పావమానీ ర్యో అధ్యేతి। ఋషిభి స్సమ్భృతగ్ం రసం। తస్మై సరస్వతీ దుహే । క్షీరగ్ం సర్పి ర్మధూదకం ।౧౧॥ పావమానీ స్స్వస్త్యయనీః । సుదుఘా హి పయస్వతీః। ఋషిభి స్సమ్భృతో రసః। బ్రాహ్మణేష్వమృతగ్ం హితం। ౧౨॥ పావమానీర్దిశన్తు నః। ఇమంలోకమథో అముం । కామాన్ థ్సమర్ధ యన్తు నః । దేవీ ర్దేవై

స్సమాభృతా॥ ౧౩॥ పావమానీ స్స్వస్త్యయనీః । సుదుఘాహిఘృతశ్చుతః । ఋషిభి స్సమ్భృతో రసః। బ్రాహ్మణేష్వమృతగ్ంహితం। ౧౪॥ యేన దేవాః పవిత్రేణ । ఆత్మాన మ్పునతే సదా । తేన సహస్రధారేణ । పావమాన్యః పునస్తుమా॥ ౧౫॥ ప్రాజాపత్య మ్పవిత్రం। శతోద్యామగ్ం హిరణ్మయం। తేన బ్రహ్మవిదో వయం। పూత మ్బ్రహ్మ పునీమహే॥ ౧౬॥ ఇన్ద్ర స్సునీతీ సహ మా పునాతు । సోమ స్స్వస్త్యా వరుణ స్సమీచ్యా। యమో రాజా ప్రమృణాభిః పునాతుమా। జాతవేదా మోర్జయన్త్యా పునాతు॥ ౧౭॥

మజ్జనమ్.

ఈవర్ని మజ్య — మరల స్నానము చేసి

నమస్కారః.

"నమోఽగ్నయే" ఇతి నమ "నమోఽగ్నయే" అను మంత్రింతి స్కృత్య:— మంత్రిము చెప్పుచు నమస్కరించవలయును.

మ. నమోఽగ్నయే ఽప్సుమతే నమ ఇన్ద్రాయ నమో వరుణాయ నమో వారుణ్యై నమోఽద్భ్యః॥

అపాం ఆలోడనమ్

"యదపాంక్రూర"మితి, సాఙ్గుష్ఠయజ్ఞసూత్రేణాఽలోడితాభిరద్భి స్త్రిరాప్లుత్య॥—

("యదపాంక్రూర" మను క్రింది మంత్రము చెప్పుచు బొటనవ్రేలితో యజ్ఞోపవీతము గ్రహించి ఉదకమును మూమ్మాటు వలయాకారముగాను, ప్రదక్షిణముగాను, త్రిప్పుచు ఆ మధ్యభాగమున మూమ్మాఱు స్నానమాచరింపవలయును.)

ఆలోడనపూర్వక మవగాహనమ్.

౯. యదపాం క్రూరం యదమేధ్యం యదశాన్తం తదప గచ్ఛతాత్॥ ౧॥ అత్యాశనా దతీపానా ద్యచ్చ ఉగ్రాత్ప్రతిగ్రహాత్ । తన్నో వరుణో రాజా పాణినా హ్యవమర్శతు॥ ౨॥ సోఽహ మపాపో విరజో నిర్ముక్తో ముక్త కిల్బిషః నాకస్య పృష్ఠ మారుహ్య గచ్ఛే ద్బ్రహ్మసలోకతాం॥ ౩॥ యశ్చాప్సు వరుణ స్స పునాత్వఘమర్షణః॥ ౩౪॥

అబభి మన్త్రణమ్.

"ఇమమ్మేగఙ్గ" ఇత్యపోఽభి మన్త్ర్య:—

("ఇమమ్మే గంగ" అను నీక్రింది మన్త్రముచే నుదకమభిమన్త్రించవలయును.)

౧౦. ఇమమ్మే గఙ్గే యమునే సరస్వతి శుతుద్రి స్తోమగ్ం సచతా పరుష్ణియా । అసిక్నియామరుద్వృధే వితస్తయాఽర్జీకీయే శృణుహ్యాసుషోమయా॥

౪. అఘమర్షణసూక్తపఠన, మవగాహనంచ.

"ఋతఞ్చే" త్యఘమర్షణ సూక్తేనాప్స్వవగాహేత:—* ఈ క్రింద వ్రాయఁబడిన "ఋతంచ" అనునఘమర్షణసూక్తముచే నుదకమునం దవగాహనము చేయవలయును

౧౧. ఋత ఞ్చ సత్యం చాభీద్ధా త్తపసో ఽధ్యజాయత। తతో రాత్రి రజాయత తత స్సముద్రో అర్ణవః ౧॥ సముద్రా దర్ణవా దధి సంవత్సరో అజాయత। అహోరాత్రాణి విదధ ద్విశ్వస్య మిషతో వశీ॥ ౨॥ సూర్యాచంద్రమసౌ ధాతా యథా పూర్వ మకల్పయత్। దివం చ పృథివీఞ్చా న్తరిక్ష మథో సువః॥ ౩॥ యత్పృథివ్యాగ్ం రజస్స్వ మాన్తరిక్షేవిరోదసీ। ఇమాగ్ స్తదాపో వరుణః పునాత్వఘమర్షణః॥ ౪॥ పునన్తు వసవః పునాతు వరుణః పునా త్వఘమర్షణః। ఏష భూతస్యమధ్యే భువనస్య గోప్తా। ఏష పుణ్యకృతా న్లోకా న్నేష మృత్యో ర్హిరణ్మయం। ద్యావాపృథివ్యో ర్హిరణ్మయగ్ం సగ్ంశ్రితగ్ం సువః॥ స న స్సువ స్సగ్ంశిశాధి।

ఆచమనమ్.

"ఆర్ద్రంజ్వలతీ" త్యాచమ్య:— "ఆర్ద్రంజ్వలతి" అను నీ క్రింది మన్త్రముచే నాచమింపవలయును.

---

* నీటియందు మునిఁగి యీ మన్త్రముతో ప్రాణాయామము చేయవలసినదిగా భాష్యమునందు చెప్పఁబడియున్నది.

౧౨. ఆర్ద్రం జ్వలతి జ్యోతి రహ మస్మి । జ్యోతి ర్జ్వలతి బ్రహ్మాహ మస్మి । యో౽హ మస్మి బ్రహ్మాహ మస్మి । అహ మస్మి బ్రహ్మాహ మస్మి । అహ మేవాహం మాం జుహోమి స్వాహా ॥

౫. స్నానాఙ్గతర్పణమ్.

ఆచమ్య — స్మృత్యాచమనము చేసి.

ప్రాణా నాయమ్య — ప్రాణాయామము చేసి.

ఏవంగుణ విశిష్టే శుభే శోభనే ముహూర్తే... ...శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం దేవాది తర్పణం కరిష్యే*।

(ఇతిసఙ్కల్ప్య) — పైన చెప్పిన విధమున సఙ్కల్పించి

దేవతీర్థేన తర్పణఙ్కుర్యాత్:—† దేవతీర్థముచేత తర్పణము చేయవలయును.

౬. దేవతర్పణమ్.

౧. బ్రహ్మాదయో యే దేవా స్తాన్ దేవాగ్ స్తర్పయామి।

౨. భూర్దేవాగ్ స్తర్పయామి।

౩. భువర్దేవాగ్ స్తర్పయామి।

౪. సువర్దేవాగ్ స్తర్పయామి।

౫. భూర్భువస్సువర్దేవాగ్ స్తర్పయామి।

---

* సఙ్కల్పించునప్పుడు అనామికాంగుళితో నుదకమును తాకుట సంప్రదాయము.

† తీర్థముల వివరముగూర్చి ఉపోద్ఘాత ప్రకరణమున ముద్రించిన ప్రతికృతిని చూడుడు. ఇటులే తీర్థము లన్నిటికిని చూడవలెను.

ఋషితర్పణమ్.

ఋషి తీర్థేన ద్విరావృత్త్యా — ఋషితీర్థముచేత రెండేసిపర్యాయములు తర్పణము చేయవలయును.

౧. కృష్ణద్వైపాయనాదయో యే ఋషయః తాన్ ఋషీన్ స్తర్పయామి॥ ౨

౨. భూర్ ఋషీన్ స్తర్పయామి॥ ౨

౩. భువర్ ఋషీన్ స్తర్పయామి॥ ౨

౪. సువర్ ఋషీన్ స్తర్పయామి॥ ౨

౫. భూర్భువ స్సువర్ ఋషీన్ స్తర్పయామి॥ ౨

పితృతర్పణమ్.

ప్రాచీనావీతినా — ప్రాచీనావీతియై

పితృ తీర్థేన — పితృ తీర్థముచేత

త్రిరావృత్త్యా తర్పయేత్. 8 పర్యాయములు తర్పణము చేయవలెను.

౧. సోమః పితృమాన్ యమోఽఙ్గిరస్వానగ్నిష్వాత్తాగ్నిః కవ్యవాహనాదయో యేపితరః తాన్ పితౄన్ స్తర్పయామి॥ ౩

౨. భూః పితౄన్ స్తర్పయామి॥ ౩

౩. భువః పితౄన్ స్తర్పయామి॥ ౩

౪. సువః పితౄన్ స్తర్పయామి॥ ౩

౫. భూర్భువస్సువః పితౄన్ స్తర్పయామి॥ ౩

తతో ఉదకప్రక్షేపణమ్.

తత ఆచమ్య — పిదప పునరాచమనము చేసి

౧౩. యన్మయా దూషితం తోయం శారీరమలసంయుతం।
తస్య పాపవిశుద్ధ్యర్థం యక్ష్మాణాం తర్పయామ్యహం।
అసంస్కారా శ్చ యే కేచి జ్జలాశాః పితరో మమ।
తేషా మాప్యాయనార్థాయ దీయతే సలిలం మయా।

ఇతి తటే హస్తాభ్యాం ఉదకం నిక్షిప్య — పైన చెప్పినరెండుశ్లోకములు చదువుచు దోసిలితో నుదకమును ఒడ్డునందు విడిచి

వస్త్ర నిష్పీడనాదికమ్

వస్త్రం చతుర్గుణీ కృత్య — వస్త్రమును నాలుగునుమడతలు పెట్టి
ప్రాచీనావీతీ — ప్రాచీనావీతి యయి
వస్త్రం నిష్పీడ్య — ఈ చెప్పబోవుశ్లోకము చదువుచు వస్త్రమును ఒడ్డున పిండవలయును.

౧౪. యే కేచాస్మత్కులే జాతా అపుత్రా గోత్రిణో మృతాః।
తే గృహ్ణన్తు మయాదత్తం వస్త్రనిష్పీడనోదకమ్।

ఆసీనః అన్యేన వస్త్రేణ అఙ్గం పరిమార్జయేత్. — కూర్చుండి వేరొక (పొడి) వస్త్రముచేత నొడలు తుడుచుకొనవలయును.

ఇతి స్నానవిధిః.

౨. శుభ్ర వస్త్ర ధారణవిధిః

"శుచీవో హవ్యే" తి ధౌతవస్త్ర మద్భిః ప్రోక్ష్య :— (ఈ చెప్పఁబోవు మన్త్రముచేత నిర్మలమగు మడివస్త్రమునుజలము చేత ప్రోక్షించ వలయును)

౧౫. శుచీ వో హవ్యా మరుత శ్శుచీనాగ్ం శుచిగ్ం హి నోమ్యధ్వరగ్ం శుచిభ్యః । ఋతేన సత్య మృత సాపఆ యఞ్ఛుచి జన్మానశ్శుచయః పావకాః॥

దేవస్య త్వేతివస్త్రమాదాయ:— (ఈ క్రింద చెప్పఁబోవు "దేవస్యత్వా" అనుమన్త్రముతో వస్త్రము గ్రహించి)

౧౬. దేవస్య త్వా సవితుః ప్రసవే । అశ్వినో ర్బాహుభ్యాం । పూష్ణో హస్తాభ్యా మాదదే॥

"అవధూత" మిత్యవధూయ:— (ఈక్రింద చెప్పఁబోవు మన్త్రము పఠించుచు వస్త్రమును విదిలించి)

౧౭. అవధూతగ్ం రక్షో ఽవధూతా అరాతయః॥

ఆదిత్యదర్శనము

'ఉదుత్యంజాతవేదస' మిత్యాదిత్యాయదర్శయిత్వా — (ఈ క్రింది మన్త్రము పఠించుచు సూర్యునకు శుభ్రవస్త్రముగనఁజూచి)

౧౮. ఉదుత్యం జాత వేదసం దేవం వహన్తి కేతవః। దృశే విశ్వాయ సూర్యం॥

వస్త్రధారణమ్

"ఆవహన్తీతి" పరిధాయ:— (ఈ క్రింది మన్త్రము పఠించుచు వస్త్రమును ధరించవలయును.)

౧౯. ఆవహన్తీ వితన్వానా । కుర్వాణా చీర మాత్మనః ।
వాసాగ్ంసి మమ గావ శ్చ । అన్నపానే చ సర్వదా ॥ తతో మే
శ్రియ మావహ । లోమశాం పశుభి స్సహ స్వాహా ॥
తతో ద్విరాచమ్య తరువాత ౨ పర్యాయములు ఆచమనము చేసి

౨౦. ఉత్క్రామన్తు భూతపిశాచా యే భూతాశ్చనిశాచరాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ఇతి దర్భాసనం ప్రతిష్ఠాప్య, (అని దర్భాసనము పఱచి
తత్తత్కర్మకుర్యాత్ (కూర్చుండి) సంధ్యావందనాది ఆయాకర్మలను చేయవలయును.)

ఇతి శుభ్రవస్త్రధారణవిధిః,

---

౩. ఊర్ధ్వపుండ్రధారణవిధిః.

మృత్తికాదానమ్.

౨౧. శ్లో ॥ గోపీచందన ! పాపఘ్న ! విష్ణుదేహసముద్భవ
చక్రాంకిత! నమ స్తుభ్యం ధారణాన్ముక్తిదో భవ ॥

ఇతి మృత్తికా మాదాయ ఈశ్లోకము పఠించుచు శ్వేతమృత్తిక గ్రహించి

జలాదానమ్

౨౨. ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రి స్తోమగ్ం సచతా పరుష్ణియా । అసిక్నియా మరుద్వృధే వితస్తయా ఽఽర్జీకీయే శృణుహ్యా సుషోమయా ॥

ఇతి జలమాదాయ

(పై మంత్రము పఠించుచు జలము గైకొని)

మర్దనమ్.

"విష్ణోర్నుక" మితి మర్దయేత్.

(ఈ క్రింది మన్త్రము పఠించుచు మృత్తికను మర్దనముచేయవలయును.)

౨౩. విష్ణోర్నుకం వీర్యాణి ప్రవోచం యః పార్థివాని విమమే రజాగ్ంసి యో అస్కభాయదుత్తరగ్ం సధస్థం విచక్రమాణ స్త్రేధోరుగాయో విష్ణో ర్రరాటమసి విష్ణోః పృష్ఠమసి విష్ణోః శ్నప్త్రే స్థో విష్ణోస్స్యూరసి విష్ణోర్ధ్రువమసి వైష్ణవమసి విష్ణవే త్వా ॥

అభిమన్త్రణమ్.

"అతో దేవా" ఇత్యేతాభిః విష్ణుగాయత్ర్యా చ త్రివార మభిమన్త్ర్య:—

(పైమన్త్రము పఠించుచు మర్దించిన మృత్తికను ఈ క్రింద చెప్పిన "అతో దేవా" మొదలగు ౬ మన్త్రములచేతను, విష్ణుగాయత్రియగు 'నారాయణాయ' అను మన్త్రముచేతను మూమ్మారు అభిమన్త్రించవలయును.)

౨౪. అతో దేవా అవన్తునో యతో విష్ణు ర్విచక్ర మే। పృథివ్యా స్సప్తధామభిః॥ ౧॥ ఇదం విష్ణు ర్విచక్రమే త్రేధా నిదధే పదం। సమూఢమస్య పాగ్ంసురే॥ ౨॥ త్రీణి పదా విచక్రమే విష్ణు ర్గోపా అదాభ్యః। అతో ధర్మాణిధార యన్॥ ౩॥ విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే, ఇన్ద్రస్య యుజ్య స్సఖా॥ ౪॥ తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యన్తి సూరయః। దివీవ చక్షు రాతతం॥ ౫॥ తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమిన్ధతే విష్ణోర్యత్పర మంపదమ్॥ ౬॥

విష్ణుగాయత్రీ

౨౫. నారాయణాయ విద్మహే, వాసుదేవాయధీమ హి। తన్నో విష్ణుః ప్రచోదయాత్॥

ధ్యానమ్

౨౬. శ్లో॥ శఙ్ఖ చక్ర గదాపాణే! ద్వారకానిలయాచ్యుత!
గోవిన్ద! పుణ్డరీకాక్ష! రక్ష మాం శరణాగతమ్॥

ఇతి ధ్యాత్వా (ఇట్టి శ్లోకము పఠించుచు ధ్యానించి)

గృహస్థధారణవిషయః.

గృహస్థో లలాటాదిషు స్థానేషు అనామికాఙ్గుళ్యా, విష్ణుగాయత్ర్యా, కేశవాది ద్వాదశనామభిర్వా ధారయేత్॥

(గృహస్థు లలాటము మొదలగు ద్వాదశస్థానములయందు అనామికాంగుళి చేత విష్ణుగాయత్రినిగాని, కేశవాది ద్వాదశ నామములగాని చెప్పుచు ధరించవలయును.)

ఊర్ధ్వ పుండ్ర ధారణ విధిః.

పుండ్రస్థాన వివరణమ్.

శ్లో. లలాటే కేశవం ధ్యాయేత్; నారాయణ మథోదరే।
వక్షః స్థలే మాధవం చ; గోవిన్దం కణ్ఠకూబరే। ౧
శ్లో. విష్ణుఞ్చ దక్షిణే కుక్షౌ; బాహౌ చ మధుసూదనం।
త్రివిక్రమం స్కన్ధదేశే; వామనం వామపార్శ్వకే। ౨
శ్లో. శ్రీధరం వామబాహౌతు, హృషీకేశం తు కంధరే।
పృష్ఠే తు పద్మనాభం చ, * త్రికే దామోదరన్న్యసేత్।
తత్ప్రక్షాళనతోయన్తు వాసుదేవేతి మూర్ధని। ౩౪

పుండ్రస్థాన వివరణము.

నామోచ్చారణము.		స్థానము.
౧. కేశవాయ నమః	అనుచు	లలాటమునను
౨. నారాయణాయ నమః	,,	ఉదరమున నెదుటను
౩. మాధవాయ నమః	,,	హృదయమునను
౪. గోవిన్దాయ నమః	,,	కణ్ఠమున నెదుటను
౫. విష్ణవే నమః	,,	ఉదరమున కుడి ప్రక్కను
౬. మధుసూదనాయ నమః	,,	కుడిబాహుమధ్యమునను
౭. త్రివిక్రమాయ నమః	,,	కుడిస్కన్ధమునను
౮. వామనాయ నమః	,,	ఉదరమునఎడమ ప్రక్కను
౯. శ్రీధరాయ నమః	,,	ఎడమబాహుమధ్యమునను
౧౦. హృషీకేశాయ నమః	,,	ఎడమస్కన్ధమునను
౧౧. పద్మనాభాయ నమః	,,	వీపునను
౧౨. దామోదరాయ నమః	,,	కణ్ఠమునకు పశ్చిమభాగమునను

ఈవిధముగా గృహస్థు డూర్ధ్వపుండ్రము ధరించవలయును.

---

* కకుదామోదరం స్మరేత్. అని పాఠాంతరము.

పిదప హస్తప్రక్షాళనజలమును "వాసుదేవాయనమః" అనుచు శిరమున చల్లుకొనవలయును,

బ్రహ్మచారి వానప్రస్థయోః ధారణవిషయః.

బ్రహ్మచారీ, వానప్రస్థోవా, లలాట కణ్ఠ, హృదయ, బాహుమూలేషు వైష్ణవ గాయత్ర్యా, కృష్ణాదిపంచనామభిర్వాధారయేత్.

(బ్రహ్మచారియును, వానప్రస్థుఁడును, లలాటము, కణ్ఠము హృదయము రెండుబాహుమూలములు వీనియందు* విష్ణుగాయత్రిచేతఁగాని, కృష్ణాదిపంచనామములచేతఁగాని ధరించునది.)

యతి విషయః

యతి స్తర్జన్యా శిరో, లలాట హృదయేషు, ప్రణవేన ధారయేత్.

యతి ప్రణవము స్మరించుచు తర్జన్యంగులిచేతశిరో, లలాట, హృదయములయందు ధరించవలయును.

పరమహంస విషయ,

పరమహంసో లలాటే ప్రణవేనైకమూర్ధ్వ పుండ్రంధారయేత్.

పరమహంస యగువాఁడు ప్రణవముచేత లలాటమునందు ఒకఊర్ధ్వపుండ్రము ధరించునది.

ఇతి ఊర్ధ్వపుండ్రధారణవిధిః

---

* విష్ణుగాయత్రి అనఁగా "నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి। తన్నోవిష్ణుః ప్రచోదయాత్" అను మన్త్రము. ౧౫వ పుటయందు చూడుఁడు.

ప్రణవ మనఁగా ఓంకారము.

౪. సముద్రస్నానవిధిః.

సింధుతీరం ప్రాప్య — సముద్రతీరమునకుఁబోయి

తత్ర ధనుర్బాణౌ లిఖిత్వా — అచట ధనుర్బాణముల లిఖించి

పురాణాచమనం కృత్వా — పురాణాచమనముచేసి

స్మృత్యాచమనంచ కృత్వా — స్మృత్యాచమనము చేసి

ప్రాణానాయమ్య — (ముమ్మారు) ప్రాణాయామ మొనర్చి

ఏవంగుణ విశిష్టే శుభేఽభ్యుదయ ముహూర్తే శ్రీపరమేశ్వరముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సింధుస్నాన మహం కరిష్యే:— ఇతిసంకల్ప్య (అని సంకల్పించి)

౨౭, శ్లో. యాని కాని చ పాపాని జన్మాంతర కృతానిచ ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణపదే పదే॥ ౧

శ్లో. పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః।
త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల! ॥ ౨

శ్లో. అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష జనార్దన ॥

ఇతి ఆత్మ ప్రదక్షిణత్రయం కృత్వా (పై శ్లోకములు పఠించుచు ముమ్మారు ప్రదక్షిణముచేసి)

ఋ. సముద్రాయ వయునాయ సింధూనాం పతయే నమః !
నదీనాగ్ంసర్వాసాం పిత్రే జుహుతావిశ్వకర్మణే విశ్వాఽ
హాఽమర్త్యగ్ం హవిః॥

ఇతి నమస్కృత్య — అని నమస్కరించి

రత్నహారీతక సహితాని — రత్నహారీతక ఫలసహితములగు

యజ్ఞోపవీతాని సింధౌ ప్రక్షిప్య — యజ్ఞోపవీతములను సముద్రము నందుంచి

30. శ్లో. పిప్పలాదాత్సముత్పన్నే కృత్యే లోకభయంకరే।
పాషాణం తే మయాదత్త మాహారార్థం ప్రకల్పితాం॥ ౧॥

ఇతి పాషాణం ప్రక్షిప్య — అని పాషాణమును సముద్రము నందు పడవైచి

శ్లో॥ విశ్వాచీ చ ఘృతాచీ చ విశ్వయోనే విశాంపతే।
సాన్నిధ్యం కురు మే దేవ సాగరే లవణాంభసి॥ ౨

త్రితత్త్వాత్మక మీశానం నమో విష్ణు ముమాపతిం।
సాన్నిధ్యం కురు మే దేవ సాగరే లవణాంభసి॥ 3

నమస్తే విశ్వగుప్తాయ నదీనాం పతయే నమః॥ 34

ఇతి నమస్కృత్య — అని నమస్కరించి

శ్లో॥ సమస్త జగదాధార శంఖచక్ర గదాధర।
దేవ దేహి మమానుజ్ఞాం తవ తీర్థనిషేవణే॥ ౪

ఇత్యనుజ్ఞాం స్వీకృత్య — అని అనుజ్ఞను గ్రహించి

3౧. అగ్నిశ్చ యోనిరవిలశ్చ దేహో రేతోఽథవా మృ
త్యోరమృతస్య నాభిః। ఏతచ్ఛుభం పాండవసత్యవాక్యం శ్రు
త్వాఽవగాహేత పతిం నదీనామ్॥ (ఈ మంత్రము మెచ్చటిదో తెలియలేదు.) పిదప (క్రింది మంత్రములతో) స్నానమొనర్చి

తతః స్నాత్వా:—

"ఆపోహిష్ఠామయోభువ" ఇతితిసృభిః "హిరణ్యవర్ణా" ఇతి చతసృభిః "పవమానస్సువర్జన" ఇత్యేతేనానువాకేన చ స్నాయాత్ *।

"ఆపోహిష్ఠా" అను 3 మంత్రములచేతను "హిరణ్యవర్ణా" అను 4 మంత్రముల చేతను "పవమానస్సువర్జన"యను అనువాకముచేతను స్నానము చేయవలయును. (మూ. స్నానప్రకరణము)

ఆచమ్య — స్మృత్యాచమనము చేసి

ప్రాణానాయమ్య — ముమ్మారుప్రాణాయామమొనర్చి

ఏవం విశిష్టే శుభేఽభ్యుదయ ముహూర్తే శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సింధుస్నానాంగ అర్ఘ్యప్రదానం కరిష్యే॥

(అని సంకల్పించి)

32. సర్వరత్నోద్భవ ! శ్రీమన్ ! సర్వరత్నాకరో యతః
సర్వరత్నప్రదాతస్త్వం గృహాణార్ఘ్యం మహోదధే॥

ఇత్యర్ఘ్యం దత్వా — అని అర్ఘ్యమిచ్చి

ఉదకాంతరేణాచమ్య — వేఱునీటితో ఆచమనము చేసి

ప్రాణానాయమ్య — (ముమ్మారు) ప్రాణాయామముచేసి

ఏవం విశిష్టే శుభేఽభ్యుదయ ముహూర్తే శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సింధుస్నానాంగ పిప్పలాదాది తర్పణం కరిష్యే॥

(అని సంకల్పించి)

33. శ్లో॥ పిప్పలాదం విశ్వాం చ కృతాంతం జీవనేశ్వరం।
వసిష్ఠం వామదేవం చ పరాశర మహాంపతిం॥ ౧॥

శ్లో. వాల్మీకిం నారదం చైవ వాలఖిల్యాం స్తథైవచ।
నలం నీలం గవాక్షం చ గవయం గంధమాదనం॥ ౨॥

* ఈ మంత్రములన్నియు ఈ నిత్యకర్మాష్టక స్నాన ప్రకరణమున చెప్పియుండుటచే నిచట మరలముద్రించలేదు.

శ్లో॥ జాంబవంతం హనూమంతం సుగ్రీవం చాంగదం తథా।
మైందం చ ద్వివిదం చైవ వృషభం శరభం తథా॥ 3॥

శ్లో॥ రామం చ లక్ష్మణం చైవ సీతాం చైవ యశస్వినీమ్।
ఏతాంస్తు తర్పయే ద్విద్వాన్ జలమధ్యే విశేషతః॥ ४॥

శ్లో॥ ఆబ్రహ్మస్తంబపర్యంతం యత్కించిత్సచరాచరం।
మయా దత్తేన తోయేన తృప్తి మేవాభిగచ్ఛతు॥ ౫॥

స్నానానంతరం "శుష్కవస్త్ర పరిధానవిధిః" మృత్తికా స్నానవత్ ద్రష్టవ్యః.

స్నానమయిన పిదప మడివస్త్రము ను ధరించవలయును ఈవిధి ఈ నిత్యకర్మాష్టక గ్రంథమున వెనుక పుటలలో చెప్పియున్నాము.

స్నానప్రకరణం సమాప్తమ్.

—)·(—

శ్రీగురుభ్యోనమః హరిః ఓమ్.

౫. సన్ధ్యావన్దన ప్రకరణమ్.

(1) *౧. శ్లో॥ అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా।
యస్స్మరేత్పుణ్డరీకాక్షం సబాహ్యాభ్యన్తర శ్శుచిః॥
పుణ్డరీకాక్ష! పుణ్డరీకాక్ష!! పుణ్డరీకాక్ష!!! (2) Pg. 30... (I) to 41...

ఆచమనమ్.

+పురాణాచమనం కృత్వా. పురాణాచమనము చేసి
+తతః స్మృత్యాచమనంకృత్వా పిదప స్మృత్యాచమనముచేసి.

భూతోచ్చాటనమ్.

౨. శ్లో॥ ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః యేతే భూమిభారకాః।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

† ప్రాణాయామః.

(4) 3. ఓంభూః। ఓంభువః। ఓగ్ంసువః। ఓంమహః।
ఓంజనః। ఓంతపః। ఓగ్ంసత్యం। ఓంతత్సవితుర్వరేణ్యం

---

* అపవిత్రుడైనను పవిత్రుడైనను, సకల వ్యాపారములంబొందినవాడైనను ఎవడు పుణ్డరీకాక్షుని స్మరించునో వాడు బాహ్యాభ్యన్తరముల శుచి యగునని అర్థము. కనుక పుణ్డరీకాక్షుని ముమ్మాఱు స్మరించవలయును.

† ఆచమన, ప్రాణాయామ విషయములగురించి ఉపోద్ఘాతమును చూడుడు.

* శ్లో॥ ఉత్తిష్ఠన్తు భూతపిశాచా, యఏతే భూమిభారకాః
అని పూర్వార్థమున పాఠాన్తరము

భర్గో దేవస్య ధీమహి । ధియో యోనః ప్రచోదయాత్ ॥
ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

(* దేశకాలౌ సఙ్కీర్త్య :—) దేశకాల సంకీర్తనంబు చేసి
* పఞ్చాశత్కోటి... ప్రీత్యర్థం (సఙ్కల్పించుతావులయందు అనామికాంగుళితో జలము స్పృశించుట సంప్రదాయమైయున్నది.)
ప్రాతస్సన్ధ్యా ముపాసిష్యే.

జలాభిమన్త్రణమ్.

(‡ ప్రశస్త ముదకం : బ్రహ్మముఖాఖ్యేన మన్త్రేణాభిమన్త్ర్య) — పవిత్రజలము "బ్రహ్మముఖ"మను నీ క్రిందఁ జెప్పఁబోవు మన్త్రముచేత అభిమంత్రించి

— ర. ఓంభూర్భువస్సువః । ఓం తత్సవితుర్వరేణ్యం.
భర్గో దేవస్యధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

మార్జనమ్

(తదుదకం స్పృష్ట్వాఆపో హిష్ఠే త్యాదిభిశ్శిరసి మార్జయేత్) ఆయుదకమును స్పృశించిఆపోహిష్ఠేత్యాది క్రిందిమంత్రములతో శిరమున జల్లుకొనునది

౫. ఓం ఆపో హి ష్ఠా మయోభువః । తా న ఊర్జే దధాతన । మహే రణాయ చక్షసే । యో వశ్శివతమో రసః॥ త.

---

* వినియోగము నిమిత్తమిట్టి వాక్యములఁ జేర్చినారము.

† సఙ్కల్ప వివరణమును గురించి ఉపోద్ఘాతప్రకరణమును చూడుఁడు.

‡ "బ్రహ్మముఖోఽయంమనునా నిరుక్తః :—"

శ్లో॥ ఓంకారపూర్వికా స్తిస్రో మహావ్యాహృతయోఽవ్యయాః॥
త్రిపదాచైవసావిత్రీ (గాయత్రీ) విజ్ఞేయం బ్రహ్మణోముఖమ్॥మను॥౨.౮౧.

స్య భాజయతేహ నః । ఉశతీ రివ మాతరః। తస్మా అరం గమామ వః। యస్య క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః॥

మన్త్రాచమనమ్.

(హస్తేన జలం గృహీత్వా) ౧ ప్రాతః:—

(హస్తముచేత జలము గ్రహించి యీ క్రిందిమంత్రము పఠించి ప్రాతఃకాలమున మంత్రాచమన మొనర్చవలయును.)

౬. సూర్యశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః। పాపేభ్యో రక్షన్తాం । యద్రాత్ర్యా పాపమకార్షం। మనసా వాచా హస్తాభ్యాం । పద్భ్యా ముదరేణ × శిశ్నా। రాత్రి స్తదవలుమ్పతు। యత్కించ దురితంమయి। ఇదమహం మా మమృతయోనౌ । సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా॥

(౨) మధ్యాహ్నే:—

౭. ఆపః పునన్తు పృథివీం పృథివీ పూతా పునాతు మాం। పునన్తు బ్రహ్మణస్పతి ర్బ్రహ్మ పూతా పునాతు మాం। యదుచ్ఛిష్ట మభోజ్యం యద్వా దుశ్చరితం మమ। సర్వం పునన్తు మా మాపోఽ సతాంచ ప్రతిగ్రహగ్ం స్వాహా॥

× శిశ్నా అని పాఠాంతరము

(3) సాయన్త్రనే:—

౮. అగ్నిశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః। పాపేభ్యో రక్షన్తాం। యదహ్నా పాపమకార్షం। మనసా వాచా హస్తాభ్యాం। పద్భ్యా ముదరేణ శిశ్నా। అహ స్తదవలుంపతు। యత్కించ దురితం మయి। ఇదమహం మా మమృతయోనౌ। సత్యే జ్యోతిషి జుహోమి స్వాహా॥

పునః (ద్వితీయ) మార్జనమ్

ద్విరాచమ్య రెండుసారులు స్మృత్యాచమనముచేసి

(ఈ చెప్పబోవు మన్త్రములు పఠించుచు దర్భలతో మార్జనము చేసికొనవలయును)

౯. దధిక్రావ్‌ణ్ణో అకారిషం। జిష్ణోరశ్వస్య వాజినః। సురభి నో ముఖాకరత్। ప్రణ ఆయూగ్ంషి తారిషత్॥

౧౦. ఓం ఆపోహిష్ఠా మయోభువః। తాన ఊర్జే దధాతన। మహే రణాయ చక్షసే। యో వః శివతమో రసః। తస్య భాజయతేహ నః। ఉశతీరివ మాతరః। తస్మా అరం గమామ వః। యస్య క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః॥

౧౧. హిరణ్యవర్ణాః శుచయః పావకా యాసు జాతః కశ్యపో యాస్వింద్రః। అగ్నిం యా గర్భం దధిరే విరూపా

స్తాన ఆపశ్శగ్ స్యోనాభవన్తు। ౧॥ యాసాగ్ం రాజా వరుణో యాతి మధ్యే సత్యానృతే అవపశ్యం జనానాం। మధుశ్చుత శ్శుచయో యాః పావకా స్తాన ఆపశ్శగ్ స్యోనాభవన్తు।౨॥ యాసాం దేవా దివి కృణ్వంతి భక్షం యా అన్తరిక్షే బహుధా భవన్తి। యాః పృథివీం పయసోన్దన్తి శుక్రాస్తా నఆపశ్శగ్ స్యోనా భవన్తు॥ 3 ॥ శివేన మాచక్షుషా పశ్యతాపశ్శివయా తనువోపస్పృశత త్వచ మ్మే। సర్వాగ్ం అగ్నీగ్ం రప్సుషదో హువే వో మయి వర్చో బల మోజో నిధత్త॥ ౪

పాపవిమోచన మన్త్రమ్.

(హస్తేన జలమాదాయ నిశ్శ్వస్య వామతో వినిక్షిపేత్)

హస్తమున జలముగైకొని అందు ఈక్రిందిమన్త్రము పఠింపుచు నిశ్వాసము విడిచి యాజలము తనకు ఎడమవైపున విడువ వలయును. మరల నాజలము చూడఁదగదు.

౧౨. ద్రుపదా దివ ముఞ్చతు*। ద్రుపదాదివేన్మ్ముముచానః। స్విన్నస్స్నాత్వీ మలా దివ। పూతం పవిత్రేణే వాజ్యం। ఆప శ్శున్ధన్తు మైనసః॥

అర్ఘ్యత్రయప్రదానమ్.

ఆచమ్య — స్మృత్యాచమనముచేసి

ప్రాణానాయమ్య — ప్రాణాయామ మొనర్చి

* 'ద్రుపదాదివముంచతు' అనునది పాఠాంతరమున గనఁబడదు.

పూర్వోక్తైవంగుణ విశిష్టే, శుభేఽభ్యుదయ ముహూర్తే శ్రీమాన్ ......+ గోత్రః ..... + శర్మాభిధేయోఽహం, శ్రీమతః ... + గోత్రస్య ......+ శర్మాభిధేయస్య మమోపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం ప్రాతస్సన్ధ్యాఙ్గ మర్ఘ్యత్రయప్రదానంకరిష్యే॥

౧3. ఓంభూ ర్భువ స్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ।ధియో యో నః ప్రచోదయాత్॥

ఇతిఅంజలిత్రయం విసృజేత్। పై మంత్రము 3 పారులు పఠింపుచు 3 అంజలులర్ఘ్యమువిడువవలయును.

కాలాతిక్రమణ ప్రాయశ్చిత్తమ్.

ఆచమ్య — స్మార్తాచమనముచేసి

ప్రాణా నాయమ్య — ప్రాణాయామ మొనర్చి

ఏవం ... ప్రీత్యర్థం కాలాతిక్రమణ దోష పరిహారార్థం చతుర్థార్ఘ్యప్రదానం కరిష్యే.

(ఇతి సఙ్కల్ప్య) అని సంకల్పించి ఈక్రింది మంత్రముతో ప్రాయశ్చిత్తార్ఘ్య మీయవలెను.

౧౪. ఓం భూః।ఓం భువః। ఓగ్ంసువః। ఓంమహః। ఓంజనః। ఓం తపః। ఓగ్ంసత్యం। ఓం తత్సవితు ర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్। ఓ మాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువ రోమ్॥

+ ఇచట తమతమ గోత్రనామముల చెప్పుకొనవలయును.

(౨) మధ్యాహ్నార్ఘ్యప్రదానమ్

ఆచమ్య — స్మృత్యాచమనము చేసి

ప్రాణానాయమ్య — ప్రాణాయామ మొనర్చి

ఏవం గుణవిశేషణ విశిష్టే శుభే౽భ్యుదయముహూర్తే శ్రీమాన్ ...... ప్రీత్యర్థం మాధ్యాహ్నికసన్ధ్యాఙ్గ మర్ఘ్యప్రదానం కరిష్యే ...

(ఇతిసఙ్కల్ప్య) — పైనచెప్పినతీరున సఙ్కల్పించి

౧౫, హ్ంసః శుచిష ద్వసు ర న్తరిక్షస ద్ధోతా వేదిష దతిథి ర్దురోణసత్ । నృష ద్వర స దృతస ద్వ్యోమస ద్జ్బా గోజా ఋతజా అద్రిజా ఋత మ్బృహత్ ।

ఓం భూ ర్భువ స్సువః ఓం తత్సవితు ర్వరేణ్యంభర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ।

(ఏవం అర్ఘ్యత్రయం విసృజేత్) — పైమంత్రము గాయత్రియు పఠించి యొక యర్ఘ్యమును, గాయత్రిని మాత్రము పఠించి యర్ఘ్యద్వయమును విడువ వలయును.

(కాలాతిక్రమణే పూర్వవత్) — కాలాతిక్రమణ మయ్యె వేని ప్రాతస్సంధ్యకు వలెనే సంకల్పించి ౪వ యర్ఘ్యమును విడువ వలయును.

సాయంకాలే :-

ఆచమ్య — స్మృత్యాచమనముచేసి

ప్రాణానాయమ్య — ప్రాణాయామము సలిపి

ఏవం ... ... ప్రీత్యర్థం సాయం సన్ధ్యాఙ్గమర్ఘ్య త్రయప్రదానం కరిష్యే :-

(ఇతి సఙ్కల్ప్య) అని సఙ్కల్పించి
(ఈ క్రిందిమన్త్రము ముమ్మారు పఠించుచు అర్ఘ్యత్రయము విడువవలయును.)

ఓం భూర్భువస్సువః। ... ... యాత్॥
(కాలాతిక్రమణే పూర్వవత్) కాలాతిక్రమణమయ్యేని ప్రాతస్సంధ్యకువలెనే సంకల్పించి ౪. వ యర్ఘ్యము విడువవలయును.

ఓంభూః। ఓంభువః। ఓగ్ంసువః। ఓంమహః। ఓంజనః। ఓంతపః। ఓగ్ంసత్యం। ఓంతత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥ ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

ప్రదక్షిణమ్

(పశ్చాత్ హస్తేన జలమాదాయ ఉత్థాయ.)
(పిమ్మటహస్తముతో జలముగైకొని నిలుచుండి చెప్పఁబోవు మంత్రార్థము స్మరించుచు ముమ్మారు ఆత్మప్రదక్షిణము చేసికొనవలయును)

౧౬. ఉద్యన్తమస్తంయన్తమాదిత్యమభిధ్యాయన్కుర్వన్ బ్రాహ్మణో విద్వాన్ సకలం భద్రమశ్నుతేఽసావాదిత్యో బ్రహ్మేతి బ్రహ్మైవ సన్బ్రహ్మాప్యేతి య ఏవం వేద

సంధ్యోపాసనమ్.

౧౭. [1] అసావాదిత్యో బ్రహ్మ॥

(ఈయాదిత్యుఁడే పరబ్రహ్మము.)

తర్పణమ్.

ద్విరాచమ్య — స్మృత్యాచమనము ౨ సారులుచేసి
ప్రాణాయామత్రయం కృత్వా ప్రాణాయామము మూఁడుసార్లొనర్చి
ఏవంగుణ... ప్రీత్యర్థం* ప్రాతస్సన్ధ్యాఙ్గ తర్పణంకరిష్యే:—

౧ సన్ధ్యాం తర్పయామి ౩ బ్రాహ్మీం తర్పయామి
౨ గాయత్రీం తర్పయామి ౪ నిమృజీం తర్పయామి

మధ్యాహ్నే:—

౧ సన్ధ్యాం తర్పయామి ౩ రౌద్రీం తర్పయామి
౨ సావిత్రీం తర్పయామి ౪ నిమృజీం తర్పయామి

సాయంకాలే:-

౧ సన్ధ్యాం తర్పయామి ౩ వైష్ణవీం తర్పయామి
౨ సరస్వతీం తర్పయామి ౪ నిమృజీం తర్పయామి

---

* సంకల్పము మధ్యాహ్నమున నయ్యేనేని, “మధ్యాహ్న సన్ధ్యాంగ” యనియు; సాయంకాలమందయ్యేనేని “సాయంసన్ధ్యాంగ” యనియు మార్చుకొనవలయును.

[1] సంధ్యా: “అసావాదిత్యో బ్రహ్మ” ఇతి ధ్యాన మిత్యర్థః తథాహి:-

శ్లో. అసావాదిత్యో బ్రహ్మేతి యద్ధ్యానం క్రియతే ఽన్వహం।
తదేవ సాన్ధ్య మిత్యుక్తం కర్మ బ్రాహ్మణ్యమూలకమ్॥
(స్మృతిరత్న మహోదధౌ



గాయత్రీ.

౩. జపప్రకరణమ్.

గాయత్ర్యావాహనమ్.

౧౮. ఓమిత్యేకాక్షర మ్బ్రహ్మ । అగ్ని ర్దేవతా బ్రహ్మ ఇత్యార్షం।గాయత్రం ఛన్ద మ్పరమాత్మం సరూపం। సాయుజ్యం వినియోగమ్॥

౧౯. ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మసమ్మితం। గాయత్రీం ఛన్దసాం మాతేద మ్బ్రహ్మ జుషస్వ మే।యదహ్నా త్కురుతే పాపం తదహ్నా త్ప్రతిముచ్యతే। యద్రాత్రియా త్కురుతే పాపం త్ద్రాత్రియా త్ప్రతిముచ్యతే। సర్వవర్ణే మహా దేవి ! సన్ధ్యావిద్యే సరస్వతి॥

౨౦. ఓజో౽సి,సహో౽సి,బల మసి, భ్రాజో౽సి దేవానాన్ధామ నామాసి విశ్వమసి విశ్వాయు స్సర్వ మసి, సర్వాయు రభిభూరోం గాయత్రీ మావాహయామి సావిత్రీ మావాహయామి సరస్వతీ మావాహయామి ఛన్దర్షీ న్నావాహ యామి శ్రియ మావాహయామి గాయత్ర్యా గాయత్రీఛన్దో విశ్వామిత్ర ఋషి, స్సవితా దేవతా౽గ్ని ర్ముఖం బ్రహ్మ శిరో విష్ణు ర్హృదయగ్ం రుద్ర శ్శిఖా పృథివీ యోనిః ప్రాణా

పాన వ్యానోదానసమానా స్సప్రాణా శ్వేతవర్ణాసాంఖ్యాయన సగోత్రా గాయత్రీ చతుర్విగంశత్యక్షరా త్రిపదాషట్కుక్షిః పంచశీర్షోపనయనే వినియోగః॥

ఓంభూః । ఓంభువః । ఓగంసువః । ఓంమహః । ఓంజనః॥ ఓంతపః । ఓగంసత్యం। ఓంతత్సవితుర్వరేణ్యంభర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్, ఓమాపో జ్యోతీ రసో ఽమృతం బ్రహ్మభూ ర్భువ స్సువ రోమ్॥

గాయత్రీజపసంకల్పః,

శ్రౌతాచమనంకృత్వా:— ౧ ఓం తత్సవితు ర్వరేణ్యగ్గ్ స్వాహా ౨. ఓం భర్గో దేవస్య ధీమహి స్వాహా 3. ఓం ధియో యో నః ప్రచోదయా త్స్వాహా॥

(ఈమూఁడుమంత్రములతో ముమ్మారు ఆచమింపవలయును. ఈశ్రౌతా చమన మెటులచేయవలపినదో తెలియుటకు ఉపోద్ఘాతప్రకరణము నందు చెప్పినశ్రౌతాచమన వివరమును చూడుఁడు. ఇచటఆచమనము నందు చెప్పఁబడు మంత్రములను మాత్రము మేము వ్రాసితిమి.)

౪. ఓం ఆపో హి ష్ఠా మయో భువః ౫. ఓం తా న ఊర్జే దధాతన ౬. ఓంమహే రణాయ చక్షసే ౭. ఓం యో వ శ్శివతమో రసః ౮. ఓంతస్య భాజయ తే హ నః ౯. ఓం ఉశతీ రివ మాతరః ౧౦ ఓం తస్మా అర జ్గమామవః ౧౧

ఓం యస్యక్షయాయజిన్వథ ౧౨. ఓం ఆపో జనయథాచనః, ౧౩. ఓం భూః ౧౪. ఓం భువః ౧౫. ఓగ్ం సువః ౧౬. ఓం మహః ౧౭. ఓం జనః ౧౮. ఓం తపః ౧౯. ఓగ్ంసత్యం ౨౦. ఓం తత్సవితుర్వరేణ్యం, ౨౧. భర్గోదేవస్యధీమహి.౨౨ ధియో యోనః ప్రచోదయాత్ ౨౩. ఓమాపో జ్యోతీరసో ఽమృతం, ౨౪. బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

ఇతి ఖాని స్పృశేత్. పైనచెప్పిన మంత్రములను పఠించుచు (ఉపోద్ఘాతమున చెప్పినతీరున) అవయవములను తాకవలయును.

ప్రాణానాయమ్య ప్రాణాయామము మున్పాటులసలిపి

పూర్వోక్తైవంగుణవిశిష్టే ...... ప్రీత్యర్థం, *ప్రాతస్సంధ్యాఙ్గ ♦ మష్టోత్తర శత (అష్టావింశతి) గాయత్రీమహామన్త్ర జపం కరిష్యే:— (అని సంకల్పించి)

(అఙ్గన్యాస కరన్యాసౌకృత్వా) ఈక్రింది విధముగా అంగన్యాస కరన్యాసములు సలుపవలయును.

కరన్యాసః.

౧ ఓం తత్సవితుః బ్రహ్మాత్మనే అఙ్గుష్ఠాభ్యాంనమః

౨. ,, వరేణ్యం విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః

---

* "ప్రాతస్సన్ధ్యాఙ్గ" యని "మధ్యాహ్న సన్ధ్యాఙ్గ" యని "సాయంసన్ధ్యాఙ్గ" యని తత్తత్కాలాను సారముగా సఙ్కల్పమును మార్చుకొనవలయును.

♦ సంఖ్యానుసారము మార్చుకొనవలయును.

3. ఓం భర్గో దేవస్య రుద్రాత్మనే మధ్యమాభ్యాం నమః
౪. ,, ధీమహి సత్యాత్మనే అనామికాభ్యాం నమః
౫. ,, ధియో యోనః జ్ఞానాత్మనే కనిష్ఠికాభ్యాం నమః
౬. ,, ప్రచోదయాత్ సర్వాత్మనేకరతలకరపృష్ఠాభ్యాం నమః

అఙ్గన్యాసః.

౭. ,, తత్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయ నమః
౮. ,, వరేణ్యం విష్ణ్వాత్మనే శిరసేస్వాహా
౯. ,, భర్గో దేవస్య రుద్రాత్మనే శిఖాయై వషట్
౧౦. ,, ధీమహి సత్యాత్మనే కవచాయహుమ్
౧౧. ,, ధియోయోనః జ్ఞానాత్మనే నేత్రత్రయాయవౌషట్
౧౨ ,, ప్రచోదయాత్ సర్వాత్మనే అస్త్రాయ ఫట్.

భూ ర్భువస్సువ రో మితి దిగ్బన్ధః ఆని దిగ్బన్ధనమొనర్చి ఈ క్రింది ధ్యానశ్లోకము చదువవలయును.

ధ్యానమ్.

౨౧. ముక్తావిద్రుమహేమనీలధవళచ్ఛాయైర్ముఖైస్త్రీక్షణై
ర్యుక్తా మిన్దునిబద్ధరత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికాం।
గాయత్రీం వరదాభయాఙ్కుశకశా శ్శుభ్రం కపాలం గదాం
శఙ్ఖం చక్రమథారవిన్దయుగళం హస్తై ర్వహన్తీం భజే॥

చతుర్వింశతి పూర్వముద్రాః.

శ్లో॥ సుముఖం సంపుటం (చైవ) వితతం విస్తృతం (తథా)।
దిృముఖం త్రిముఖం (చైవ) చతుః పఞ్చముఖం (తథా)॥

శ్లో॥ షణ్ముఖోఽధోముఖం (చైవ)వ్యాపకాఞ్జలికం (తథా)॥
శకటం యమపాశం (చ) గ్రథితం సమ్ముఖోన్ముఖం॥

శ్లో॥ ప్రలమ్బం ముష్టికం (చైవ) మత్స్యః కూర్మో వరాహకం।
సింహాక్రాన్తం మహాక్రాన్తం ముద్గరం పల్లవం (తథా)॥

శ్లో॥ చతుర్వింశతి ముద్రావై గాయత్ర్యాం సుప్రతిష్ఠితాః।
ఇతిముద్రా నజానాతి గాయత్రీ నిష్ఫలా భవేత్ ॥

గాయత్రీ మంత్రార్థశ్లోకః.

౨౨. యో దేవస్సవితాఽస్మాకం ధియో ధర్మాదిగోచరాః।
ప్రేరయేత్తస్య యద్భర్గస్తద్వరేణ్యముపాస్మహే॥

గాయత్రీ మంత్రజపః

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి। ధియోయోనః ప్రచోదయాత్ ॥

జప విధిః.

(ఇతి గాయత్రీం అష్టోత్తరశతంజపేత్)

గాయత్రీమంత్రమును ౧౦౮ మారులు జపించవలయును.

(ప్రాతస్తిష్ఠన్ సాయం మధ్యాహ్నయో రాసీనః)

ప్రాతః కాలమున నిలుచుండియు, సాయంకాలమునందును, మధ్యాహ్నకాలమందును, కూర్చుండియు జపించవలయును.

జపావసానమ్.

శ్రౌతాచమనం కృత్వా — శ్రౌతాచమనము చేసి
ప్రాణానాయమ్య — ప్రాణాయామము ముమ్మారొనర్చి
ఏవఙ్గుణ విశిష్టే ...ప్రీత్యర్థం ప్రాతస్సన్ధ్యాఙ్గ గాయత్రీమన్త్రజపావసానం కరిష్యే. (అని సంకల్పించి)

అంగన్యాస కరన్యాసౌ.

(పూర్వోక్తక్రమేణ అఙ్గన్యాస కరన్యాసౌ విధాయ :— — వెనుక చెప్పినవిధమున అంగన్యాస కరన్యాసములు చేసి :—

కరన్యాసః

౧. ఓం తత్సవితుః బ్రహ్మాత్మనే అఙ్గుష్ఠాభ్యాంనమః
౨. ,, వరేణ్యం విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః
3. ఓం భర్గోదేవస్య రుద్రాత్మనే మధ్యమాభ్యాం నమః
౪. , ధీమహిసత్యాత్మనే అనామికాభ్యాం నమః
౫. ,, ధియో యోనః జ్ఞానాత్మనే కనిష్ఠికాభ్యాం నమః
౬. ,, ప్రచోదయాత్ సర్వాత్మనేకరతలకరపృష్ఠాభ్యాంనమః

అఙ్గన్యాసః.

౭. ,, తత్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయ నమః
౮. ,, వరేణ్యం విష్ణ్వాత్మ నే శిరసే స్వాహా
౯. ,, భర్గో దేవస్య రుద్రాత్మనే శిఖాయై వషట్ ...
౧౦. ,, ధీమహి సత్యాత్మనే కవచాయహుమ్ ...

౧౧. ,, ధియోయోనః జ్ఞానాత్మనేనేత్రత్రయాయవౌషట్
౧౨. ,, ప్రచోదయాత్ సర్వాత్మనే అస్త్రాయ ఫట్.

దిగ్విమోకః

"భూర్భువస్సువరో" మితి దిగ్వి ఈవచనము పలికి రెండుచేతుల
మోకః (ద్వయోః కుఞ్చితతర్జ తర్జనులనువంచి లంకెగావేసికొనుట
న్యోన్య సంలగ్నం కుర్యాత్) సంప్రదాయము.

ధ్యానమ్.

౨౩. ముక్తావిద్రుమహేమనీలధవళచ్ఛాయైర్ముఖైస్త్రీక్షణై
ర్యుక్తామిన్దునిబద్ధరత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికాం।
గాయత్రీంవరదాభయాఙ్కుశకశాశ్శుభ్రఙ్కపాలఙ్గదాం
శఙ్ఖఞ్చక్రమథారవిన్దయుగళం హస్తైర్వహన్తీంభజే॥

ఉత్తరముద్రాః.

శ్లో. సురభిర్జ్ఞానచక్రే చ యోనిః కూర్మోఽథ పఙ్కజం.
లిఙ్గం నిర్యాణ ముద్రాచేత్యష్టముద్రాః ప్రకీర్తితాః.
(ఈశ్లోకోక్తములగు నుత్తరముద్రలను బ్రదర్శించవలయును.)

తత్సద్బ్రహ్మార్పణమస్తు.

ప్రాతఃకాల సూర్యోపస్థానమ్. *

తతః స్మృత్యాచమనం కృత్వా పిదప స్మృత్యాచమనము చేసి.
త్రిః ప్రాణానాయమ్య ప్రాణాయామము ముమ్మారాచరించి.
ఏవంగుణ విశిష్టే ... ... ప్రీత్యర్థం ప్రాతస్సన్ధ్యాఙ్గ
సూర్యోపస్థానం కరిష్యే :—

---

* ఉపస్థానమనఁగా స్థానయదముతోఁగూడిన ప్రార్థనము. ఈయుపస్థానమంత్రములను నిలుచుండి పఠింపవలయును.

౨౪. మిత్రస్య చర్షణీధృత శ్శ్రవో దేవస్య సానసిం। సత్యం చిత్రశ్రవస్తమం। మిత్రో జనాన్ యాతయతి ప్రజానన్మిత్రో దాధార పృథివీ ముత ద్యాం। మిత్రః కృష్టీరనిమిషా ఽభిచష్టే సత్యాయ హవ్యం ఘృతవ ద్విధేమ। ప్ర సమిత్ర మర్తో అస్తు ప్రయస్వా న్య స్తఆదిత్య శిక్షతి వ్రతేన। న హన్యతే న జీయతే త్వోతో నైన మగ్ంహో అశ్నో త్యన్తితో న దూరాత్ ॥

మాధ్యాహ్నిక సూర్యోపస్థానమ్

౨౫. ఆసత్యేన రజసా వర్తమానో నివేశయన్నమృతం మర్త్యఞ్చ। హిరణ్యయేన సవితా రథేనా ఽఽదేవో యాతి భువనా విపశ్యన్॥

౨౬. ఉద్వయ న్తమస స్పరి పశ్యన్తో జ్యోతి రుత్తరం। దేవ న్దేవత్రా సూర్య మగన్మ జ్యోతి రుత్తమమ్॥

౨౭. ఉదుత్య ఞ్జాతవేదసం దేవం వహన్తి కేతవః॥ దృశే విశ్వాయ సూర్యమ్॥ చిత్ర న్దేవానా ముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః। ఆప్రాద్యావాపృథివీ అన్తరిక్షగ్ం సూర్య ఆత్మా జగత స్తస్థుష శ్చ।

౨౮. తచ్చక్షు ర్దేవహిత ముపరస్తా చ్ఛుక్ర ముచ్చ
రత్ । పశ్యేమ శరద శ్శతం జీవేమ శరద శ్శతం నన్దామ శర
దశ్శతం మోదామ శరద శ్శతం భవామ శరద శ్శతగ్ం
శృణవామ శరద శ్శతం ప్రబ్రవామశరద శ్శత మజీతా
స్యామ శరద శ్శతం జ్యోక్చసూర్యం దృశే। య ఉదగా
న్మహతో ఒర్ణవా ద్విభ్రాజమాన స్సరిరస్య మధ్యా త్సమా
వృషభో లోహితాక్ష స్సూర్యో విపశ్చిన్మనసా పునాతు॥

సాయం సూర్యోపస్థానమ్.

౨౯. ఇమ మ్మే వరుణ శ్రుధీ హవమద్యా చమృడ
య । త్వామవస్యు రాచకే॥ తత్త్వా యామి బ్రహ్మణావన్ద
మాన స్త దాశా స్తే యజమానో హవిర్భిః। అహేడమానో
వరుణేహ బోధ్యురుశగ్ంసమానఆయుః ప్రమోషీః॥

౩౦. యచ్చిద్ధి తే విశో యథా ప్ర దేవ వరుణ వ్ర
తం । మినీమసి ద్యవిద్యవి।యత్కించేదం వరుణ దైవ్యేజనేఽ
భిద్రోహ మ్మనుష్యా శ్చరామసి। అచిత్తీ య త్తవ ధర్మాయు
యోపిమ మా న స్తస్మా దేనసో దేవ రీరిషః । కితవాసో య

ద్రిరిక్షు రన్తరిక్షే యద్వావృక్షాసత్య మృత యన్న విద్మ । సర్వా
తా విష్య శిధిరేవ దేవాథాతే స్యామ వరుణ ప్రియాసః ।

దిఙ్నమస్కారః.

(ఏతైః నమస్కార ఙ్కుర్యాత్.) ఈ క్రింది మన్త్రములచేత నమ
స్కారము చేయవలయును.

3౧. ఓంనమః ప్రాచ్యై దిశే యాశ్చ దేవతా ఏత
స్యాం ప్రతివసన్త్యేతాభ్యశ్చ నమః॥ ౧॥ నమో దక్షిణాయై
దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసన్త్యేతాభ్యశ్చనమః
॥౨॥ నమః ప్రతీచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతి
వసన్త్యేతాభ్యశ్చ నమః॥ 3॥ నమ ఉదీచ్యై దిశే యాశ్చ
దేవతా ఏతస్యాం ప్రతివసన్త్యేతాభ్యశ్చ నమః॥ ౪॥ నమ
ఊర్ధ్వాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసన్త్యేతా
భ్యశ్చ నమః ॥౫॥ నమోఽధరాయైదిశే యాశ్చ దేవతా
ఏతస్యాం ప్రతివసన్త్యేతాభ్యశ్చ నమః॥ ౬॥ నమోఽవాన్త
రాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసన్త్యేతాభ్య
శ్చ నమః॥ ౭॥

ఋషి నమస్కారః.

32. నమోఽగ్నాయమునయో ర్మధ్యేయేవసన్తితే మే ప్రసన్నాత్మానశ్చిరఞ్జీవితం వర్ధయన్తి నమో గఙ్గాయమునయో ర్మునిభ్యశ్చ నమోనమో గఙ్గాయమునయో ర్మునిభ్యశ్చ నమః॥

దేవతానమస్కారః.

33. సన్ధ్యాయై నమః, సావిత్ర్యై నమః, గాయత్ర్యై నమః, సరస్వత్యై నమః, సర్వాభ్యో దేవతాభ్యో నమః, దేవేభ్యో నమః, ఋషిభ్యో నమః, మునిభ్యోనమః, గురుభ్యోనమః, పితృభ్యో నమః॥

34. కామో ఽకార్షీ న్నమోనమః॥
మన్యు రకార్షీ న్నమోనమః॥

ఈశ్వరధ్యానమ్.

(ఏతైః పరమేశ్వరంధ్యాయేత్) ఈ క్రింది శ్లోక, మంత్రముల చేతను పరమేశ్వరుని ధ్యానముచేయవలెను.

---

* ఇవి ఎచ్చటివో తెలియలేదు. స్వరముమాత్రము సన్ధ్యాభాష్యము ననుసరించివేసితిమి. † "పావరాణి చరాణిచ" అని పాఠాన్తరము.

3౫. *పృథివ్యాపస్తేజో వాయురాకాశాత్ । ఓన్న మో భగవతే వాసుదేవాయ॥

3౬. యాగ్ం సదా సర్వభూతాని+చరాణి స్థావరాణి చ । సాయంప్రాత ర్నమస్యన్తి సామా సన్ధ్యాఅభిరక్షతో్వన్నమః॥

హరిహరాభేదస్మరణమ్.

3౭. శ్లో॥ శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే।
శివస్య హృదయం విష్ణు ర్విష్ణోశ్చ హృదయంశివః॥ ౧
శ్లో॥ యథా శివమయో విష్ణు రేవం విష్ణుమయ శ్శివః।
యథాఽంతరం నపశ్యామి తథామే స్వస్తి రాయుషి॥
,, నమో బ్రహ్మణ్యదేవాయ గోబ్రాహ్మణహితాయచ ।
జగద్ధితాయ కృష్ణాయ గోవిన్దాయ నమోనమః॥ 3
ఆకాశాత్పతితం తోయం యథాగచ్ఛతి సాగరం ।
సర్వదేవనమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి॥ ౪.

గాయత్రీధ్యానమ్.

3౮. ఉత్తమే శిఖరే జాతే భూమ్యాం పర్వతమూర్ధని । బ్రాహ్మణేభ్యోఽభ్యనుజ్ఞాతా గచ్ఛ దేవి! యథాసు

ఖమ్॥ ౨॥ స్తుతో మయా వరదా వేదమాతా ప్రచోదయన్తీ పవనే ద్విజాతా। ఆయుః పృథివ్యాన్ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యన్దత్వా ప్రయాతు బ్రహ్మలోకమ్॥

నారాయణాభివన్దనమ్.

౩౯. శ్లో. నమో౽ స్త్వనన్తాయ సహస్రమూర్తయే
సహస్ర పాదాక్షిశిరోరు బాహవే।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సహస్ర కోటీ యుగధారిణే నమః॥

భూమ్యాకాశాభివన్దనమ్

౪౦. ఇదం ద్యావాపృథివీ సత్యమస్తు। పితర్మాతర్యదిహోపబ్రువేవాం। భూతం దేవానామవమే అవోభిః। విద్యామేషం వృజనం జీరదానుమ్॥

ఈశ్వరప్రార్థనమ్

౪౧. శ్లో॥ సర్వవేదేషు యత్పుణ్యం సర్వతీర్థేషు యత్ఫలం।
తత్ఫలం పురుష ఆప్నోతి స్తుత్వా దేవం జనార్దనమ్॥౧
శ్లో. వాసనా ద్వాసుదేవస్య వాసితన్తే జగత్త్రయం।
సర్వభూతనివాసో౽సి వాసుదేవ! నమో౽స్తు తే॥౨

శుభచిన్తనమ్.

చతుస్సాగరపర్యన్తం గోబ్రాహ్మణేభ్య శ్శుభమ్భవతు.

(అనిపలికి గోత్రము మొదలగువాని నీక్రిందివిధముగా చెప్పవలయును.

అభివాదనమ్:

+ఆఙ్గీరస, బార్హస్పత్య, భారద్వాజ త్ర్యార్షేయ ప్రవరాన్వితభారద్వాజస గోత్రః, యజుర్వేదీ, తైత్తిరీయ శాఖాధ్యాయీ, ఆపస్తమ్బసూత్రః, నారాయణ శర్మాఽహం భోః అభివాదయే॥

ఈశ్వరార్పణమ్.

పురాణాచమనం కృత్వా. పురాణాచమన మొనర్చి ఈ క్రింది శ్లోకము పఠించుచు నీశ్వరార్పణముగా నీ కర్మ చేయఁబడినదని స్మరింపవలయును.

౪౨. శ్లో॥ కాయేన, వాచా, మనసేన్ద్రియైర్వా
బుద్ధ్యాఽఽత్మనావా ప్రకృతే స్స్వభావాత్।
కరోమి యద్య త్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥

(ఏతత్సర్వం శ్రీపరమేశ్వరార్పణ మస్తు.)

ఇతి జపప్రకరణమ్.

సన్ధ్యావన్దన ప్రకరణము సమాప్తము.

హోమ ప్రకరణమ్

అగ్నికార్యమ్ (బ్రహ్మచారిణః)

మేఖలాధారణమ్.

మౌంజీం మేఖలాం త్రివృతాం త్రిః ప్రదక్షిణ ముత్తరాభ్యాం పరివీయ॥

(బ్రహ్మచారి యీమంత్రము పఠించుచు ముంజగడ్డిచేత ముప్పిరిగా పేనఁబడిన మేఖలమును ప్రదక్షిణముగా మూఁడుచుట్లుతిరుగునట్లు కట్టుకొనవలెను.

౧. ఇయం దురుక్తాత్పరిబాధమానా శర్మవరూథం పునతీ న ఆగాత్। ప్రాణాపానాభ్యాం బలమాభరన్తీ ప్రియా దేవానాగ్ం సుభగా మేఖలేయమ్॥ ఋతస్య గోప్త్రీ తపసః పరస్వీ ఘ్నతీ రక్షస్సహమానా అరాతీః। సా న స్సమన్తమను పరీహి భద్రయా భర్తారస్తే మేఖలే మారిషామ॥

అజిన ధారణమ్.

అజిన ముత్తరయా। ఈ మంత్రము పఠించుచు అజినము ధరించవలయును.

౨. మిత్రస్య చక్షుర్ధరుణం బలీయ స్తేజో యశస్వి స్థవిరగ్ం సమిద్ధం। అనాహనస్యం వసనం జరిష్ణు పరీదం వాజ్యజినం దధేఽహమ్॥

దండధారణమ్.

దండ ముత్తరేణాదత్తే — ఈ మంత్రము పఠించుచు దండమూ గైకొనవలయును.

3. సుశ్రవ స్సుశ్రవసం మా కురు యథా త్వగ్ం సుశ్రవ స్సుశ్రవా అస్యేవ మహగ్ం సుశ్రవ స్సుశ్రవా భూయాసం యథా త్వగ్ం సుశ్రవ స్సుశ్రవో దేవానాం నిధిగోపోఽస్యేవ మహం బ్రాహ్మణానాం బ్రహ్మణో నిధి గోపో భూయాసమ్॥

ఆచమ్య। — పురాణాచమనముచేసి

స్మృత్యాచమనంచకృత్వా — స్మృత్యాచమనముచేసి

ప్రాణానాయమ్య, (ముమ్మారు) ప్రాణాయామమొనర్చి,

పూర్వోక్తైవం ... శ్రీపరమేశ్వర-ప్రీత్యర్థం సాయమగ్ని (ప్రాతరగ్ని) కార్యం కరిష్యే॥ (అని సంకల్పించి)

పరిమార్జనమ్ :-

పరిత్వేతి పరిమృజ్య

ఈ క్రింది మంత్రము పఠించుచు అగ్నికి (ప్రదక్షిణముగ) నలు వైపుల చేతితో దుడువ వలయును.

౮. పరిత్వాగ్నే పరిమృజా మ్యాయుషా చ ధనేన చ। సుప్రజాః ప్రజయా భూయాసగ్ం సువీరోవీరైః సువర్చా వర్చసా సుపోషః పోషైః సుగృహో గృహైః సుపతిః పత్యా సుమేధా మేధయా సుబ్రహ్మ బ్రహ్మచారిభిః॥

ఇతి పరి మృజ్య — ఈ పైమంత్రము చదువుచు నంతట శుద్ధి చేసి

అలంకృత్య — అగ్నికి ఎనిమిదివైపుల నూరక అలంకరించవలయును.

తస్మిన్నుత్తరైస్సమిధ ఆదధ్యాత్; 'అగ్నయేసమిధ' మితి ద్వాదశసమిధ ఆదధాతి :—

ఈ అగ్నియందే. "అగ్నయే సమిధ" అను ౧౨- మంత్రములచేత ౧౨ సమిధలను హోమము చేయవలయును.

(౫) (౧) అగ్నయే సమిధ మాహార్షం బృహతే జాతవేదసే యథా త్వ మగ్నే సమిధా సమిధ్యస ఏవం మా మాయుషా వర్చసా సన్యా మేధయా ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసే నాన్నాద్యేన సమేధయ స్వాహా॥ అగ్నయ ఇదం॥

(౨) ఏధో౽ స్యేధిషీ మహి స్వాహా॥ అగ్నయ ఇదం॥

(3) సమిదసి సమేధిషీ మహి స్వాహా॥ అగ్నయఇదం॥

(౪) తేజో౽సి తేజో మయి ధేహి స్వాహా॥ అగ్నయ ఇదం॥

(౫) అహో అద్యాన్వాచారిషగ్ం రసేన సమసృక్ష్మహి। పయస్వాగ్ం అగ్న ఆగమం తం మా సగ్ంసృజ వర్చసా స్వాహా॥ అగ్నయ ఇదం।

(౬) సంమాగ్నే వర్చసా సృజ ప్రజయా చ ధనేన చ స్వాహా॥ అగ్నయ ఇదం॥

(౭) విద్యున్మే అస్య దేవా ఇంద్రో విద్యాత్సహర్షి భిః స్వాహా॥ ఇంద్రాయేదం॥

(౮) అగ్నయే బృహతే నాకాయ స్వాహా॥ అగ్నయే బృహతే నాకాయేదం॥

(౯) ద్యావా పృథివీభ్యాగ్ం స్వాహా॥ ద్యావాపృథివీభ్యామిదం॥

(౧౦) ఏషా తే అగ్నే సమిత్తయా వర్ధస్వ చాఽఽప్యాయస్వ చ తయాఽహం వర్ధమానో భూయాస మాప్యాయమానశ్చ స్వాహా॥ అగ్నయ ఇదం॥

(౧౧) యోమాఽగ్నే భాగినగ్ం సన్త మథాభాగం చికీర్షత్యభాగ మగ్నే తం కురు మామగ్నే భాగినం కురు స్వాహా॥ అగ్నయ ఇదం।

(౧౨) స్తమిథ మాధ్యాయాగ్నే సర్వవ్రతో భూయాస్సగ్గ్
స్వాహా॥ అగ్నయ ఇదం॥

ప్రాయశ్చిత్తహోమః

(౧౩) ఓం భూర్భువస్సువ స్వాహా॥ ప్రజాపతయఇదం॥

పరిసమూహనమ్

అంతే తూష్ణీం పరిసమూహ్య

హోమాంతమున అమంత్రకముగ అగ్నికి నలువైపుల చేతితోఁ దుడిచి, ఈ క్రింది మంత్రములచే నగ్న్యుపస్థాన మొనర్పవలయును.

ఉపస్థానమ్.

౧. యత్తే అగ్నే తేజస్తేనాహం తేజస్వీ భూయాసం
యత్తే అగ్నే వర్చస్తేనాహం వర్చస్వీ భూయాసం యత్తే
అగ్నే హరస్తేనాహగ్ం హరస్వీ భూయాసమ్॥

(౨) మయి మేధాం మయి ప్రజాం మయ్యగ్నిస్తేజో
దధాతు। మయిమేధాం మయి ప్రజాం మయీంద్రఇంద్రియం
దధాతు। మయి మేధాం మయి ప్రజాం మయి సూర్యో
భ్రాజో దధాతు॥

(౩) మా న స్తోకే తనయే మా న ఆయుషి మానో
గోషు మా నో అశ్వేషు రీరిషః। వీరా న్మా నో రుద్ర
భామితోఽవధీ ర్హవిష్మన్తో నమసా విధేమ తే॥

(౯) త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం
యద్దేవానాం త్ర్యాయుషం తన్మే అస్తు త్ర్యాయుషమ్॥

భస్మనా శిరో లలాట వక్షస్కంధేషు తిలకానికుర్యాత్
భస్మచేత శిరము, లలాటము, వక్షస్సు, స్కంధములు వీనియందు తిలకముల ధరించవలయును.

నమస్కారః

౧౦. స్వస్తి,

శ్లో॥ శ్రద్ధాంమేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియంబలం।
ఆయుష్యం తేజఆరోగ్యం దేహి మే హవ్యవాహన॥ ౧

,, యస్య స్మృత్యాచ నామోక్త్యా తపోహోమ క్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందేహుతాశనమ్ ౨

,, మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన।
యద్ధుతంతు మయాదేవ! పరిపూర్ణంతదస్తు తే॥ ౩

చతుస్సాగర పర్యంతం ... ... అభివాదయే॥

ఏవమన్యస్మిన్నపి సదాఽరణ్యాదేధానాహృత్య:
అగ్నికార్యం సాయం ప్రాతశ్చకుర్యాత్.

ఈ రీతిగా ఉపనయనము మొదలు స్నాతకముదనుక (ఉపనయనము మొదలు మూడుదినములకు తరువాత) లౌకికాగ్నియందును, అరణ్యము నుండి సమిధలు తెచ్చి, సాయంప్రాతః కాలములయందు అగ్నికార్యము నిత్యము చేయవలయును.

ఇత్యగ్నికార్యం సమాప్తమ్.

బ్రహ్మచారిణో భస్మధారణ విషయః.

యస్మిన్ అగ్నౌకర్మకృత్వా ఉపతిష్ఠతే, తస్మాత్తూష్ణీం
అభిమన్త్ర్య అభిమృశ్య, మానస్తోకేన మంత్రేణాదాయ.

ఎచట నగ్నికార్యముచేయునో అచటి భస్మమును ధారక అభి మంత్రించి తేజో, మానస్తోకే అను మంత్రముతో గ్రహించి, జలముతో కలిపి, ఈ క్రింది విధముగా బ్రహ్మచారి ధరించవలయును.

౧. మేధావీ భూయాసమ్. (ఇతి లలాటే)
అని లలాటమందును,

౨. తేజస్వీ భూయాసమ్. (ఇతి దక్షిణ బాహౌ)
అని కుడి బాహువు నందును

౩. వర్చస్వీ భూయాసమ్. (ఇతి సవ్యే)
అని ఎడమ బాహువునందును

౪. బ్రహ్మవర్చస్వీ భూయాసమ్. (ఇతి హృదయే)
అని హృదయము నందును

౫. ఆయుష్మాన్ భూయాసమ్.

(ఇతికంఠే)బోధాయనః అని కంఠమందును ధరించవలయును.

౭. ఔపాసనహోమము.

సంకల్పః

ఆచమ్య, పునరాచమ్య పురాణాచమన మొనర్చి, మరల స్మార్త్యాచమనముచేసి

త్రిః ప్రాణానాయమ్య, 3 ప్రాణాయామములుచేసి,

ఏవంగుణ విశేషణవిశిష్టే శుభే శోభనేముహూర్తే శ్రీమాన్ ... గోత్రః ... శర్మాభిధేయః ధర్మపత్నీ సమేతోఽహం, శ్రీమతః .. గోత్రస్య .. శర్మాభిధేయస్య, ధర్మపత్నీసమేతస్య మమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం ప్రాతరౌపాసనం హోష్యామి॥

* సాయమౌపాసనం అనిసాయంకాలమున నుచ్చరింపవలయును.

(ఇతి సఙ్కల్ప్య) అని సఙ్కల్పమొనర్చి

అగ్నిప్రజ్వలనమ్.

భూర్భువస్సువరోమ్ (ఇతి అగ్నిమిధ్వా) అని అగ్నిని ప్రజ్వలింపఁజేసి క్రింది మన్త్రముచేత ధ్యానించవలయును.

ధ్యానమ్ :—

౧౧. చత్వారిశృఙ్గా త్రయో అస్య పాదా ద్వే శీర్షే సప్త హస్తాసో అస్య। త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహో దేవో మర్త్యాగ్ం ఆవివేశ।

౧౨. శ్లో॥ సప్తహస్తశ్చతుశ్శృఙ్గ, స్సప్తజిహ్వో ద్విశీర్షకః।
త్రిపాత్ప్రసన్నవదన. స్సుఖాసీన శ్శుచిస్మితః॥ ౧
శ్లో॥ స్వాహాన్తు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాన్తథా।
బిభ్రద్దక్షిణహస్తైస్తు, శక్తిమన్నం స్రుచం స్రువం॥ ౨
శ్లో॥ తోమరం వ్యజనం వామై. ర్ఘృతపాత్రన్తు ధారయన్।
మేషారూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసం। 3
శ్లో॥ ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చిస్సర్వకామదం।
ఆత్మాభిముఖ మాసీన, మేవన్ధ్యాయే ద్ధుతాశనమ్॥ ౪

౧౩. ఏష హి దేవః ప్రదిశో ను సర్వాః పూర్వో హి జాతస్స ఉగర్భే అన్తః। స విజాయమానస్స జనిష్యమాణః ప్రత్యఙ్ముఖాస్తిష్ఠతి విశ్వతోముఖః॥

ఈ మంత్రము చెప్పి జలాక్షతల(గ్రహించి) తూర్పున జలముల నుంచుట నక్షతలను విడువవలయును. తరువాత ఈ క్రింది వాక్యములచే నగ్నిని ప్రార్థించవలయును.)

ప్రార్థనమ్.

ప్రాఙ్ముఖాగ్నే! మమాభిముఖో భవ, సుముఖో భవ, సుప్రసన్నో భవ, వరదో భవ, యథోక్తజిహ్వాయా హవిర్గృహాణ॥

పరిసమూహనమ్.

౧౪. ఓంభూర్భువస్సువః! ఓంతత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥

సోదకేన పాణినా ప్రదక్షిణ॥ ఈ మన్త్రమును చెప్పి అగ్నికి చుట్టూ

మగ్నిం పరిసమూహ్య॥ ప్రదక్షిణముగ సోదకమగు పాణితో తుడువవలయును.

అలఙ్కరణమ్.

౧. అగ్నయే నమః అని తూర్పునను
౨. హుతవహాయ నమః అని ఆగ్నేయమునను
౩. హుతాశినే నమః అని దక్షిణమునను
౪. కృష్ణవర్త్మనే నమః అని నిర్ర్తిదిక్కునను
౫. దేవముఖాయ నమః అని పశ్చిమమునను
౬. సప్తజిహ్వాయ నమః అని వాయవ్యమునను
౭. వైశ్వానరాయ నమః అని ఉత్తరమునను
౮. జాతవేదసే నమః అని ఈశానమునను

(ఇత్యలఙ్కృత్య) పుష్పాక్షతలచేతను అలఙ్కరింపవలయును.

౧౫. అదితేఽనుమన్యస్వ; ఇతి దక్షిణతః ప్రాచీనం॥ అని దక్షిణమున, పడమరనుండి తూర్పునకును,

అనుమతేఽనుమన్యస్వ; ఇతి పశ్చాదుదీచీనం॥ అని పడమట, దక్షిణము నుండి యుత్తరమునకును,

సరస్వతేఽనుమన్యస్వ; ఇత్యుత్తరతః ప్రాచీనం॥ అని ఉత్తరమున, పడమర నుండి తూర్పునకును,

దేవసవితః ప్రసువ-ఇతి సమంతం పరిషిచ్య॥ అని ఈశానమునుండి ప్రదక్షిణముగ మరల ఐశానముదనుక నును పరిషేచనము చేసి

తణ్డులహోమః :—

(సాయంప్రాతరతఊర్ధ్వం) హస్తేనైతే ఆహుతీ తణ్డులైర్యవైర్వా జుహుయాత్ :—

(చేతితో బియ్యమును గాని యవలను గాని గైకొని (౨ భాగములు చేసి) రెండాహుతులను ఈమంత్రములతో హోమము చేయవలయును :—)

౧౬. * ఓం అగ్నయే స్వాహా। అగ్నయ ఇదం, నమమ॥ మధ్యేఽగ్నౌ జుహోతి॥ (ఈమంత్రము చెప్పి ౧ భాగమును అగ్ని మధ్యయందు హోమ మొనర్పవలయును.

౧౭. ఓం అగ్నయేస్విష్టకృతే స్వాహా॥ అగ్నయేస్విష్టకృత ఇదం, నమమ॥

---

* స్థాలీపాకవద్దైవతగ్ంసౌరీపూర్వాహుతిః ప్రాతరిత్యేకే॥ ఆప॥ ౭.౨౦.౨౦

అగ్నేరుత్తరపూర్వార్ధేశే జుహోతి॥ (ఈ మంత్రము చెప్పి ౨-౪ భాగముల)అగ్నిలో నీశాన్యభాగమున హోమము చేయవలయును.

వనస్పతిహోమః :-

ఆహుతిసంసర్గదోషనివృత్త్యర్థం వనస్పతి హోమ్మంకరిష్యే :— అని సంకల్పముచేసి ఈ క్రింది మంత్రముచేత సమిధను అగ్నియందుంచ వలయును.

౧౮. యత్రావేత్థ వనస్పతే దేవానాఙ్గుహ్యానామాని। తత్రహవ్యాని గామయ॥ వనస్పతయ ఇదం, నమమ॥

ఉత్తరపరిషేచనమ్ :—

౧. అదితేఽన్వమగ్గ్ంస్థాః॥

౨. అనుమతేఽన్వమగ్గ్ంస్థాః॥

౩. సరస్వతేఽన్వమగ్గ్ంస్థాః॥

౪. దేవసవితః ప్రాసావీః॥

పూర్వవద్యథా క్రమంపరిషిచ్య)

౧. అని దక్షిణమున, పడమరనుంచి తూర్పునకును,

౨. పడమర, దక్షిణము నుండి ఉత్తరమునకును,

౩. ఉత్తరమున, పడమర నుండి తూర్పునకును,

౪. ఈశానమునుండి ప్రదక్షిణముగ నీశానముదనుకను పరిషేచనముచేసి ఇటుల మునుపటివలె పరిషేచనముచేసి పిమ్మట నిలుచుండి ఈ క్రిందిమంత్రముచే నగ్న్యుపస్థానము చేయవలయును

ఉపస్థానమ్ :—

౨౦. అగ్నేత్వన్నోఅన్తమః। ఉత త్రాతా శివోభవవరూథ్యః॥ తంత్వా శోచిష్ఠ దీదివః। సుమ్నాయనూనమీమహేసఖి

భ్యః । వసురగ్నిర్వసుశ్రవాః । అచ్ఛానక్షి ద్యుమత్తమో రయిన్దాః । స నో బోధి శ్రుధీహవ ముచుష్యాణో అఘాయత స్సమస్మాత్॥

అనాజ్ఞాతాది మన్త్రపఠనమ్:—

హోమసాద్గుణ్యార్థ మనాజ్ఞా అని సంకల్పించి ఈ మూడు మంత్ర తత్రయమన్త్రజపంకరిష్యే:— ములంబఠించవలయును:—

౨౧. అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు। అగ్నే తదస్య కల్పయ త్వగ్ంహి వేత్థ యథాతథం॥ ౧॥

పురుషసమ్మితో యజ్ఞో యజ్ఞః పురుషసమ్మితః। అగ్నే తదస్యకల్పయత్వగ్ం హి వేత్థయథాతథం॥ ౨॥

యత్పాకత్రా మనసా దీనదక్షా న యజ్ఞస్య మన్వతే మర్తాసః । అగ్నిష్టద్ధోతా క్రతువిద్విజానన్ యజిష్ఠో దేవాగ్ం ఋతుశో యజాతి॥ ౩॥

ఈశ్వరార్పణమ్.

అనేన ప్రాతరౌపాసనహోమేన జపేనచ భగవాన్ సర్వాత్మకః శ్రీయజ్ఞేశ్వరస్సుప్రీణాతు॥ (ఇతి జలాక్షతాన్ విసృజతి) (ఈ వాక్యముచెప్పి జలాక్షతల క్రింద విడువవలయును.)

ప్రార్థనా, అభివాదనంచ:—

స్వస్తి.

౨౨. శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాంవిద్యాం బుద్ధింశ్రియం బలం।ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన॥

౧. యస్యస్మృత్యా చ నామోక్త్యా తపోహోమక్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వన్దే హుతాశనం॥ ౨

౨. మన్త్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన।
యద్ధుతం తు మయా దేవ పరిపూర్ణం తదస్తు తే॥ ౩

చతుస్సాగరపర్యన్తం గో బ్రాహ్మణే... అభివాదయే॥

పునరాచమనం కృత్వా పునరాచమనముచేసి

ఈశ్వరార్పణమ్.

౧౩. శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్॥
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥

(ఈ శ్లోకము చదివి జలాక్షతల క్రిందవిడువవలయును.)

ఇతి నిత్యౌపాసనం సమాప్తమ్.

---

౮. భస్మప్రతిగ్రహణమ్

ఆగ్నేయం భస్మ "సద్యోజాత" ఆగ్నేయమగు భస్మమునువక్ష్యమితి పంచబ్రహ్మమన్త్రైః ప్రతి- మాణములగు నైదు బ్రహ్మగృహ్య:— మన్త్రములతోను గ్రహించి

సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయవై నమోనమః।
భవేభవేనాతి భవే భవస్వమాం భవోద్భవాయనమః॥౧॥
వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమశ్శ్రేష్ఠాయ నమో
రుద్రాయ నమః కాలాయ నమః కలవికరణాయనమోబల
వికరణాయ నమో బలాయ నమో బలప్రమథనాయ నమ
స్సర్వభూతదమనాయ నమో మనోన్మనాయ నమః॥ ౨॥
అఘోరేభ్యో థ ఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః
సర్వేభ్య స్సర్వశర్వేభ్యో నమస్తే అస్తురుద్రరూపేభ్యః॥ 3॥
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి।
తన్నో రుద్రః ప్రచోదయాత్॥ ౪॥
ఈశాన స్సర్వవిద్యానా మీశ్వర స్సర్వభూతానాం బ్రహ్మా
ధిపతి ర్బ్రహ్మణో ఽధిపతి ర్బ్రహ్మ శివో మే అస్తుసదా
శివోమ్॥ ౫॥

"అగ్నిరితి" అనేనచాభిమంత్ర్య ఈ క్రింది మంత్రముచే భస్మనభి
మంత్రించి:—

౬. అగ్ని రితి భస్మ। వాయు రితి భస్మ। జల మితి
భస్మ। స్థలమితి భస్మ। వ్యోమేతి భస్మ। సర్వగ్ం హవా ఇదం
భస్మ। మనఏతాని చక్షూగ్ంషి భస్మాని॥

జలసంసర్జనమ్.

"మానస్తోక" ఇతి సముద్ధృత్య, "మానస్తోక" జలేన సంస్పృజ్య.

"మానస్తోక" యను ఈక్రింది మంత్రముచే భస్మమును గ్రహించి, జలము కలిపి మర్దించి

౭. మానస్తోకే తనయే మాన ఆయుషి మానో గోషు మానో అశ్వేషు రీరిషః। వీరాన్మానో రుద్ర భామితో వధీ ర్హవిష్మన్తో నమసా విధేమ తే॥

త్ర్యాయుషైః త్రియంబకైః తిర్యక్తిస్రో రేఖాః ప్రకుర్వీత

ఈక్రిందిమంత్రములచే నడ్డము మూడుశేఖలుభస్మముచేతధరించవలయును. (అనగా లలాటాది ద్వాదశస్థానములందు భస్మముచేత త్రిపుండ్రము ధరించవలయును.)

౮. త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం। యద్దేవానాం త్ర్యాయుషం తన్మేఅస్తు త్ర్యాయుషమ్॥

౯. త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనమ్। ఉర్వారుకమివ బంధనా న్మృత్యో ర్ముక్షీయ మామృతాత్॥

౧౦. యే తే సహస్రమయుతం పాశా మృత్యో మర్త్యాయహంతవే। తాన్ యజ్ఞస్య మాయయా సర్వా నవయజామహే॥ మృత్యవే స్వాహా మృత్యవే స్వాహా॥

ఇతి (ఊర్ధ్వపుండ్రవత్) లలాటాది ద్వాదశసు ప్రసిద్ధేషు స్థానేషు తిర్యక్తిస్రో రేఖాః ప్రకుర్వీత

లలాటము మొదలగు పండ్రెండు స్థానములందు అడ్డముగ (భస్మమును) మూఁడేసి రేఖలుగ ధరించవలయును.

---

౯. అథ బ్రహ్మయజ్ఞ ప్రకరణమ్.

* దిఙ్నియమః.

౧. బ్రహ్మయజ్ఞేన యక్ష్యమాణః ప్రాచ్యాం దిశి గ్రామాదచ్ఛదిర్దర్శ ఉదీచ్యాం ప్రాగుదీచ్యాం వోదిత ఆదిత్యే దక్షిణత ఉపవీయోపవిశ్య;

ఫలశ్రుతిః.

యత్త్రీ రాచాపితి తేన ఋచః ప్రీణాతియద్ద్వి:పరిమృజతి తేన యజూగ్ంషి యత్సకృదుపస్పృశతి తేనసామాని యత్సవ్యంపాణిం పాదౌ ప్రోక్షతి యచ్ఛిరశ్చక్షుషీ నాసికే

---

* సూర్యోదయానంతరమున బ్రహ్మయజ్ఞము చేయునతఁడు గ్రామమునకుఁ దూర్పుగానేని ఐశాన్యముగానేని ఇండ్లకప్పు కనఁబడకుండునంత దూరముగాఁ బోయి ఉపవీతియై ముందు చెప్పఁబోవు రీతిగా శుచియగు ప్రదేశమున దర్భాసనమునఁ గూర్చుండి.

శ్రోత్రే హృదయమాలభతే తేనాథర్వాంగిరసో బ్రాహ్మణా
నీతిహాసాన్పురాణాని కల్పాన్గాథా నారాశగ్ంసీః ప్రీణాతి॥
తై. ఆ. ౨, ౧౦

ఫలశ్రుతిః, ప్రణవవివరణంచ.

